11-4Pg1exHMNWJQE.qxd:11-4Pg1exHMNWJQE.qxd 01/01/01 9:39 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
11-4-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 69 పేజీలు: 12 వెల: 6.50

రూ. 3880 కోట్ల ప్రాజక్టులకు ప్రధాని శంకుస్థాపన

రెచ్చగొడితే మేం భయపడం చైనా విదేశాంగ ప్రతినిధి


9లో

## ఐటి కంపెనీలకు నామమాత్రపు ధరకే
# భూ కేటాయింపులు



### రూ. 31,167 కోట్లు పెట్టుబడులు, 32,633 ఉద్యోగాలు
### ఉపాధి పొందినవారి వివరాలతో ప్రత్యేక పోర్టల్

**విజయవాడ, ఏప్రిల్ 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి పెట్టుబడులు రావడం ఎంతముఖ్యమో... ఆ పెట్టుబడులు క్షేత్ర స్థాయిలో కార్యరూపం దాల్చడంకూడా అంతేముఖ్యం అని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అనుకున్న సమయానికి ఆయా పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించడం అవసరమని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఏదైనా ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినప్పుడే...ఆ సంస్థ ఎప్పుడు ఉత్పత్తి ప్రారంభిస్తుందనే తేదీపై స్పష్టత తీసుకోవాలని చెప్పారు. ఆ తేదీకి అనుగుణంగా దశల వారీగా ప్రాజెక్టు పురోగతిని పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన 5వ ఎస్ఐపిబి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 17 సంస్థల పెట్టుబడులకు ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. ఐ అండ్ సీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ, ఎనర్జీ తదితర రంగాల్లో పెట్టుబడులు వస్తున్నాయి. తాజా ప్రతిపాదనలతో రూ.31,167 కోట్ల పెట్టుబడులు, 32,633 మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇప్పటివరకు ఎన్ని సంస్థలు ఉత్పత్తి ప్రారంభించాయి..ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయనేది వివరణాత్మకంగా తదుపరి ఎస్ఐపిబి సమావేశంలో రిపోర్ట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఏ సంస్థ ఎవరెవరికి ఉద్యోగం ఇచ్చిందనే వివరాలతో పోర్టల్ కూడా రూపొందించాలని స్పష్టం చేశారు. సమావేశంలో పాల్గొన్న ఐటిఅండ్ హెఆర్డీ మినిస్టర్ లోకేష్... ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరలకే భూమి కేటాయింపులు జరిపేలా చూడాలని ముఖ్యమంత్రిని కోరారు. భూములు తక్కువ ధరకు ఇవ్వడం ద్వారా మరిన్ని ఐటీ కంపెనీలను ఆకట్టుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి అందుకు తగ్గట్టు ఐటీపాలసీని సవరించి తీసుకురావాల్సిందిగా సూచిం >>2



## తహవ్వుర్‌రాణా
# అరెస్టు
### తీహార్ జైలుకు తరలింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ముంబయి ఉగ్రదాడి సూత్రధారి తహవూర్ రాణాను ఎట్టకేలకు అమెరికా నుంచి భారత్‌కు తీసుకొచ్చారు. గురువారం మధ్యాహ్నం ఢిల్లీ విమానాశ్రయంలో దిగింది. ఆతడిని అక్కడినుంచి తీహార్‌జైలుకు తరలించే ఏర్పాట్లుచేస్తున్నారు. కమాండర్ల భద్రతా వలయంతో ఢిల్లీ ఎయిర్‌పోర్టు నిండిపోయింది. రాణా భారత్‌కు వచ్చాడని తెలియగానే ఎంతోమంది భారతీయులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. దేశ వాణిజ్య రాజధానిపై ఉగ్రదాడి జరగడానికి కారకుడైన తహవూర్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. జైలులో అతడికి ప్రత్యేక ఏర్పాట్లేవీ చేయొద్దని కోరుతున్నారు. వీలైనంత త్వరగా రాణాను ఉరితీయాలని వాదిస్తున్నారు. రాణాను అమెరికా నుంచి భారత్‌కు తీసుకురావడం అనేది మోడీ సర్కారు ఘన విజయమని అభినందిస్తున్నారు. తహవూర్ రాణాను భారత్‌కు తీసుకొచ్చి జైల్లో వేశాక, ప్రత్యేక వసతులేవీ కల్పించకూడదన్నారు. బిర్యానీ, ప్రత్యేక సెల్ వంటివేవీ రాణాకు ఇవ్వకూడదని తౌఫిక్ పేర్కొన్నారు.

రాణా లాంటి నీచులకు ఉరే సరి అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రముఖ వార్తాసంస్థతో ఛోటూ చాయ్‌వాలా మాట్లాడుతూ ఉగ్రవాదులను ఎదుర్కోవడానికి దేశంలో కఠినమైన చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. "ముంబయి ఉగ్రదాడిలో ఎంతోమందిని చంపిన టెర్రరిస్ట్ అజ్మల్ కసబ్‌కు ఇచ్చినట్లుగా తహవూర్ రాణాకు జైలులో ప్రత్యేక సెల్ కానీ, బిర్యానీ కానీ ఇవ్వకూడదు. ఆ నీచుడికి అదనపు సౌకర్యాలేవీ కల్పించకూడదు. అందుకోసం రూ.కోట్లు ఖర్చు చేయకూడదు" >>2

## లే అవుట్లకు పట్టణాభివృద్ధి సంస్థల్లోనే
# అనుమతులు

**విజయవాడ ఏప్రిల్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** పది పట్టణాభివృద్ధి సంస్థల్లో భవన నిర్మాణాలకు లేఅవుట్లకు పట్టణ ప్రణాళిక విభాగం సంచాలకుని కార్యాలయం నుంచి ఇక అనుమతులు తీసుకోవాల్సిన పనిలేదు. పట్టణాభివృద్ధి సంస్థల్లోనే అనుమతులిచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏలూరు, కడప, ఒంగోలు, చిత్తూరు, పలమనేరు, బొబ్బిలి, శ్రీకాకుళం, పల్నాడు, బాపట్ల అమలాపురం పట్టణాభివృద్ధి సంస్థల్లో అధికారులు ఉద్యోగుల కొరత కారణంగా వాటి పరిధిలో వివిధ నిర్మాణాలకు పట్టణ ప్రణాళిక విభాగం సంచాలకుని కార్యాలయం నుంచి ఇప్పటివరకు అనుమతులు తీసుకునేవారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఐఎఎస్, గ్రూపు-1 అధికారులను పది పట్టణాభివృద్ధి సంస్థల్లో వైస్ ఛైర్మన్లుగా నియమించింది. పట్టణ ప్రణాళిక విభాగంలోనూ అధికారులు ఉద్యోగులను అందుబాటులో ఉంచారు. ఇకనుంచి పట్టణాభివృద్ధి సంస్థల్లోనే అన్ని రకాల అనుమతులు తీసుకోవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## 17 మంది డిఎస్పీలు బదలీలు

**విజయవాడ,ఏప్రిల్10, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వెయిటింగ్‌లో ఉన్నవారితో సహా 17మంది డిఎస్పీలను బదిలీ చేస్తూ డిజిపి హరిష్‌కుమార్ గుప్తా గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసారు. వెయిటింగ్‌లో ఉన్న బి.జయరామ్‌ను రాజమండ్రి డీఎస్ఆర్పీగా నియమించారు. పి.మల్లిఖార్జున రావును వీ అండ్ ఈ డిఎస్పీగాను,ఎం.భక్తవత్సలంను తిరుపతి ఎస్‌డిపివోగాను.వివి రమణ కుమార్‌ను ప్రకాశం జిల్లా విమెన్ పీఎస్ డీఎస్పీగాను, డి.సోమన్నను ఎసిబి డీఎస్పీగాను టి.శ్రీనివాసులను ఒంగోలు ఏపీఎస్పీ సెవెంత్ బెటాలియన్‌డీఎస్పీగాను. యు.బంగారాజుకు వీ అండ్‌ఈ డిఎస్పీగా కె.రవికుమార్‌కు సిఐడి డిఎస్పీగాను, >>2

## వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు
## టిడిపి కార్యకర్త అరెస్టు



**విజయవాడ ఏప్రిల్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ సిఎం జగన్ సతీమణి వైఎస్ భారతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన టిడిపి కార్యకర్త చేబ్రోలు కిరణ్‌పై టిడిపి అధిష్ఠానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మహిళలపై ఇలాంటి వ్యాఖ్యలను ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పింది. పార్టీ నుంచి కిరణ్‌ను సస్పెండ్ చేసింది. అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని నేతలను టిడిపి అధిష్ఠానం ఆదేశించింది. దీంతో పార్టీ నేతలు ఫిర్యాదు చేయడంతో గుంటూరు పోలీసులు చేబ్రోలు కిరణ్‌పై కేసు నమోదు చేశారు.

**చేబ్రోలు కిరణ్ అరెస్ట్...**
మాజీ సిఎం జగన్ సతీమణి వైఎస్ భారతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన >>2

# రోల్ మోడల్‌గా మంగళగిరి ఆసుపత్రి
### 13న శంకుస్థాపన: మంత్రి నారా లోకేష్

**మంగళగిరి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి నిర్మాణం. తనను 91వేల భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపడంతో మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కలను నెరవేర్చేందుకు విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ సిద్ధమయ్యారు. అత్యాధునిక వసతులతో దేశానికే రోల్ మోడల్‌గా ఆసుపత్రి నిలిచేలా ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు. మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఈ నెల 13వ తేదీన విద్య, ఐటీ మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు.

**దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం..**
ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా, దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేష్ ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. భవన నమూనాలు, ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాల కల్పన విషయంలో పలుమార్లు అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది ప్రశాంత వాతావరణంలో పనిచేసేలా చూడాలన్నారు. ఏడాదిలోగా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేయాలని గడువు విధించారు.

**1,15,000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి భవన నిర్మాణం..**
చినకాకాని వద్ద వంద పడకల ఆసుపత్రికి కేటాయించిన 7.35 ఎకరాల్లో 1,15,000 చదరపు అడుగుల్లో అత్యంత విశాలంగా ఆసుపత్రి భవనాన్ని నిర్మించనున్నారు. వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధికి రూ.52.20 కోట్లు వెచ్చించనున్నారు. ప్రస్తుతం జీ ప్లస్ వన్ విధానంలో ఆసుపత్రిని నిర్మిస్తుండగా భవిష్యత్‌లో విస్తరించుకునే అవకాశం ఉంది. ఆసుపత్రిలో మెడికల్, సర్జికల్, ఆర్థో, గైనిక్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్ విభాగాలను ఏర్పాటుచేయనున్నారు. వీటితో పాటు 3 ఆపరేషన్ థియేటర్లు, డయాలసిస్ సెంటర్, మంత్రి నారా లోకేష్ గారి సూచనల మేరకు తలసేమియా వార్డు, డీ అడిక్షన్ ఓపీ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు.

**యువగళం హామీని నిలబెట్టుకున్న మంత్రి లోకేష్..**
యువగళం పాదయాత్రలో భాగంగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతేడాది అక్టోబర్ 23వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ విషయాన్ని కేబినెట్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించడంతో మంగళగిరి ప్రజల చిరకాల వాంఛ నెరవేరనుంది. తనకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో అంతగా కొట్లాడి మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకొస్తానని ఎన్నికల సమయంలో నారా లోకేష్ పేర్కొన్నారు. అన్నట్లుగా రాష్ట్రంలోనే మూడో భారీ మెజార్టీ సాధించడంతో మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు.

**మంగళగిరి ప్రజల దశాబ్దాల కల...**
1986లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ అన్న ఎన్టీఆర్ మంగళగిరిలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించారు. అనేక సంవత్సరాలుగా మంగళగిరి ఆసుపత్రిని వంద పడకల స్థాయికి పెంచాలంటూ ప్రజలు ప్రత్యేక కమిటీలుగా ఏర్పడి డిమాండ్ చేస్తున్నారు. వివిధ సందర్భాల్లో ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని ఎంతోమంది పాలకులకు వినతి పత్రాలు సమర్పించారు. అయినా ఫలితం లేదు. మంత్రి నారా లోకేష్ రాకతో ఆసుపత్రి కల సాకారం కానుంది.



**అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా మంగళగిరి..**
దేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని నెం.1గా తీర్చిదిద్దేందుకు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషిచేస్తున్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసంఉంటున్న నిరుపేద కుటుంబాలకు మొదటి విడతలో మూడువేల మందికి శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తున్నారు. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, భూగర్భ కరెంట్ అందించేందుకు త్వరలోనే పనులు ప్రారంభించను న్నారు. వీటితో పాటు చెరువులు, పార్కులు అభివృద్ధి చేయనున్నారు. కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ భవనాలు నిర్మించనున్నారు. ఎన్నికలకు ముందే మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 26 అభివృద్ధి, సంక్షేమ పథకాలతో లోకేష్ ప్రజలమనస్సు గెలుచుకున్నారు.

## భారీగా పెరిగిన ఎక్సైజ్ ఆదాయం
### బెల్టు షాపులు నిర్వహిస్తే లైసెన్సులే రద్దు చేస్తాం : మంత్రి కొల్లు రవీంద్ర

**అనంతపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన మద్య విధానం ద్వారా ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్, గనులు, భూగర్భ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మద్యం షాపుల వారు ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే మొదటిసారి ఫైనేసి రెండోసారి ఆయా దుకాణం లైసెన్సును రద్దు చేస్తా మాన్నారు. సిఎం చంద్రబాబుతో మాట్లాడి రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టును భర్తీ చేస్తామన్నారు. మద్యం కుంభకోణంపై దర్యాప్తుకు సిట్ వేసామని, ఆ నివేదిక ఆధారంగా మద్యం కుంభకోణంలో బాధ్ లేని వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. గురువారం అనంతపురం రూరల్ మండలంలోని సోముల దొడ్డి గ్రామంలో నూతనంగా 11.10 కోట్ల రూపాయలతో నిర్మించిన ఐఎంఎఫ్ఎల్ డిపో గోడౌన్‌ను మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు, అనంతపురం, మడకశిర, సింగనమల ఎమ్మెల్యేలు పరిటాల సునీత దగ్గుబాటి వెంకటేశ్వర >>2

# 49% పెరిగిన ఆస్తిపన్ను వసూళ్లు
### పురపాక మంత్రి పొంగూరు నారాయణ



**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** మున్సిపాలిటీలు పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజల అవసరాలు తీర్చడంలో అధికారులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో గురువారం మున్సిపల్ కమిషనర్ల రాష్ట్ర స్థాయి వర్క్ షాపును నిర్వహించారు.. ఆ వర్క్ షాపుకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చే విధంగా మున్సిపాలిటీలు స్వయం సమృద్ధి సాధించి వారికి కావలసిన నిధులను వారే ఖర్చుపెట్టే విధంగా అన్ని మున్సిపాలిటీల్లో ట్యాక్స్ రాబడి పెంచేలా పనిచేయాలన్నారు. మున్సిపల్ శాఖపై ప్రజల్లో సంతృప్తి శాతం పెరిగేలా మున్సిపల్ కమిషనర్ల పనితీరు ఉండాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు శాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్‌లతో పాటు త్రాగు నీరు, స్ట్రీట్ లైట్లు, రోడ్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందన్నారు. పేదలను ఇబ్బంది పెట్టకుండా పన్నుల వసూళ్లు పెరిగేలా కృషి చేయాలన్నారు గతేడాది కంటే ఈసంవత్సరం పన్నుల వసూళ్లు రూ. 500 కోట్లు ఎక్కువగా వసూలు చేసినందుకు మున్సిపల్ సిబ్బందికి మంత్రి అభినందనలు తెలియజేశారు. మున్సిపాలిటీల్లో రోజువారీ కార్యకలాపాలు నిర్వహణకు పన్నుల వసూలు చాలా కీలకం అన్నారు. పన్నుల ఆదాయంతో అనవసరమైన భవనాలు నిర్మించకుండా ఆ నిధులను ప్రజలకు కనీస వసతుల కల్పనకు మున్సిపాలిటీలు ఖర్చు చేయాలన్నారు. మున్సిపాలిటీల ఆదాయం ఆయా మున్సిపాలిటీలకు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. గుంటూరులో కుక్క కరిచి బాలుడు మృతి చెందడం చాలా బాధాకరం అన్నారు. 200 రోజుల లోపు కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తి చేసేలా దృష్టి పెట్టాలన్నారు. మున్సిపాల్టీల్లో ఎస్టాబ్లిష్ మెంట్ మరియు మౌలిక వసతుల కల్పనలో ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. నెల్లూరు మున్సిపాలిటీలో గత 2014- 19 సంవత్సరాల్లో పన్నుల వసూళ్లలో మేము కొత్త విధానాన్ని అమలు చేసామన్నారు. దానివల్ల రూ. 1,067 కోట్లు నెల్లూరు మున్సిపాలిటీలో రెవెన్యూ ఖర్చు పోగా రూ.40 కోట్ల రూపాయలు మిగుల ఆదాయం అప్పట్లోనే తీసుకు >>2

# పెట్టుబడులకు పూర్తి భరోసా మాదే
### పర్యాటక మంత్రి దుర్గేష్



ప్రముఖ అతిథ్యరంగ సంస్థల ప్రతినిధులతో మంత్రి దుర్గేష్

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పర్యాటక విధానం 2024-29తో దేశంలో ఎక్కడా లేని విధంగా ఆతిథ్య రంగంలో అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని ఇన్వెస్టర్లతో పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. తొలి రోజు 30 కంపెనీలతో భేటీ అయిన మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట బృందం రెండో రోజు పర్యటనలో భాగంగా గురువారం ముంబయిలోని ది వెస్టిన్ ముంబయి పోవై లేక్‌లో ఏప్రిల్ 8-10 వరకు జరిగిన దక్షిణాసియా 20వ హోటల్ ఇన్వెస్ట్‌మెంట్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న 15 జాతీయ, అంతర్జాతీయ ప్రఖ్యాత హోటల్స్ గ్రూప్స్, ట్రావెల్స్ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రధానంగా ఆస్కాట్, అకార్ హోటల్స్, వెల్‌నెస్ రిసార్ట్స్‌లో పేర్గాంచిన బెల్జియం కంపెనీ >>2



గురువారం నర్సింగ్ విద్యాసంస్థల ప్రతినిధులతో సమీక్షిస్తున్న ఆరోగ్య మంత్రి సత్యకుమార్

## కామన్ ఎంట్రన్స్‌తోనే
# నర్సింగ్ విద్య
### ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,మే 10, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు, నిర్వహణ,విద్యా నాణ్యత ప్రక్షాళనపై దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం నర్సింగ్ విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు పలు నిర్ణయాల్ని తీసుకుందని ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. నర్సింగ్ కాలేజీల అసోసియేషన్ ప్రతినిధులు ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో గురువారం మూడు గంటలకు పైగా పలు అంశాలపై డాక్టర్ ఎన్టీయార్ వైద్య విశ్వ విద్యాలయంలో చర్చించారు. ఈ సందర్భంగా నర్సింగ్ విద్యా రంగాన్ని మెరుగుపర్చేందుకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. నర్సింగ్ కాలేజీల ప్రతినిధులు ప్రస్తావించిన పలు సమస్యలకు ఈ సమావేశంలో పరిష్కారాలు కనుగొన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి నర్సింగ్ కాలేజీల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని పలు సమస్యలకు పరిష్కారాలను కోరారు. వివిధ కారణాల వల్ల ప్రతి ఏడాదీ నవంబరులో జరుగుతున్న ప్రవేశాలకు చరమగీతం పాడి జులై నాటికి ప్రవేశాల ప్రక్రియను పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. నర్సింగ్ కాలేజీలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న పలు సమస్యల్ని ఈ నిర్ణయం పరిష్కరిస్తుందంటూ అసోసియేషన్ స్వాగతించింది.

2025-26 విద్యా సంవత్సరంలో నర్సింగ్ కామన్ ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ పరీక్షను ప్రతి ఏడాదీ జూన్ రెండో వారంలో నిర్వహించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం అధికారుల్ని ఆదేశించారు. ఈ మేరకు ప్రవేశాలకు సంబంధించిన ప్రక్రియను ఏప్రిల్‌లో మొదలుపెట్టి జులైనాటికిపూర్తిచేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో బియస్సీ (నర్సింగ్) కోర్సుల్ని అందించే కాలేజీల్లో ప్రతి ఏటా దాదాపు 13,000 ప్రవేశాలు జరుగుతాయి. ఇట్టి ప్రవేశాలకు కామన్ ప్రవేశ పరీక్ష నిర్వహించడం మొదటి సారిగా ఎపిలో జరుగనుంది. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నీట్, రాష్ట్రాల స్థాయిలో జరిగే ఎంసెట్ వంటి పోటీ పరీక్షల ద్వారా నర్సింగ్ విద్యలో ప్రవేశాలు చేస్తున్నారు. పలు రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా >>2

11-4pg2exHMNWJQE.qxd:11-4pg2exHMNWJQE.qxd 01/01/01 9:36 AM Page 1





స్లోవేకియాలోని బ్రటిస్లావా నగరంలో జరిగిన రామాయణ పప్పెట్‌షో తిలకించిన రాష్ట్రపతి ముర్మకు హనుమాన్ జ్ఞాపికను బహూకరిస్తున్న దృశ్యం

# ఎంట్రన్స్‌తోనే నర్సింగ్ విద్య

>> ప్రవేశాలు జరుగుతున్నా అది నర్సింగ్ విద్య చదివే వారి ప్రయోజనాలకు అవరోధంగా మారుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. బైపిసి గ్రూపుతో ఇంటర్‌లో ఉత్తీర్ణులయ్యే విద్యార్థులు ఆన్ లైన్‌లో నిర్వహించే కామన్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించాల్సి ఉంటుంది. జిఎన్ ఎం నర్సింగ్ కోర్సుల్లో కూడా ప్రవేశ పరీక్ష ద్వారా అడ్మిషన్లు చేపట్టేందుకు చట్టబద్ధమైన బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌ను ఏర్పాటు చేయాలన్న సూచనను మంత్రి అంగీకరించి తగు చర్యల్ని చేపట్టాలని ఆదేశాలిచ్చారు. మూడేళ్ల వ్యవధితో కూడిన జిఎన్ ఎం నర్సింగ్ కోర్సులకు వార్షిక బోధనా రుసుం రూ.15,000, నాలుగేళ్ల పాటు సాగే బియస్సీ(నర్సింగ్) కోర్సులకు రూ.19,000 గా మాత్రమే నిర్ధారించడం వల్ల నాణ్యమైన నర్సింగ్ విద్యను అందించడంలో సమస్యలు ఎదురవుతున్నాయని అసోసియేషన్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బోధనా రుసుంను నిర్ధారించడానికి అనుసరిస్తున్న విధివిధానాల్ని క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవిక దృక్పథంతో ఈ విషయాన్ని పునఃసమీక్షించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారుల్ని ఆదేశించారు. నర్సింగ్ కాలేజీల ఏర్పాటు, వాటి నిర్వహణకు సంబంధించి ఇప్పటి వరకు ఆయా ప్రభుత్వాలు 52 జీఓలను విడుదల చేశాయని, దీని ఫలితంగా పరస్పర వైరుధ్యాలతో కూడిన పలు జీఓల వల్ల గందరగోళం నెలకొందని, వీటన్నిటినీ పరిశీలించి సులభతర దిశానిర్దేశం చేసే ఒక సమగ్ర జీఓను రూపొందించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ విషయాన్ని పరిశీలించిన మంత్రి మూడు నెలల్లో జులై మాసంలో సమగ్ర జిఓను రూపొందించేలా తక్షణ చర్యల్ని తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు, వాటి నిర్వహణలపై పలు ఫిర్యాదులొచ్చిన నేపథ్యంలో ఆయా విద్యా సంస్థల పత్రాల పరిశీలనలో వెల్లడైన అంశాలపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసే నిరభ్యంతర సర్టిఫికెట్, కాలేజీలు నిర్వహించే ట్రస్టు/ సొసైటీల ఏర్పాటుకు సంబంధించిన పత్రాలు, స్వంత భవనాల లభ్యత, నియమాల మేరకు పేరెంట్ ఆసుపత్రుల లభ్యత వంటి అంశాలకు సంబంధించిన పత్రాల్ని అధిక మోతాదులో ఆయా సంస్థలు సమర్పించని వైనాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ అసోసియేషన్ ప్రతినిధులకు వివరించారు.

నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు, నాణ్యమైన విద్యను అందించడంపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీకి అవకాశంలేదని, ఈ విషయాల్లో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. నిర్ధారించిన ఫీజుల కంటే ఎక్కువగా వసూలు చేయడం, పలు రకాలైన ఒత్తిళ్ల ద్వారా విద్యార్థుల నుంచి డబ్బు వసూలు చేస్తున్నారని కాలేజీ యాజమాన్యాలపై ఫిర్యాదులొస్తున్నాయని, ఈ వైఖరిని మార్చుకోవాలని మంత్రి హెచ్చరించారు. విద్యా సంవత్సరాన్ని నవంబరుకు బదులుగా జులైలోనే ప్రారంభించడానికి అంగీకారం కుదిరినందున ఇటీవల జరిగిన పత్రాల పరిశీలనలో పలు అంశాలకు సంబంధించి వెల్లడైన లోపాల్ని ఆయా సంస్థలు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే సవరించుకోవాలని, లేకుంటే ప్రవేశాలకు అనుమతించేది లేదని మంత్రిసత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. 20 ఏళ్ల తర్వాత నర్సింగ్ కాలేజీల యాజమాన్యాలతో పలు విషయాలపై చర్చించేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేసి, పలు సమస్యలకు పరిష్కారాలు చూపినందుకు నర్సింగ్ కాలేజీల అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి సత్యకుమార్ యాదవ్ కు ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆశయాల మేరకు నాణ్యమైన నర్సింగ్ విద్యను అందించేందుకు తమ వంతు పూర్తి సహకారాన్ని అందిస్తామని వారు హామీ ఇచ్చారు.

# మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తిపై కేసు నమోదు

**శ్రీసత్యసాయి జిల్లా, ఏప్రిల్ 10,ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ నెల 8వ తేదిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా హెలీ ప్యాడ్ వద్ద హెలీకాప్టర్‌కు సాంకేతిక లోపం తలెత్తేలా చేశారన్న విషయమై రామగిరి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రామగిరి మండలం, పాపిరెడ్డిపల్లి గ్రామంలో మృతి చెందిన కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించడానికి విచ్చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో అక్కడ జరిగిన అల్లర్లకు బాధ్యుడిగా పేర్కొంటూ రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డితో పాటు ఆయన అనుచరులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సిఐ తెలియజేశారు. ఐపిసి సెక్షన్ 186,188,341,332ల క్రింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా హెలికాప్టర్ నిలబడే ప్రదేశంలో చుట్టూ ఏర్పరిచిన బారికెడ్లను ధ్వంసం చేసి విధులలో ఉన్న పోలీసులపై దాడిచేయడంతో పాటు వారిని తోసేసి హెలికాప్టర్‌కు సాంకేతిక లోపం తలెత్తేలా వ్యవహరించారని పేర్కొంటూ తోపుదుర్తి ఆయన అనుచరులపై కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. ఈ అల్లర్లలో ఎవరెవరి ప్రమేయం ఎంతవరకు ఉందో సిసి ఫుటేజ్ ల ఆధారంగా తెలుసుకొని వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిసింది. కాగా జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి ఇప్పటికే దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

# పెట్టుబడులకు పూర్తి భరోసా మాదే

>> కొర్నెండాంక్, గ్రీన్ పార్క్ హోటల్స్, ఫెర్న్ హోటల్స్, యూఎస్ఏ కి చెందిన వైల్డ్ ఫ్లవర్ హోటల్స్,బ్రిగేడ్ హోటల్స్, వెల్ నెస్ బ్రాండ్ అయిన ఎలెనా తదితర హోటల్స్ గ్రూప్స్ ప్రతినిధులతో ప్రత్యేకంగా చర్చించారు. ఈ నేపథ్యంలో సింగపూర్‌కు చెందిన ఆస్కాట్ గ్రూప్ తమ సిటాడైన్స్ హోటళ్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టైర్ 2,3 నగరాల్లో నెలకొల్పేందుకు ఆసక్తిని కనబరిచారు. అకార్ హోటల్స్ ప్రతినిధులు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రధాన కేంద్రాల్లో ఐబిస్ బ్రాండెడ్ హోటళ్లను ఏర్పాటు చేయాలని భావించింది. బ్రిగేడ్ హోటల్స్ యాజమాన్యం విశాఖపట్నం, తిరుపతి, హార్స్‌లీ హిల్స్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలత వ్యక్తం చేసింది. మొత్తంగా రెండు రోజుల ముంబయి పర్యటనలో మంత్రి కందుల దుర్గేష్ బృందం దాదాపు 45 ప్రఖ్యాత సంస్థలతో సమావేశమైంది. ఈ సందర్భంగా పిపిపి విధానంలో పర్యాటకాభివృద్ధి చేయాలని సంకల్పించామని ఈ క్రమంలో రాష్ట్ర పర్యాటక, ఆతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టి పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. పెట్టుబడిదారులకు మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలను కల్పించి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. అదే విధంగా రాష్ట్రంలోని ప్రముఖ గమ్యస్థానాలు, పెట్టుబడుల కోసం ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటున్న ప్రదేశాలు, అందుబాటులో ఉన్న కనెక్టివిటీ, ప్రోత్సాహకాలు, సింగిల్ విండో క్లియరెన్స్, రాష్ట్ర పర్యాటక ప్రత్యేకతలు తదితరాల అంశాలను స్పష్టంగా వివరించారు. ఇన్వెస్టర్లతో మంత్రి కందుల దుర్గేష్ ఇంకా ఏమన్నారంటే వైజాగ్, తిరుపతి, శ్రీశైలం పిచ్చుకలంక, అరకు, అమరావతి మరియు కొత్తగా చేపట్టబోయే పర్యటక ప్రాంతాల్లో హోటల్స్, రిసార్ట్స్ నెలకొల్పాలని కోరారు. ప్రస్తుతం చేపట్టిన పర్యటక ప్రాజెక్టులకు సంబంధించిన నిర్వహణపై దృష్టిపెట్టాల్సిన అవసరాన్ని వ్యక్తపరిచారు. ప్రఖ్యాత బ్రాండ్లతో ఇన్వెస్టర్లను అనుసంధానించాల్సిన అవసరాన్ని వెల్లడించారు. విశాఖపట్నం, తిరుపతిలో పర్యాటక ప్రాజెక్టులకు అవసరమైన భూమిని గుర్తించామన్నారు. గోల్ఫ్ రిసార్ట్‌ల కోసం బెంగుళూరు అనంతపురం జాతీయ రహదారిపై భూమి అందుబాటులో ఉందన్నారు. ఇన్వెస్టర్లు సైట్ సందర్శన చేసేందుకు గూగుల్‌లో సంబంధిత సమాచారం పొందుపరచడమేగాక, క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం ఉండేలా ఎస్టేట్ బృందాన్ని నియమించామని వెల్లడించారు.పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ సమక్షంలో విశాఖపట్నంలో 117 గదుల హోటల్ నిర్మాణం కోసం మైనర్ హోటల్స్ మరియు సన్‌రే రిసార్ట్‌ల మధ్య కీలక అవగాహన ఒప్పందం జరిగింది. ఇరు సంస్థలు సంతకాలు చేసుకున్నాయి. ఈ సంస్థలు రాష్ట్రంలో పర్యావరణ అనుకూల లగ్జరీ రిసార్ట్స్ ఏర్పాటు చేయనున్నాయి.తొలిరోజు మారియట్, ఐహెచ్ జీ, ఐహెచ్ సీఎల్, అకార్, చాలెట్, ఇమాజికా వరల్డ్ ఎంటర్ టైన్ మెంట్ లిమిటెడ్, హమా, బీఎన్ కే గ్రూప్, వెంటివ్ హాస్పిటాలిటీ, పార్క్ హోటల్స్, లెమన్ ట్రీ, వెస్టిన్, బ్లాక్‌స్టోన్, హిల్టన్,సుబా హోటల్స్, ది బీచ్ ఎహెచ్ఎస్, అంబుజా నోటియా, ఎస్ఆర్ టీ హోటల్స్, రాయల్ ఆర్కిడ్ వంటి తదితర జాతీయ, అంతర్జాతీయ ప్రఖ్యాత సంస్థలతో భేటీ అయిన బృందం రెండో రోజు మరింత ఉత్సాహంతో ఆతిథ్య రంగంలోని కీలక వాటాదారులు, పరిశ్రమల ప్రతినిధులు, హోటల్ పెట్టుబడిదారులు, డెవలపర్లు, ఆపరేటర్లు మరియు దక్షిణాసియా అంతటా ఉన్న ఇతర నిపుణులను కలిసి కీలక అంశాలపై చర్చించారు.

# భూ కేటాయింపులు

>> చారు. ఇప్పటివరకు రూ.4,71,379 కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన 5 ఎస్ఐపిబి సమావేశాల్లో 57 సంస్థలకు సంబంధించి రూ.4,71,379 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలపగా, మొత్తం 4,17,188 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో 5 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించగా, కూటమి ప్రభుత్వం వచ్చాక 5 ఎస్ఐపిబి సమావేశాలు ఇప్పటికే నిర్వహించడం విశేషమన్నారు.. 5వ ఎస్ఐపిబి ఆమోదం తెలిపిన పెట్టుబడుల వివరాలు గమనిస్తే, మా మహామాయ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ విజయనగరం జిల్లా రూ.2,063 కోట్ల పెట్టుబడులుతో 1,000 ఉద్యోగాలను కల్పిస్తోంది.ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ ఎంపీ సెజ్, నాయుడుపేట రూ.4,200 కోట్ల పెట్టుబడులు, 1,500 ఉద్యోగాలు కల్పిస్తోంది.ఎల్జీ వెండర్స్ సంస్థ శ్రీసిటీ, తిరుపతి జిల్లా రూ. 839 కోట్ల పెట్టుబడులు, 692 మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది. ప్రొటీరియల్ లిమిటెడ్‌సంస్థ శ్రీసిటీ, తిరుపతి జిల్లాలో రూ. 1,055 కోట్ల పెట్టుబడులు, 515 ఉద్యోగాలు కల్పిస్తోంది. స్నేహ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.459 కోట్ల పెట్టుబడులు, 559 ఉద్యోగాలు కల్పిస్తోంది. ఎట్రా సిలికాన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శ్రీ సత్యసాయి జిల్లాలో రూ.585 కోట్ల పెట్టుబడులు, 477 ఉద్యోగాలు కల్పిస్తోంది.డిక్సాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌సంస్థ తిరుపతి జిల్లా, కడప జిల్లాలుల్లో అవిశా ఫుడ్స్ అడ్ ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పెట్టుబడులు పెడుతుంది.కృష్ణా జిల్లాలో రూ.500 కోట్ల పెట్టుబడులు, 500 ఉద్యోగాలు కల్పిస్తోంది.రామ్కో సిమెంట్స్ నంద్యాల జిల్లాలో రూ.478 కోట్ల పెట్టుబడులు, 550 ఉద్యోగాలు కల్పిస్తోంది. హెచ్ఎఫ్‌సీఎల్ ఎంఎండబ్ల్యుఎల్ సంస్థ సత్యసాయి జిల్లాలో రూ.1,198 కోట్లు, 870 ఉద్యోగాలు కల్పిస్తోంది, టాప్‌స్టోన్ మెటల్స్, అలాయ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శ్రీకాకుళం జిల్లాలో రూ. 32 కోట్లు, 200 మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది.టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ విశాఖపట్నంలో రూ.1,370 కోట్ల పెట్టుబడులు, 12,000 ఉద్యోగాలు కల్పిస్తోంది.ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ విశాఖపట్నంలో రూ.5,728 కోట్ల పెట్టుబడులు, 2,500 ఉద్యోగాలు కల్పిస్తోంది. జేఎస్‌డబ్ల్యు నియో ఎనర్జీ లిమిటెడ్ సంస్థ కర్నూలు జిల్లా, 88 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్ట్, రూ. 660 కోట్ల పెట్టుబడులు, 110 మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది.రెన్యూ విక్రమ్ శక్తి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అనంతపురం జిల్లాలో 540 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్ట్, రూ.3,000 కోట్ల పెట్టుబడులు, 1,860 ఉద్యోగాలు కల్పిస్తోంది. చింతా గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్‌సంస్థ తిరుపతి జిల్లాలో 700 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు, రూ.2,450 కోట్ల పెట్టుబడులు, 2,400 ఉద్యోగాలు కల్పిస్తోంది. చింతా గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సత్యసాయి జిల్లా, 2,000 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు, రూ.7,000 కోట్ల పెట్టుబడులు, 6,900 ఉద్యోగాలు కల్పిస్తోంది. తాజాగా రాష్ట్రంలో 17 సంస్థలు వివిధ జిల్లాల్లో పెట్టుబడులు పెడుతున్నాయి. వీటన్నింటని క్షేత్రస్థాయిలో కార్యచరణకు తీసుకుని రావాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.మనం పెట్టుబడుదారులకు అవసరాన్ని బట్టి ఆదాయపు పన్ను రాయితీలు కల్పిస్తాం.భూసేకరణలో సహకారాన్ని అందిస్తామన్నారు.ఈ అంశం గుర్తించి రాష్ట్రీయ,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఇన్వెష్టర్లుకు అవగాహన కల్పించాలన్నారు. అప్పుడే మన అంచనాలకు అనుగుణంగా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయన్నారు. మంత్రులు నారా లోకేష్, అనగాని సత్యప్రసాద్. టిజి భరత్, బిసి జనార్ధన్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌గారు తదితరులు పాల్గొన్నారు.

# 49% పెరిగిన ఆస్తిపన్ను వసూళ్లు

>> రాగలి టగామన్నారు. దీన్ని క్యాపిటల్ ఇన్వెస్ట్ మెంట్‌గా ఖర్చుపెట్టే వెసులుబాటు నెల్లూరు మున్సిపాలిటీకి లభించిందన్నారు. 50 స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా, మున్సిపల్ శాఖ ద్వారా 50 యంత్రాల కొనుగోలు చేస్తామన్నారు. రాబోయే కాలంలో మెకనైజేషన్‌కి వెళ్లాల్సి ఉంటుందన్నారు. నేను విదేశాల్లో తిరిగినప్పుడు ముఖ్యంగా ఈ మధ్య బెంగళూరు వెళ్లినప్పుడుకూడా వాళ్లు సాలిడ్, లిక్విడ్ వేస్ట్, రోడ్స్, వాటర్, లైట్స్ ఏ విధంగా ఆపరేట్ చేస్తున్నారో పరిశీలిస్తానన్నారు. అక్కడ ఉన్న బెస్ట్ ప్రాక్టీసెస్‌ను మన దగ్గర అమలు చేస్తామన్నారు. 85 లక్షల టన్నుల వ్యర్థాలను అక్టోబర్ 2లోపు తొలగించాలని సిఎం చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు.. మున్సిపల్ కమిషనర్లు అందుకు తగ్గట్లు తమ కార్యాచరణ రూపొందించుకొని పనిచేయాలన్నారు.. అమృత్, ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ బ్యాంకు పనులకు సంబంధించి టెండర్లను త్వరలోనే పిలుస్తామన్నారు.. వేసవి కాలంలో మహిళలు త్రాగు నీటి కోసం ఇబ్బంది పడకుండా తగిన సౌకర్యాన్ని కల్పించాలన్నారు. అన్న క్యాంటీన్లో నిర్వహణపై కూడా రెగ్యులర్‌గా పరిశీలించేలా స్పెషల్ ఫోకస్ పెట్టాలని మంత్రి నారాయణ అన్నారు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ ఇది డిపార్ట్మెంట్ మీటింగ్ కాదని కార్యాచరణ ప్రకారం మనం సంవత్సరకాలంలో ఏం చేయబోతున్నామో నిర్దేశించుకుని తెలుసుకోవాలన్నారు. నగరాలలో 1.5 కోట్ల జనాభా ఉందని ఇది రాబోయే కాలంలో 2.5 కోట్లకు పెరుగుతుందని దాని ప్రకారం మన వసతులను మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. ప్రాపర్టీ టాక్స్ ఏడాదిలో 49 శాతానికి పెంచిన సిబ్బందికి అభినందనీయమన్నారు.. దీన్ని 80 శాతం వరకు పెంచేలా కృషి చేయాలన్నారు.. గతంలో సక్రమంగా నిధులను ఖర్చు చేయకపోవటం వల్ల ఫైనాన్స్ కమిషన్ నుంచి నిధులు విడుదల కాలేదన్నారు.. దేశంలో బెస్ట్ ప్రాక్టీసెస్ ఎక్కడ ఉన్నా వాటిని రాష్ట్రంలో అమలు చేసే విధంగా ముందుకు వెళ్లాలన్నారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ శాఖలో సీఎఫ్ఎంఎస్ కంట్రోల్ లేకుండా మన పరిధిలోనే వచ్చే రాబడిన మనమే ఖర్చు చేసుకునేలా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి మన మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

## డిఎస్పీలు బదలీలు

>> ఎం.మహేశ్వరరావును విజయనగరం పిటిసి డిఎస్పీగాను, బి.సుబ్బారావును గుంటూరు విమెన్ పిఎస్ డిఎస్పీగాను బి.వి సుబ్బారావుకు ఎసిబి డిఎస్పీగాను,. కెవి.సత్య నారాయణకు రాజమండ్రి విమెన్ పిఎస్ డిఎస్పీగాను బి.నాగేశ్వరరావును, నార్త్ కోస్టల్ సెక్యూర్టీ డిఎస్పీగాను నియమించారు. ఇంటిలి జెన్స్ డిఎస్పీ జీఆర్ఆర్ మోహన్‌ను సిఐడి డిఎస్పీగాను,నార్త్ కోస్టల్ సెక్యూర్టీ డిఎస్పీ టి.గోవిందరావును డిఎస్పీ వి అండ్ ఈ కు అప్కాకు చెందిన యు.నరసింగప్పను పెను కొండ డీఎస్పీగాను బదిలీచేసారు.అక్కడి డిఎస్పీ వై.వెంకటేశ్వర్లునుపోలీసు హెడ్‌కు రిపోర్ట్ చేయాలని డిజిపి ఉత్తర్వుల్లో ఆదేశించారు.

## అనుచిత వ్యాఖ్యలు

>> టిడిపి కార్యకర్త చేబ్రోలు కిరణ్‌ను మంగళగిరి గ్రామీణ పోలీసులు అరెస్ట్ చేశారు. సెల్ టవర్ లొకేషన్ ఆధారంగా విజయవాడ ఇబ్రహీంపట్నం వద్ద అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే టిడిపి అధిష్ఠానం కిరణ్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. మహిళలపై ఇలాంటి వ్యాఖ్యలను ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పింది. పార్టీ నుంచి కిరణ్‌ను సస్పెండ్ చేసింది. టిడిపి నేతలే పోలీ సులకు ఫిర్యాదు చేయడంతో అతడిని పోలీ సులు అరెస్ట్ చేసి మంగళగిరి తరలిస్తున్నారు.

## పోలీసుల అదుపులో మాజీ ఎంపీ గోరంట్ల

**విజయవాడ,ఏప్రిల్10, ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను గుంటూరు పోలీసులు అదుపులోకి తీసు కున్నారు. చేబ్రోలు కిరణ్‌ను తీసుకెళ్తున్న వాహనాన్ని ఆయన అడ్డగించారు. అంతేకాక అతని అంతు చూస్తామని బెదిరించారు. కిరణ్‌ను మంగళగిరి నుంచి గుంటూరుకు తరలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. గుంటూరు వరకూ పోలీసు వాహనాన్ని మాధవ్ వెంబడించారు. ఈ క్రమంలో విధు లను అడ్డుకుంటున్నారని మాజీ ఎంపీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన పోలీసుల విచారణలో ఉన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 11-04-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల చతుర్దశి రా.3.32
ఉత్తరఫల్గుణి మ.3.11
వర్జ్యం రా.12.37-రా.2.25
దు.ఉ.8.25-9.15, 2) మ.12.34-మ.1.24
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. పుణ్యక్షేత్రాల సందర్శనం.

**వృషభం :** బంధువుల నుండి ముఖ్యమైన సమాచారం అందు కుంటారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**మిథునం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన శుభవార్తలు వింటారు.

**కర్కాటకం :**ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. ఖర్చులు పెరుగుతాయి వాహనసౌఖ్యం.

**సింహం:** వృత్తి, వ్యాపారాలు ఆశా జనకంగా ఉంటాయి. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కన్య :** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. ఋణ వత్తిడులు తొలుగుతాయి. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు.

**తుల :** పూర్వపు మిత్రులనుండి ఆహ్వానాలు అందుతాయి. ప్రయాణాలు లాభిస్తాయి. స్వల్ప ధనలాభాలు.

**వృశ్చికం:** ఉద్యోగాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఋణ బాధలు ఎదురైన అధిగమిస్తారు.

**ధనుస్సు:** ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. వస్తువులు కొనుగోలు.

**మకరం:** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. భూతగాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం:**ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది. తగాదాలు కొంత వరకు తీరుతాయి.

**మీనం :** ఇంటర్వ్యూలు, పోటీపరీక్షలలో పాల్గొంటారు. ఖర్చులు పెరుగుతాయి. ఇంటా బయటా ప్రోత్సాహం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్





గురువారం తమిళనాడులోని వెల్లింగ్‌టన్‌లో అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న రక్షణమంత్రి రాజ్‌నాథ్

# భారీగా పెరిగిన ఎక్సైజ్ ఆదాయం

>> ప్రసాద్ ఎమ్మెస్ రాజు బండారు శ్రావణి శ్రీ, ,జి.ఏ.డి (పొలిటికల్) రెవెన్యూ (ఎక్సైజ్) శాఖల ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా, ఎపిఎస్‌బిసి లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, డిస్టలరీస్, బ్రేవరీస్ కమిషనర్ నిశాంత్ కుమార్, రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ ,జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, సబ్ కమిటీని వేసుకొని ఆరు రాష్ట్రాలను పరిశీలించి నూతన మద్యం పాలసీని తీసుకొచ్చామన్నారు. తద్వారా ఒకవైపు ప్రజల ఆరోగ్యానికి పెద్దపేట వేస్తూ, నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేస్తున్నామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 29 డిపోలు ఉన్నాయని, నేడు 11.10 కోట్ల రూపాయలతో నిర్మించిన ఐఎంఎఫ్ఎల్ డిపో 30వ గోడౌన్‌ను సాంకేతికతను జోడించి అత్యంత ఆధునికంగా నిర్మించడం జరిగిందన్నారు.రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా 3500 మద్యం దుకాణాల కేటాయింపు చేపట్టామని, మద్యం దుకాణాల కేటాయింపు కోసం 90 వేల దరఖాస్తులు అందాయని,దరఖాస్తుల ఫీజు ద్వారా సుమారు1800 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. గోదాము నుంచి వెళ్లే ప్రతి స్టాకు వాహనాన్ని ట్రాక్ చేస్తున్నామన్నారు.వాహనం గోదాం నుంచి దుకాణం వద్దకు వెళ్లే వరకు పర్యవేక్షణ పెట్టే వ్యవస్థ తెచ్చామన్నారు. రాష్ట్రంలో30 నుండి 40 శాతం అమ్మకాలు పెరిగాయన్నారు.మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులను అమలు చేస్తున్నామన్నారు.మద్యం దుకాణాలు నిర్వహిస్తున్న వారు ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే మొదటిసారి అయితే అయిదు లక్షలు రూపాయలు కాంపౌండ్ను వసూలు చేయడం జరుగుతున్నదని, రెండవసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే ఆషాపుల లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలోజరిగిన మద్యం కొనుగోళ్ల అక్రమాలన్నీ వెలికి తీస్తున్నామని, మద్యం అక్రమాలను నిగ్గుతేల్చడానికి సిట్ ను ఏర్పాటు చేశామని, మద్యం స్కాం లో బాధ్యులైన వారు ఎవరూ తప్పించుకోలేరని వారందరిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్కప్రజా ప్రతినిధిపై అక్రమ కేసులు పెట్టడం, దాడులు చేయడం జరిగిందన్నారు. మొన్న రాప్తాడు నియోజకవర్గానికి వచ్చి కుటుంబ కలహాలతో జరిగిన హత్యను రాజకీయం చేయడానికి డబ్బులు ఇచ్చి జనాలను పోగుచేసి పోలీసులపై అనుచిత వ్యాఖ్యలను చేస్తున్నారని దీనిని ప్రజలందరూ గమనించాలన్నారు.

# తహవ్వుర్ రాణా అరెస్టు

>> అని భారత ప్రభుత్వాన్ని తౌఫిక్ కోరాడు. రాణాకు మరణశిక్ష విధిస్తే సంబరాలు చేసుకుంటా. 'ఉగ్రవాది తహవూర్ రాణాను భారత్‌కు తీసుకొస్తున్నారు అనేది పెద్ద శుభవార్త. అతడ్ని 15 రోజులు లేదా రెండు, మూడు నెలల్లోగా బహిరంగంగా ఉరితీయాలి. రాణాకు మరణశిక్ష విధిస్తే నేను సంబరాలు చేసుకుంటాను. అతడిని రక్షించేందుకు ఇతరులు ప్రయత్నించేలోగా ఉరితీసేయాలి. అలాంటి ఉగ్రవాదులను అంతం చేసేందుకు కఠిన చట్టాలు కావాలి. రాణాను భారతదేశానికి అప్పగించినందుకు అమెరికా ప్రభుత్వానికి, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కృతజ్ఞతలు" అని మహ్మద్ తౌఫిక్ పేర్కొన్నారు. "ముంబై ఉగ్రదాడుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తగిన సహాయం చేసింది. అయితే డబ్బులతో ఎవరి ప్రాణాలనూ తిరిగి తీసుకురాలేమని మనం గుర్తించాలి" అని ఆయన కామెంట్ చేశారు. తహవూర్ రాణాను న్యూఢిల్లీలోని తీహార్ జైలులో అత్యంత భద్రత కలిగిన వార్డులో ఉంచుతారని అంటున్నారు. ఈ నేపథ్యంలో తౌఫిక్ సహా కోట్లాది మంది భారతీయుల వాదన ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

# మార్క్ శంకర్ ఇంటికి వచ్చేశాడు


## కేంద్ర మాజీ మంత్రి చిరంజీవి



**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** సింగపూర్ స్కూల్‌లోని తరగతి గదిలో జరిగిన అగ్ని ప్రమా దంలో గాయపడిన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ క్రమంగా కోలుకొంటు న్నారు.అతను ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయి అక్కడి నివాసగృహానికి చేరుకున్నారు.మార్క్ ఆరోగ్యంపై పవన్ అన్నయ్య మాజీ కేంద్రమంత్రి చిరంజీవి గురువారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. మాట్లాడుతూ.. మాబిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేశాడన్నారు. అయితే బాబు ఇంకా కోలుకావాల్సి ఉందని పేర్కొన్నారు. మా కులదైవం అంజనేయస్వామి దయతో.. కృపతో త్వరలోనే కోలుకొని పూర్తి ఆరోగ్యవంతుడు అవుతాడని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మళ్లీ మాములుగా ఎప్పటిలాగే బాబు ఉంటాడన్నారు. శుక్రవారం..అంటే ఏప్రిల్ 11వ తేదీ హనుమన్ జయంతి అని ఈ సందర్భంగా చిరంజీవి గుర్తు చేశారు. ఆ స్వామి ఓ పెద్ద ప్రమాదం నుంచి, ఓ విషాదం నుంచి ఆ పసి బిడ్డని కాపాడి మాకు అండగా నిలిచాడని అన్నారు. వివిధ ప్రాంతాల్లోని పలు ఊళ్లలో.. ఆ బిడ్డ కోసం ప్రార్థనలు చేస్తున్నారని.. ఆశీస్సులు అందజేస్తున్నారని చెప్పారు. ఇలా తమ కుటుంబానికి అండగా నిలబడి.. వారందరికి నా తరఫున, తమ్ముడు పవన్ కల్యాణ్ తరఫున, మా కుటుంబం యావన్మంది తరఫున మీ అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నామని మెగాస్టార్ చిరంజీవి తెలిపారు.

# ఆర్సీబీపై ఢిల్లీకేపిటల్స్ విజయం

## ఆరువికెట్ల నష్టంతో రాయల్ ఛాలెంజర్స్ ఓటమి



**బెంగళూరు, ఏప్రిల్ 10:** చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ పరువు తీసుకుంది. సొంతగడ్డపైనే ఢిల్లీ కేపిటల్స్ విజయాన్ని కట్టడిచేయలేకపోయింది. ఐపిఎల్ 18వ సీజన్‌లో 24వ మ్యాచ్‌గా జరిగిన ఆర్సీబీ, ఢిల్లీకేపిటల్స్‌జట్ల మధ్య హోరాహోరీ జరిగినా ఢిల్లీని ఆర్సీబీ బౌలర్లు నిలువరించలేకపోయారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ ఏడు వికెట్ల నష్టానికి 163 పరుగులుచేసి ప్రత్యర్థికి 164 పరుగులు లక్ష్యం విధించింది. తర్వాత బ్యాటింగ్ చేపట్టిన ఢిల్లీ కేపిటల్స్ నాలుగు వికెట్ల నష్టానికి 169 పరుగులుచేసింది. 13 బంతులు మిగిలి ఉండగానే ఆరు వికెట్ల తేడాతో గెలిచి ఢిల్లీసేనసత్తాచూపించింది. పవర్‌ప్లేలో కీలక వికెట్లు పడినా అదరన బెదరని కెఎల్‌రాహుల్ 93 పరుగులుచేసి విజృంభించాడు. 38 కీలకభాగస్వామ్యాలు నెలకొల్పిజట్టును గెలుపు బాటపట్టించాడు. దాంతో ఢిల్లీ ఆడుతూ పాడుతూ ఆరువికెట్ల తేడాతో గెలిచింది. టేబుల్‌టాపర్స్‌పోరులో ఢిల్లీ కేపిటల్స్ ఇపుడు పైచేయి సాధించింది. ఆర్సీబీ ఓటమితో రెండోస్థానానికి రాలేకపోయింది. తొలుత ఢిల్లీకేపిటల్స్‌లో 3 ఓవర్లకే ఓపెనర్లు ఇద్దరూ పెవిలియన్‌చేరారు. యశ్‌దయాల్‌బౌలింగ్‌లో ఫాఫ్ డుప్లెసిస్ రెండు,రజత్‌పటిదార్‌క క్యాచౌట్ అయ్యాడు. కాసేపటికే మెఖ్‌గుర్క్ ఏడు పరుగులకే భువనేశ్వర్ వెనక్కిపంపించాడు. జితేశ్‌శర్మ ఒడుపుగా బంతిని అందుకునానడు. పది పరుగులవద్దనే ఢిల్లీ రెండు కీలక వికెట్లు కోల్పోయింది. ఇంపాక్ట్ ప్లేయర్ అభిషేక్ పోరెల్, అక్షర్‌పటేల్‌లు దూకుడుగా ఆడేక్రమంలో వికెట్లు నష్టపోయారు. 54కే నాలుగు వికెట్లుపడిన ఢిల్లీని కెఎల్‌రాహుల్ 93 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి ఆదుకున్నాడు. యశ్‌దయాల్ వేసిన 14 ఓవర్‌లో సింగిల్‌తో అర్ధసెంచరీచేసాడు. 37 బంతుల్లో 3 ఫోర్లు, మూడు సిక్స్‌లతో అర్థసెంచరీకొట్టి జట్టును ఓటమి నుంచి బయటపడేసాడు. యువ కెరటం ట్రిస్టన్ స్టబ్స్‌తోకలిసి కీలక భాగస్వామ్యం తెచ్చాడు. హేజిల్‌వుడ్ వేసిన 15వ ఓవర్‌లో మూడుఫోర్లు, ఒకసిక్స్‌బాది 22 పరుగులుచేసాడు. మరోవైపు ట్రిస్టన్‌స్టబ్స్ 38 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. సుయాశ్‌బౌలింగ్‌లో నాలుగు, ఆరు కొట్టిన స్టబ్స్ భువీ వేసిన 17వ ఓవర్‌లో రెండుఫోర్లు రాబట్టాడు. ఆ తర్వాత దయాల్‌బౌలింగ్‌లో 6,4,6 బాదిన రాహుల్ ఢిల్లీకి ఆరువికెట్లతో విజయం తెచ్చాడు.

# ఓర్వకల్లు, కొప్పర్తి నోడ్‌లలోని పనులను ఎపి ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు అప్పగిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** పారిశ్రామిక కారిడార్‌ల అభివృద్ధిలో భాగంగా ఓర్వకల్లు, కొప్పర్తి నోడ్ లలోని పనులను ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కు అప్పగిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ లోని ఓర్వకల్ నోడ్ తో పాటు విశాఖ చెన్నై కారిడాం లోని కొప్పర్తిలో చేపట్టే పనులను ఏపీఐసీడీసీ అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. పారిశ్రామిక నోడ్ ల డిజైన్ల నిర్మాణం, టెస్టింగ్, నిర్వహణలను ఏపీఐఐసీ ఆధీనంలోని ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కు అప్పగించారు. ఈపీసీ ప్రాతిపదికన రూ.1,264 కోట్లతో కొప్పర్తిలో, రూ.1771 కోట్లతో ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్ లలో పనులు చేపట్టేందుకు పాలనానుమతి ఇచ్చారు. ఈ రెండు ప్రాజెక్టులలోనూ ఏపీఐసీడీసీకి టెండర్ ప్రీమియంలో 5 శాతాన్ని మినహాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ఇంప్లిమెంటేన్ ట్రస్ట్ బోర్డులో నిర్ణయం మేరకు ఈ పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్లగ్ అండ్ ప్లే, వాక్ టు వర్క్ విధానంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ రెండు గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టులు నిర్మించాలని నిర్ణయించారు. ఈ మేరకు పెట్టుబడులు మౌలిక సదుపాయాల కల్పనాశాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్ ఉత్తర్వులు జారీ చేసారు.

# మహిళా సాధికారతకుచేస్తున్న నిరంతర కృషి ప్రశంసనీయం

## - రాష్ట్ర జౌళి, చేనేత శాఖ కమిషనర్ రేఖా రాణి



కోవే నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో ప్రసంగిస్తున్న రేఖారాణి

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా సాధికారతకు , వ్యాపార అభివృద్ధికి , కోవె చేస్తున్న నిరంతర కృషి ప్రశంసనీయం- రాష్ట్ర జౌళి, చేనేత శాఖ కమిషనర్ రేఖా రాణి తెలిపారు,.స్వర్ణాంధ్ర 2047 కు అనుగుణంగా ప్రతీ ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్త చేనేత మహిళా కార్మికులకు ఆరోగ్య పరిక్షల కొరకు హెల్త్ కార్డు మంజూరు దిశగా కోవె ఆలోచనలు సాగుతున్నాయి.విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ చాప్టర్‌లోని ఒక హోటల్ గురువారం కొత్త కార్యవర్గంతో ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని కోవే జాతీయ కార్యదర్శి అపర్ణ . జాతీయ సహాయ కార్యదర్శి రాధికా ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర జౌళి, చేనేత శాఖ కమిషనర్ రేఖా రాణి మాట్లాడుతూ మహిళా సాధికారతకు , వ్యాపార అభివృద్ధికి , కోవె చేస్తున్న నిరంతర కృషి ప్రశంసనీయమన్నారు. ప్రత్యేకంగా తిశి చాప్టర్ యొక్క దూరదృష్టి గల నాయకత్వాన్ని ప్రశంసిస్తూ ఇది మహిళ సాధికారత సమాఖ్య అనడం కంటే అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని కృషి చేస్తున్న మహిళల యొక్క నమ్మకాన్ని సాధించే సంస్థ అని కొనియాడారు. కోవె సంస్థ మహిళా వ్యాపారవేత్తల అభివృద్ధికి అందిస్తున్న తోడ్పాటులో ప్రభుత్వ సహకారం ఖచ్చితంగా ఉంటుందన్నారు. మహిళా చేనేత కార్మికుల ఆరోగ్య పరిక్షల కొరకు హెల్త్ కార్డ్స్ వంటి సదుపాయాలను కల్పించాలని దానికి ప్రభుత్వ సహకారం కూడా ఉంటుందని ఆమె అన్నారు. స్వచ్ఛాంధ్ర లో భాగంగ చేనేత మరియు టైలర్ దగ్గర మిగిలిన క్లాత్ ముక్కలను ఉపయోగించి సంచుల తయారీ దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని, ప్రభుత్వం దీనికి సంబంధించిన వస్తు సామాగ్రిలను, యంత్రాలను కొనుగోలులో రాయితీ అందచేస్తుందని తెలిపారు. ఇదే కాకుండా ప్రభుత్వం మహిళా వ్యాపారవేత్తలకు అందచేస్తున్న పలు సదుపాయాలను రాయితీలను కోవె వారి సభ్యులకు తెలియపరిచి వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చేనేతకు రాబోయే రోజుల్లో మరింత ప్రాముఖ్యం పెరగనుందని, మహిళా సాధికారతే లక్ష్యంగా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ సంస్థ(కోవె)జాతీయ కార్యదర్శి అపర్ణ వెల్లడించారు కోవె సంస్థ ద్వారా భవిష్యత్తు లో చేనేత క్లస్టర్ల స్థాపన కు సహకరిస్తామని తెలిపారు.

ప్రస్తుతం"చేనేత రథం" అనే ఉపాది హామీ పథకం ద్వార నేరుగా నేతన్నల నుండి ఉత్పత్తులను వాహనాలలో నగరం లోని వీదులలో, అపార్ట్మెంట్ ల వద్ద విక్రయాలను జరిపే కార్యక్రమం చేపట్టామన్నారు.

దీనికి ప్రభుత్వ సహకారం తో పాటు పెట్టుబడి తక్కువ, లాభాలు ఎక్కువ ఉండటం వలను అటు నేతన్నలు ఇటు విక్రయదారులు కూడా ఈ పథకం పట్ల ఆసక్తి చూపుతున్నారని, కోవె సంస్థ ద్వారా ఈ పథకాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలని, ఆసక్తి ఉన్న వారు జౌళి మరియు చేనేత శాఖ వారిని సంప్రదించాలని కోరారు. వీటితో పాటు సాధికారత అంటూ మహిళలు తమ ఆరోగ్యాన్ని పూర్తిగా అశ్రద్ధ చేస్తున్నారని, ప్రతీ మహిళా తనకోసం కొంత సమయం కేటాయించుకోవాలని అప్పుడే ఒక మహిళా వారి కుటుంబానికి ఆదర్శంగా నిలబడగలదని అన్నారు. చివరగా పలు మహిళా వ్యాపార వేత్తలతో కమీషనర్ రేఖా రాణి ముఖాముఖి మాట్లాడారు. అనంతరం ఏపీ కోవె చాప్టర్ నూతన అధ్యక్షురాలు గా యార్లగడ్డ గీతా శ్రీకాంత్ , కార్యదర్సులుగా , విజయలక్ష్మి, జయలక్ష్మి , కోశాధికారిగా యాళ్ల పద్మలత ప్రమాణ స్వీకారం చేశారు . ఎగ్జిక్యూటివ్ కమీటీ గా శోభ రాణి , స్వాతి చంద్ర ,కోడాలి కవిత ,శ్రావణి జెట్టి , లక్ష్మి సుజన , అడ్వైసరి కమిటీ గా మోహిని దేవి , మాలతి , రాజమణి , శ్రీదేవి భాద్యతలు స్వీకరించారు.

కోవె ఆంధ్ర ప్రదేశ్ చాప్టర్ నూతన అధ్యక్షురాలు యార్లగడ్డ గీతా శ్రీకాంత్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో అన్ని జిల్లాలలో మహిళా వ్యాపారవేత్తలను అభివృద్ధి పరిచే దిశగా కోవె బృంద సభ్యులందరు కృషి చేస్తున్నారని తెలిపారు.

# ఒంటిమిట్ట కోదండ రామాలయానికి సీతారాముల కళ్యాణ శోభ



### మోహిని అలంకారంలో శ్రీరామచంద్రుడు

### ముస్తాబైన సీతారాముల కల్యాణ వేదిక

### నేడే ఒంటిమిట్టలో సీతారాముల కళ్యాణం

### పట్టు వస్త్రాలు సమర్పించనున్న సిఎం

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త** ఆంధ్ర అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన ఉమ్మడి కడప జిల్లా ఒంటిమిట్ట లోని కోదండ రామాలయంలో రాష్ట్ర పండుగగా నేడు సీతారాముల కల్యాణాన్ని అట్టహాసంగా నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం, రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాటు చేసింది. సీతారాముల కల్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు. లక్ష మంది పైబడి భక్తులు వస్తారని అంచనా వేస్తున్న ఈ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి బందోబస్తుగా ఇప్పటికే 2000 పైబడి పోలీసులు ఒంటిమిట్టకు చేరుకున్నారు. సీతారాముల కళ్యాణం వీక్షించేందుకు గ్యాలరీలో కూర్చునే భక్తుల కోసం 70,000 తిరుమల లడ్డూలు సిద్ధమయ్యాయి.కల్యాణ వేదిక అంగరంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. నేడు జరిగే కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో శ్యామలరావు తెలిపారు. బందోబస్తు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేసినట్టు కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. కళ్యాణోత్సవానికి విచ్చేస్తున్న భక్తులకు సేవలు ఇచ్చేందుకు వందల మంది శ్రీవారి సేవకులు తరలి వచ్చారు. సీతారాముల కల్యాణానికి వినియోగించే కోటి గోటి తలంబ్రాలను దాతలు గురువారం రామాలయానికి తీసుకువచ్చి టిటిడి అధికారులకు అప్పగించారు. శ్రీ సీతారాముల కల్యాణానికి తూర్పుగోదావరి జిల్లా కోరుకొండకు చెందిన శ్రీకృష్ణ చైతన్య సంఘం అధ్యక్షుడు శ్రీ కళ్యాణ అప్పారావు ఆధ్వర్యంలో గోటితో ఒలిచిన కోటి తలంబ్రాలను సమర్పించారు. మొత్తం 120 కిలోల బరువైన ఈ తలంబ్రాలను ఆలయం వద్ద సూపరింటెండెంట్ హనుమంతయ్య, అర్చకులు శ్రావణ్ కుమార్ సమక్షంలో అందించారు.

ఈ తలంబ్రాల కోసం మూడు నెలల పాటు వరిని ప్రత్యేకంగా పండించి ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ ఢిల్లీ రాష్ట్రాలకు చెందిన భక్తులు ఎంతో భక్తిభావంతో మూడు నెలల పాటు గోటితో ఒలిచి సిద్ధం చేశారు. ఈ సంఘం ఆధ్వర్యంలో 14 ఏళ్లుగా భద్రాద్రి రామునికి, మూడు ఏళ్లుగా అయోధ్యకి, 8 ఏళ్లుగా ఒంటిమిట్ట రామునికి కల్యాణోత్సవం సందర్భంగా అందజేస్తున్నామని కళ్యాణ అప్పారావు తెలిపారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు గురువారం ఉదయం శ్రీరామచంద్రుడు మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి గరుడసేవలో సీతారామ చంద్రులు తరించారు.

# చింతూరు ఐటిడిఎలో చారిత్రక ఘట్టం

# ఒకేరోజు 32 ముంపు గ్రామాల ప్రజాభిప్రాయ సేకరణ

## తరలివచ్చిన ప్రజా ప్రతినిధులు - పెసా కమిటి సభ్యులు



ఐటిడిఎలో నిర్వహించి సమావేశ దృశ్యం

**చింతూరుక్రూనవరం ఎప్రిల్ 10 ప్రభాతవార్త** చింతూరు ఐటిడిఎలో బుధవారం అధికారులు పొలవరం సర్వేలో చారిత్ర ఘట్టానికి తెరలేపారు.పొలవరం ముంపు గ్రామాల జాబితాలో ఫేజ్ 1బిలో ఉన్న 32 గ్రామాల నిర్వాశితులు,ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు,గ్రామపెద్దలు,రాజకీయపక్షాలు,గ్రామ కమిటి సభ్యులతో అధికారులు వేర్వేరుగా చర్చలు జరిపారు.ఈ కార్యక్రమానికి చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అపూర్వభరత్ శ్రీకారం చుట్టారు.ఉదయం9గం॥లకు ప్రారంభమైన ఈ కార్యక్రమము సాయంత్రం వరకు కొనసాగింది.పొలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురవుతున్న గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్న అధికారులు మొదటి దశలో ఫేజ్1(ఎ)లో ఉన్న గ్రామాల్లో ఇప్పటికే గ్రామసభలు పూర్తి స్థాయిలో నిర్వహించి ఆర్ అండ్ ఆర్ చెల్లించే కార్యక్రమాన్ని ఒక కొల్కితీసుకోని రావటంతో పాటు జూన్ 6నాటికి ఆయా గ్రామాల్లోని నిర్వాశితులకు ఆర్ అండ్ ఆర్ చెల్లించి గ్రామాలను తరలించటానికి సన్నాహాలు చేస్తున్న విషయం విధితమే.ఉన్నతాధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు మరో అడుగు ముందుకు వేసి పొలవరం పరిహార కార్యక్రమాన్ని పరుగులు పెట్టిస్తున్నారు.అందులో భాగంగా బుధవారం చింతూరు ఐటిడిఎ సమావేశ మందిరంలో చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ ,8మంది స్పెషల్ డిప్యూటి కలెక్టర్‌లు,నాలుగు మండలాల తాశీల్దార్‌లు ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గోన్నారు.ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజా ప్రతినిధులు,పెసా కమిటి,గ్రామకమిటి సభ్యులతో అధికారులు చర్చించి ఆయాముంపు గ్రామ ప్రజలకు ఆర్ అండ్ ఆర్ కాలని ఎక్కడ కోరుకుంటున్నారు,భూమికి భూమి అంశం,కాలనీలకు వెళ్ళిన తరువాత జీవనోపాధి ,వ్యవసాయ రాయితీలు,స్వయం ఉపాధి,18సం॥నిండిన యువతి యువకులకు నైపుణ్యశిక్షణ వంటి అంశాల గురించి గ్రామాల వారిగా చర్చించిన అధికారులు,ప్రతి నిధులు ఒక అభిప్రాయానికి వచ్చారు.అలా ఫేజ్ 1బిలో ఉన్న 32 గ్రామాల నిర్వాశితులతో అధికారులు ప్రత్యేక చర్చలు జరిపి ప్రజాభిప్రాయాన్ని ఒక కొలిక్కి తీసుకొచ్చారు.మిగిలి గ్రామాలకు కూడా ఈనెల 20 తరువాత గ్రామసభలు నిర్వహిస్తామని,అభ్యంతరాలను పూర్తి స్థాయిలో పరిశీలిస్తున్నామని,ప్రతి నిర్వాశితుడి ఫిజికల్ ప్రూఫ్స్ ఖచ్చితంగా అందజేయాలని సూచించారు.ఆర్ అండ్ ఆర్‌కు సంభంధించి ముంపు ప్రాంతాల్లో పనిచేస్తున్న అధికారులు ,సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఆర్ అండ్ ఆర్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అధికారులకు పివో సూచించారు.

# జూన్ నెల నుంచి రేషన్ షాపుల్లో బియ్యంతో పాటుగా రాగుల పంపిణీ

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వచ్చే జూన్ నెల నుంచి రేషన్ షాపుల్లో బియ్యంతో పాటుగా రాగులను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. బియ్యానికి బదులుగా రాగులను ఉచితంగా అందించనుంది. ప్రతి నెలా 20 కేజీల బియ్యం తీసుకునే కుటుంబం 2 కేజీల రాగులు కావాలంటే ఆ మేరకు బియ్యాన్ని మినహాయిస్తారు. ఇందుకు ఏటా 25వేల మెట్రిక్ టన్నుల రాగులు అవసరమవుతాయని అంచనా. ఆ మేరకు రాగుల సేకరణకు టెండర్ జారీ చేసింది. రాగులతో పాటు ఇతర చిరు ధాన్యాలను రేషన్ దుకాణాల ద్వారా అందించే దిశలోను ప్రభుత్వం చర్యలు చేపట్టింది,ఇప్పటికే చిరు ధాన్యాలను ప్రోత్సహించే దిశలో ప్రభుత్వం చర్యలను తీసుకుంటుంది.ఈ క్రమంలో రాగులను ప్రజలకు ఉచితంగా ఇచ్చేందుకు చర్యలు చేపట్టింది.

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా చర్లపల్లి-శ్రీకాకుళం మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 10,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల మీదుగా చర్లపల్లి-శ్రీకాకుళం-చర్లపల్లి మధ్య నేటి(ఈ నెల 11)నుంచి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. చర్లపల్లి నుంచి శ్రీకాకుళం వెళ్లే నెంబర్ 07025 వెళ్లే నెంబర్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 11 నుంచి జూన్ 27వరకు ప్రతి శుక్రవారం రాత్రి 9.15గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి శనివారం మధ్యాహ్నం 12.15గంటలకు శ్రీకాకుళం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో శ్రీకాకుళం నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07026 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12నుంచి జూన్ 28వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 2.15గంటలకు శ్రీకాకుళం నుంచి బయలుదేరి ఆదివారం ఉదయం 6గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుపతి నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07121ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13నుంచి మే 25వరకు ప్రతి ఆదివారం మచిలీపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07122ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 14నుంచి మే 26వరకు ప్రతి సోమవారాల్లో బయలుదేరుతాయి. తిరుపతి నుంచి సాయినగర్ షిర్డీ వెళ్లే నెంబర్ 07637ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13నుంచి జూన్ 29వరకు సాయినగర్ షిర్డీ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07638ప్రతి సోమవారాల్లో బయలుదేరుతాయి.

# ఫెన్సింగ్ క్రీడాకారిణి మంతెన ధృతి సమీక్షకు శాప్ ఛైర్మన్ అభినందన



**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయస్థాయి ఫెన్సింగ్ క్రీడల్లో సైతం అత్యుత్తమంగా రాణించి రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా పెంచాలని భీమవరానికి చెందిన ఫెన్సింగ్ క్రీడాకారిణి మంతెన ధృతి సమీక్షకు శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు సూచించారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో రవినాయుడిని గురువారం ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఒరిస్సా రాష్ట్రం కటక్‌లోని జేఎన్ ఇండోర్ స్టేడియంలో మార్చి 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ జరిగిన 26వ జాతీయ సబ్ జూనియర్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఫాయిల్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించినట్లు క్రీడాకారిణి వివరించారు. ఈ సందర్భంగా క్రీడాకారిణిని శాప్ ఛైర్మన్ అభినందిస్తూ ప్రభుత్వం పరంగా శాప్ నుంచి పూర్తి సహాయసహకారాలు అందిస్తామని, భవిష్యత్తులో అంతర్జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ఏపీ సత్తా చాటాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఫెన్సింగ్ కోచ్ జీఎస్‌వీ కృష్ణమోహన్, భీమవరం ఫెన్సింగ్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎం.శివప్రసాద్

**విజయవాడ,ఏప్రిల్ 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐఎఫ్ఎస్ అధికారి ఎం.శివప్రసాద్ నియమితులయ్యారు. ఆ స్థానంలో పనిచేస్తున్న రాజాబాబు ఏపీపీఎస్సీ కార్యదర్శిగా బదిలీ అయ్యారు. దీంతో గ్రామ, వార్డు సచివాలయాల డైరెక్టర్ శివప్రసాద్‌కు హౌసింగ్ కార్పొరేషన్ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ సీఎస్ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# రెండు రోజులు తుంబురుతీర్థ ముక్కోటి

## - ఉదయం 10గంటల వరకే అనుమతి

**తిరుమల,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని పవిత్రతీర్థాలలో తుంబురుతీర్థముక్కోటికి ఎంతో విశిష్టత ఉంది. శుక్ర, శనివారాలు రెండురోజులు తుంబురుతీర్థంకు వెళ్ళేందుకు భక్తులకు ఉదయం 5గంటల నుండి 10గంటల వరకు మాత్రమే అనుమతినిస్తున్నట్లు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. తీర్థానికి విశేషంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. భద్రతపరంగా, రవాణా,అన్నప్రసాదాలు, తాగునీరు, ప్రథమచికిత్స, అంబులెన్స్‌లు, మందులు ,పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. తీర్థానికి ఎక్కువ దూరం నడవాల్సి ఉండటంతో 60ఏళ్ళు పైబడిన వృద్ధులు, గుండె, శ్వాసకోశసమస్యలు, స్థూలకాయం ఉన్నవారిని అనుమతించబోమన్నారు. పోలీసు,అటవీశాఖ, టిటిడి విజిలెన్స్, ఆరోగ్యశాఖలు సమన్వయంతో పానవినాశనం నుండి తుంబురుతీర్థం వరకుఅక్కడక్కడా భద్రతా సిబ్బందిని ఉంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. తుంబురుతీర్థముక్కోటి ఏర్పాట్లుపై గురువారం మధ్యాహ్నం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుమల అదనపుఎస్పీ ఐ.రామకృష్ణ, డిఎస్పీ కె.విజయశేఖర్, విఎస్ఒ సురేంద్ర పాల్గొన్నారు.



# టిటిడికి వంద టిఐ సైకిళ్లు విరాళం



**తిరుమల,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి తమిళనాడు చెన్నైకి చెందిన మురుగప్ప గ్రూప్ టిఐ సైకిళ్ళను 100వాటిని విరాళంగా అందించారు.గురువారం

సాయంత్రం ఆలయం ముందు వంద సైకిళ్ళకు సంస్థ ప్రతినిధులు పూజలు నిర్వహించి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథంకు, పేష్కార్ రామకృష్ణకు అందజేశారు.

# ఎపి మోడల్ స్కూల్స్‌లో 6 వ తరగతి ప్రవేశ పరీక్ష తేదీ మార్పు

**విజయవాడ ఏప్రిల్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోనే 164 ఆదర్శ పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఆరో తరగతి ప్రవేశ పరీక్ష తేదీలో మార్పు చేసారు.మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ పరీక్ష ఏప్రిల్ 20 న జరగాల్సి ఉండగా ఈస్టర్ పర్వదినం నేపథ్యంలో ఏప్రిల్ 21కి రీషెడ్యూల్ చేసినట్లు పాఠశాల విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ మార్పును గమనించాలని విజ్ఞప్తి చేశారు.

దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఏ మండలంలో ఆదర్శ పాఠశాలలు ఉన్నాయో అక్కడే ఏప్రిల్ 21న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే పరీక్షకు హాజరు కావాలని సూచించారు. హాల్‌టికెట్లు అందుబాటులోకి వచ్చాక విద్యార్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ .సిఎస్ఇ.ఎపి.జిఓవి.ఇన్ లేదా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.

ఎపిఎంఎస్. ఎపిసిఎఫ్ఎస్ఎస్. ఇన్ వెబ్‌సైట్ల నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతిలో ప్రవేశాలకు ఫిబ్రవరి 24 నుంచి మార్చి 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే.

మరోవైపు, ఇంటర్‌లో ప్రవేశాలకు ఇప్పటికే మొదలైన దరఖాస్తుల ప్రక్రియ మే 22 వరకు కొనసాగనుంది.

# అగ్రిగోల్డ్ ఆస్తుల వేలానికి రాష్ట్ర జిల్లా స్థాయి కమిటీలు

**విజయవాడ ఏప్రిల్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** అగ్రిగోల్డ్ ఆస్తుల వేలం ప్రక్రియను ప్రభుత్వం మొదలుపెట్టింది. దీని కోసం రాష్ట్ర జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేసింది. రాష్ట్ర స్థాయి కమిటీ కన్వీనర్‌గా సీఐడీ విభాగాధిపతి వ్యవహరించనున్నారు. విశ్రాంత ఐపీఎస్ అధికారి సీహెచ్ ద్వారకా తిరుమలరావు, ఆర్థిక నిపుణుడు కుటుంబరావుతోపాటు ఐటీ, పురపాలక, పట్టణాభివృద్ధి, సమాచార, పౌరసంబంధాల శాఖల కార్యదర్శులు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ, అగ్రిగోల్డ్ ప్రతినిధి ఒకరు సభ్యులుగా ఉంటారు.

# మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రణాళిక రూపొందించాలి

## పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తేజ్ భరత్

**విజయవాడ ఏప్రిల్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** పట్టణాల్లో మహిళలు పారిశ్రామిక రంగాల్లో రాణించేందుకు అన్ని విధాలుగా కృషిచేయాలని చిన్న, మధ్య తరహా పరిశ్రమల సమాఖ్య ప్రతినిధులను పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తేజ్ భరత్ కోరారు. 30వేల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు సహకరించాలన్నారు.ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు తాడేపల్లిలో నిర్వహించిన సదస్సులో భరత్ మాట్లాడారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు, పారిశ్రామిక వాతావరణం సృష్టించే దిశగా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే అనేకమంది మహిళలు వివిధ ఉత్పత్తులు తయారు చేస్తున్నారని వారందరికీ మార్కెటింగ్‌పై శిక్షణ ఇవ్వాలని నిర్ణయించామని అన్నారు. గత 9 నెలల్లో పట్టణ స్వయం సహాయక సంఘాలకు రూ.16 వేల కోట్ల రుణాలు అందించామని వివరించారు. సదస్సులో ఎస్ఎంఈ అధ్యక్షుడు వినోద్‌కుమార్ పూతే, డైరెక్టర్ సుష్మ మోర్ధారియా, మెప్మా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### తిరుపతికి రేపు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**తిరుపతి,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరకు వెంకయ్యనాయుడు రెండురోజుల పర్యటనకు శనివారం ఉదయం తిరుపతికి విచ్చేస్తున్నారు. 12,13 శని,ఆదివారాలు రెండు రోజులు తిరుపతిలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. 12వతేదీ శనివారం ఉదయం 7.45గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు. ఉదయం 10గంటలకు తిరుపతి మహతి ఆడిటోరియంలో జరిగే ఒకే దేశం ఒకే ఎన్నిక సదస్సులో పాల్గొంటారు. సాయంత్రం 5గంటలకు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో హాస్టల్ బిల్డింగ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. 13వతేదీ ఉదయం 8.20గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని హైదరాబాద్ బయలుదేరి వెళతారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
TN No.: 01/2025-26/SE (WS)/EE-III(WS-M)/DB-III, Dt: 08.04.2025
No. of Works : 1, Value of Work : Rs.57.02 Lakhs
Downloading Starting Date : 10-04-2025
Tender Closing Date : 25-04-2025
Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o EE (WS) Cell No.: 9912255228.
For Commissioner

ANANTAPURAMU MUNICIPAL CORPORATION
e-PROCUREMENT - Tender Notice

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No | 01 to 19/15th FC/General Funds/2025-26/TO |
| 2. | Scope of work | Laying of CC Road and Drains, Replacing of Panel Board, and Supply of 375 KW/500 HP Square Guage Induction Motor, Supply of Wheel Loader and Bins in various places in Anantapuramu Municipal Corporation. |
| 3. | No. of Works | 19 Nos |
| 4. | Estimate Cost | Rs. 0.82 to 78.00 Lakhs |

Note : The details of tender may be seen on e - procurement market Place available @ https://tender.apeprocurement.gov.in.
sd/- Commissioner, Municipal Corporation, Anantapuramu

ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED
Head Office: 10-152/1, Sri Sai Towers, Bandar Road, Kanuru, Vijayawada - 520007
Mktg/M6/0888/ICDS/FP.Oil Tender/Jul 25 to Sep 25 Dt : 10.04.2025
TENDER NOTICE
BIDS ARE INVITED FROM THE ELIGIBLE BIDDERS FOR SUPPLY OF 1362 KLS OF FORTIFIED EDIBLE P.OIL WITH VITAMIN A & D IN ONE (1) LITRE & HALF (1/2) LITRE WITH SECONDARY PACKING SHALL BE 12/16 LITER POUCHES IN 1 CARTON TO ALL MLS POINTS OF THE THREE ZONES COMPRISING OF 26 DISTRICTS IN ANDHRA PRADESH FOR DISTRIBUTION UNDER ICDS/THR SCHEME FOR THE MONTHS OF July 2025 to Sep 2025 THROUGH NCDEX e-Markets Limited (NeML) PLATFORM
Andhra Pradesh State Civil Supplies Corporation Ltd invites Short Tenders for supply of 1362 KLs of Fortified Edible P.Oil with Vitamin A & D in One (1) Litre & Half (1/2) Litre with Secondary Packing shall be 12/16 Liter Pouches in 1 Carton to all MLS Points of the three zones comprising of 26 Districts in Andhra Pradesh.
All the interested bidders may visit www.apscscl.in & www.neml.in to view and download tender documents at free of cost.
Interested bidders need to register in portal as vendor i.e., in NCDEX e Markets Limited Contact: Tel: 9962059599 or 9032429420 or 9885549722 and Email: askus@neml.in.
Last date for registration and completion of formalities for the e-auction shall be up to 24.04.2025 up to 5.00 pm and the tentative date of online e- auction through NCDEX e-MARKETS LIMITED (NEML) platform would be 26.04.2025 at 11 am onwards.
Sd/- VC & MANAGING DIRECTOR

వార్త

అభిప్రాయాలను మార్చుకోలేని వ్యక్తి తన తప్పుల్ని సరిదిద్దుకోలేడు. నేటి కంటే రేపు ఎక్కువ వివేకం ప్రదర్శించాలనుకుంటే మనిషిలో మార్పు అవసరం.

-ఎడ్వర్డ్

# విద్యావ్యాపారాన్ని నియంత్రించలేమా?


ఊదురుగొట్టంవాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టం వాడు చల్లారుస్తున్నట్లుగా ఉంది ఫీజుల విషయంలో కొన్నిప్రైవేట్ సంస్థలు, పాలకులు వ్యవహరిస్తున్న తీరు. ప్రభుత్వం నిర్ణయించే ఫీజుల కంటే ఎక్కువ వసూలు చేయరాదని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పాలకులు పదేపదే హెచ్చరిస్తున్నారు. అయినా ఇవేమీ తమకు పట్టనట్లు తమను ఏమీ చేయలేవన్నట్లుగా కొన్ని యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. వాస్తవంగా ఈ విద్యాసంవత్సరం ఇంకా పూర్తికాలేదు. కొన్ని తరగతులకు పరీక్షలు కూడా జరుగుతున్నాయి. ఎంసెట్ లాంటి కీలక పరీక్షలు కూడా ఇంకా నిర్వహించలేదు. నూతన విద్యా సంవత్సరం ఆరంభంకావడానికి మరో రెండు నెలలవరకు సమయం ఉంది. కానీ కొన్ని యాజమాన్యాలు ఇప్పటి నుంచే కౌంటర్లు ఓపెన్ చేశాయి. గత యేడాదికన్నా ఫీజులు పెంచేశారు. ఈ దోపిడీ ఎల్‌కెజి నుంచే ఆరంభమవుతున్నది. ఎల్‌కెజికే లక్షలాది రూపాయలు వసూలు చేసే పాఠశాలలు పుట్టుకొచ్చాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను కూడా ఇంటర్వ్యూ చేసి వారి ఆర్థిక స్తోమతను అంచనా వేసుకొని సీట్లు ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు లోబడే తాము సీట్లు కేటాయిస్తున్నట్లు నామమాత్రపు రశీదులు ఇస్తున్నారు. ఈ ఫీజుల భారం భరించలేని కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన గళం విప్పుతున్నారు. మరికొందరు ఏకంగా ప్రభుత్వాధికారులకు ఫిర్యాదులు కూడా చేస్తున్నారు. ఈ తతంగమంతా ఏదో రహస్యంగా జరగడం లేదు. బాహాటంగానే జరుగుతున్నదీ ఈ వ్యాపారం. కానీ పాలకులు ఈ ఫీజుల దోపిడీని అదుపు చేయలేకపోతున్నారు. అయితే శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఈ ఫీజులు రకరకాల పేర్లతో వసూలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం రూపొందించిన చట్టంకానీ, నిబంధనలు కానీఅలాంటి వారిని ఏమీ చేయలేకపోతున్నాయి. ఇది ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినది కాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. విద్యనే కాదు విద్యార్థులతోసహా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. పుస్తకాలమోత పెరిగిపోయింది. అందులో కూడా ఆదాయం చూసుకుంటున్న సంస్థలు లేకపోలేదు. మొత్తంమీద బాలబాలికలకు పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ఫీజుల భారం మోయలేనంతగా పెరిగిపోతున్నది. వాస్తవంగా ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే కానీ ప్రైవేట్ బడులులేవు. ఎక్కడో పట్టణ ప్రాంతాల్లో అక్కడక్కడ ప్రైవేట్ బడులు నడిచేవి. వాటిలో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవికావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు ప్రజలకు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా బడులు నడిపేవారు. అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం ఆనాటి పాలకులకులేకుండాపోయింది. అందుకే చట్టాల అవసరం అంతగా తలెత్తలేదు. కానీ పరిస్థితులు మారిపోయాయి. ఎయిర్ కండిషన్ రూమ్‌లు, బస్సులు, డ్రస్సులు ప్రతిదాంట్లో వ్యాపార ధోరణితో కొన్నియాజమాన్యాలు వ్యవహరించడం అత్యంత దురదృష్టకరం. పోని ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుస్తున్నాయంటే అదీలేదు. అసలు తనిఖీలే కరవైపోయాయి. సైన్స్‌ల్యాబ్, ఆటస్థలం, గ్రంథాలయం వంటి ప్రాథమిక వసతులుకూడా ఉన్నా లేకపోయినా పట్టించుకోవడం లేదు. ఇలాంటివి అన్ని ఒకఎత్తైతే అసలు ఏ అనుమతులులేకుండా నడుస్తున్న పాఠశాలల సంఖ్యతక్కువేమీ కాదు. వాటిలో చదివే విద్యార్థుల భవిష్యతు అగమ్యగోచరంగా ఉంటుంది. మధ్యలో ఆ పాఠశాలలను మూసివేస్తే వారు ఇచ్చే బదలీ సర్టిఫికేట్ ఎందుకూ పనికిరాదు. ఇవేమీ రహస్యంగా మూడోకంటికి తెలియకుండా నడిచేవి కాదు. బాహాటంగా పెద్దపెద్ద బోర్డులు పెట్టి ప్రకటనలు ఇచ్చుకుంటూ ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను ఒప్పించి, మెప్పించి తమపాఠశాలల్లో చేర్చుకుంటున్నారు. ఇలా అక్రమంగా, గుర్తింపులేకుండా నడుస్తున్న పాఠశాలల్లో చేర్చవద్దని ఏదో నామమాత్రం పత్రికా ప్రకటనలు ఇచ్చి తమ బాధ్యత తీరినట్లుగా అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. ఇక ఉన్నతవిద్య పరిస్థితి కూడా ఇందుకుభిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది సామాన్యులకు అందుబాటులో లేకుండాపోతున్నది. కొన్ని ప్రైవేట్ కాలేజీలు ఇంటర్మీడియేట్ రెండేళ్లకు ఎనిమిది నుంచి పదిలక్షలరూపాయలు వసూలు చేస్తున్నారు. ఇంజినీరింగ్ విద్య పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రధానంగా అమెరికాలో ట్రంప్ అధ్యక్షుడైన తర్వాత పరిస్థితి మరింతగా దిగజారింది. ఇప్పటికే భారత్‌లో లక్షలాదిమంది ఇంజినీర్లు ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఎన్నో కాలేజీలు విద్యార్థులు లేక మూతపడుతున్నాయి. మరోకపక్క కొత్తవి కూడా పుట్టుకొస్తున్నాయి. ఇక మెడికల్ విద్య అనేది అందని ద్రాక్షపండుగా తయారైంది. లక్ష్మీప్రసన్నులకు మాత్రమే లభ్యమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. మెడికల్ సీటు కోటి రూపాయలకుపైగా ధరపలుకుతున్నది. ఇక మెడికల్‌లో పోస్టుగ్రాడ్యుయేషన్ కొన్ని సబ్జెక్టులకు నాలుగు నుంచి ఐదుకోట్ల రూపాయలకుపైగా ఎగబాకింది. ఈవిద్యావ్యాపారం గూర్చిపాల కులకు తెలియందేమీలేదు. అంతా బహిరంగమే. చదివిన వారిని చదువుకుంటున్నవారిని ఎవరిని అడిగినా కథలు కథలుగా చెప్తారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. బాలబాలికలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటిదారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం. మారిన పరిస్థితులకు అనుగుణంగా పటిష్టమైన చట్టాలను రూపొందించాలి. విద్యను వ్యాపారంగా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలి.

పేదరికం కారణంగా ఇంతవరకూ ఏ దేశం సమిసిపోలేదు. అవినీతి కారణంగానే దేశాలు నేలమట్టమయ్యాయి.



నాని పాల్కీవాలా

కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మగౌరవాన్ని కోల్పోడు.



జార్జి బెర్నార్డ్ షా

# యూనివర్సిటీల అభివృద్ధికి నిధుల కొరత

**ఒకవైపు అణువైన ఫీజులు అంటూనే మరోకవైపు నచ్చినరీతిలో ఫీజుల విధానాన్ని రూపొందించుకునేటువంటి స్వేచ్ఛను ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ఇవ్వడంతో అడ్మిషన్లు పెరిగాయి. కొత్త కోర్సులు, కొత్త ప్రయోజనాలు కూడా దీనికి ఒక ప్రధాన కారణం. కొంతమంది విద్యార్థులు విదేశీ విద్యపై మక్కువ చూపడంతో కూడా స్వదేశంలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు తగ్గడానికి ఇదికూడా ఒక కారణం. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులను కేటాయించాలి. రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలి. వీటితోపాటు విశ్వవిద్యాలయాల్లో ఉన్నటువంటి ఖాళీలను భర్తీ చేయాలి. అధ్యాపకులకు సైతం కొత్త కోర్సులు, కొత్త టెక్నాలజీకి సంబంధించినటువంటి అవగాహనను కల్పించాలి. విద్యార్థులకు తగినంత ఫెలోషిప్‌అంద జేయడమే కాకుండా నూతన పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు కూడా జరుగుతాయి. అప్పుడే విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది.**



డాక్టర్ మోటె చిరంజీవి

దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది యువత. అలాంటి యువత ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఉన్నత భావాలు కలిగినటువంటి వ్యక్తులుగా తీర్చిదిద్దేది విశ్వవిద్యాలయాలలోనే. ఒకప్పుడు విశ్వవిద్యాలయాలు అంటే భారతదేశంలోనలంద, తక్షశిల గుర్తుకొచ్చేవి. ప్రపంచంలోనే అంత పేరు ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు అవి. ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు. ప్రస్తుతం రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయి. దానికి ప్రధాన కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే. సరస్వతీ మాత కొలువై ఉండేటువంటి యూనివర్సిటీలలో చదువుకోవడానికి సరైన వసతులు లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారు. దానికి ప్రధానకారణం నిధుల కొరత. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి సరియైన నిధులను కేటాయించడం లేదనేది వాస్తవం. ప్రస్తుతం ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు విద్యార్థుల వారి భావజాలలకు, సంఘర్షణలకు, రాజకీయాలకు కేంద్ర బిందువులుగా మారాయి. ఎక్కడ చూసినా ఖాళీ తరగతి గదులు. అనేక సమస్యలతో సతమతమవుతున్నటువంటి వసతి గృహాలు. పరికరాలు లేని పరిశోధన కేంద్రాలు దర్శనమిస్తాయి. నిత్యం అనేక అల్లర్లతో అట్టుడుకుపోతున్నటువంటి విశ్వవిద్యాలయాలు కనిపిస్తాయి. రాష్ట్రంలోని దాదాపుగా అన్ని విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి అందనంత దూరంలో ఉన్నాయి. బోధనలోను, పరిశోధనలోను ప్రత్యేకతను కలిగినటువంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణ రాష్ట్రంలో మాత్రం పూర్వ వైభవాన్ని, ప్రతిష్టను రోజురోజుకు కోల్పోతున్నాయి. కేంద్రం ప్రకటించినటువంటి నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ 2024ర్యాంకింగ్‌లో మన రాష్ట్రంనుండి ఏ ఒక్క విశ్వవిద్యాలయానికి కూడా మంచిర్యాంకు లేదు. మొదటి 100 ర్యాంకులలో తమిళనాడుకు చెందినవి 15 ఉండగా, కర్ణాటక నుండి 11, ఆంధ్రప్రదేశ్ నుండి 5, కేరళ నుండి 4 విశ్వవిద్యాలయాలు చోటు దక్కించుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం చోటు దక్కించుకున్నప్పటికిని ర్యాంకుల విషయంలో గతంలో కంటే కూడా ర్యాంక్ పడిపోయింది. గతంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 36వ ర్యాంకు ఉండగా ప్రస్తుతం 43కి పడిపోయింది. కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ 2024లో ప్రకటించిన ర్యాంకులలో మొదటి ర్యాంకులో ఉండగా, న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ రెండవ స్థానంలో ఉండగా, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ 17వ స్థానంలో ఉంది. ర్యాంక్‌ల విషయంలో ఈ విధంగా ఉంటే విశ్వవిద్యాలయాల అభివృద్ధి విషయంలో అరకొర నిధులతో నాణ్యమైనటువంటి విద్యా పరిశోధనలు సాధ్యం కావనేటువంటి విషయం ప్రస్ఫుటమైంది. ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపుల్లో విశ్వవిద్యాలయాలకు మొండి చేయి చూపిస్తూ, వర్సిటీలపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేటువంటి ఆరోపణలున్నాయి. ప్రస్తుతం ఏర్పాటు చేసిన స్కిల్ యూనివర్సిటీ మినహా, రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాలు కలిపి 2024-2025 బడ్జెట్లో కనీసం రూ.1000 కోట్లు కూడా కేటాయించకపోవడం వల్ల విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయని విద్యావేత్తలు చెబుతున్నారు. వారు




కేటాయించినటువంటి బడ్జెట్ విశ్వవిద్యాలయాల్లోపనిచేసేటువంటి ప్రొఫెసర్లు, ఉద్యోగుల జీతభత్యాలకు కూడా సరిపోవడం లేదనేటువంటి విమర్శలు ఉన్నాయి. విశ్వ విద్యాలయాల్లో మౌలిక వసతులు, హాస్టల్ భవనాలు సరిపోనులేకపోవడం, ఉన్నవాటికి పదేపదే రిపేర్లు రావడం, వాటికి రిపేరు చేయించేందుకు, అభివృద్ధి పనులకు నిధులు లేకపోవడం వల్ల విశ్వవిద్యాలయాల్లో అభివృద్ధి ఆశించినంత జరగడం లేదు. నిధులు లేని కారణంగా కొత్త కోర్సులు, కొత్త ప్రయోగశాలలు, కొత్త పరిశోధనలు ఆగిపోయాయి. గతంలో బడ్జెట్‌ను గనుక చూస్తే 2017-2018లో రూ.420 కోట్లు, 2018-2019లో రూ.210 కోట్లు, 2019-2020లో రూ.480.52 కోట్లు కేటాయించగా, 2020-2021 బడ్జెట్‌ను పరిశీలిస్తే రూ.536.36 కోట్లు కేటాయించగా నిర్వాహణకు ఇచ్చింది మాత్రం రూ.533.36 కోట్లు. 2023-2024లో రూ.835.94 కోట్లు ప్రతిపాదించి, రూ.784.64 కోట్లు కేటాయించగా, ఈఏడాది రూ.500 కోట్లు కేటాయించినప్పటికీ ఇందులో ఉస్మానియా, మహిళా విశ్వవిద్యాలయాలకు రూ.100 కోట్ల చొప్పున కేటాయించగా మిగిలిన రూ.300 కోట్ల ప్రతిపాదించారు. నిర్వహణ పద్దుకింద రూ.956.34 కోట్లను ప్రతిపాదించారు. ఇందులో ఉస్మానియాకు రూ.492కోట్లు, కాకతీయ విశ్వవిద్యాలయానికి రూ.134.94, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి రూ.17.95కోట్లు, తెలంగాణ విశ్వవిద్యాలయానికి రూ. 42.09 కోట్లు, తెలుగు విశ్వవిద్యాలయానికి రూ.43.37 కోట్లు, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి రూ.30.77 కోట్లు, శాతవాహన విశ్వవిద్యాలయానికి రూ.14.31 కోట్లు, పాలమూరు విశ్వవిద్యాలయానికి రూ.11.74కోట్లు, జేఎన్టీయూకు రూ.52.69 కోట్లు, జేఎన్ఏ ఫైన్ ఆర్ట్స్‌కు రూ.28.75 కోట్లు కేటాయించారు. ప్రతి విశ్వవిద్యాలయం అభివృద్ధికి సుమారు రూ.300కోట్లనుంచి రూ.600 కోట్లు నిధులు ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నప్పటికీ అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు అరకొరగా మాత్రమే నిధులను కేటాయించడం వల్ల విశ్వవిద్యాలయాల ప్రతిష్ట మసకబారుతుంది. ఈ విధంగా అరకోర నిధులు పూర్తి స్థాయిలో విడుదల చేయకపోవడం వల్ల విశ్వవిద్యాలయాలు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. తద్వారా ప్రతి సంవత్సరం జాతీయస్థాయిలో విశ్వవిద్యాలయాలకు ప్రకటించేటువంటి ర్యాంకుల్లో మన విశ్వవిద్యాలయాల ర్యాంకులు దిగజారిపోతున్నాయి. ఉదాహరణకు వందేళ్ల చరిత్ర కలిగి ఉన్నటువంటి ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాక్ గుర్తింపులో వెనుకబడింది. నిధుల కొరత ఒక సమస్య అయితే విశ్వవిద్యాలయాలలో వివిధ దశల్లో బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలు సుమారు 5 వేలకు పైగానే ఉన్నాయి. రెగ్యులర్ ఫ్యాకల్టీ లేక కాంట్రాక్టు, పార్ట్ టైంఫ్యాకల్టీతో బోధనను కొనసాగిస్తున్నారు. గతంలో మాదిరిగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు లేవు. ప్రస్తుతం ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఏర్పాటు కావడంతో అవికూడా తగ్గిపోయాయి. దీని ద్వారా కూడా విశ్వవిద్యాలయాలకు వచ్చేటువంటి ఆదాయానికి గండిపడింది. ఒకవైపు అణువైన ఫీజులు అంటూనే మరోకవైపు నచ్చినరీతిలో ఫీజుల విధానాన్ని రూపొందించుకునేటువంటి స్వేచ్ఛను ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ఇవ్వడంతో అడ్మిషన్లు పెరిగాయి. కొత్త కోర్సులు, కొత్త ప్రయోజనాలు కూడా దీనికి ఒక ప్రధాన కారణం. కొంతమంది విద్యార్థులు విదేశీ విద్యపై మక్కువ చూపడంతో కూడా స్వదేశంలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు తగ్గడానికి ఇదికూడా ఒక కారణం. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులను కేటాయించాలి. రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలి. వీటితోపాటు విశ్వవిద్యాలయాల్లో ఉన్నటువంటి ఖాళీలను భర్తీ చేయాలి. అధ్యాపకులకు సైతం కొత్త కోర్సులు, కొత్త టెక్నాలజీకి సంబంధించినటువంటి అవగాహనను కల్పించాలి. విద్యార్థులకు తగినంత ఫెలోషిప్‌అంద జేయడమే కాకుండా నూతన పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు కూడా జరుగుతాయి. అప్పుడే విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది. ఈ విధంగా విద్యా ప్రమాణాలు పెంచినట్లయితే విద్యార్థులు వారు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరగలుగుతారు. అప్పుడే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆదిశగా తగిన నిధులు సౌకర్యాలు పరిశోధన అవకాశాలు అందజేయడంతో పాటు, ప్రైవేటు విశ్వవిద్యాలయాల పైన నియంత్రణకు కఠినమైనటువంటి నిబంధనలు అమలు చేయాలి. అప్పుడే విశ్వవిద్యాలయాలు మెరుగుపడతాయి. ●


# పెంపుడు జంతువుల సంరక్షణకు పెద్దపీట వేయాలి

**ఎస్. కిష్టయ్య**

ప్రతి ఏప్రిల్ 11న జరుపుకునే జాతీయ పెంపుడు జంతువుల దినోత్సవం మానవ సమాజానికి మూగ జీవుల పట్ల ఉన్న మానవతా విలువలను గుర్తు చేసే రోజు. పెంపుడు జంతువులు మన జీవితాల్లో కేవలం వినోదానికి పరిమితమైన ప్రాణులు కాదు. అవి మన జీవిత భాగస్వాములు. కానీ ఈ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్న సమాజంలో, ఇంకా అనేక జంతువులు నిర్లక్ష్యానికి, హింసకు గురవుతుండటం నిజంగా విచారకరం. ఈ దినోత్సవం 2006లో అమెరికాలోని జంతు హక్కుల ఉద్యమకారిణి కోలీన్ పైజ్ ద్వారా ప్రారంభించబడింది. ఇప్పుడది భారత దేశంలో కూడా చైతన్యాన్ని కలిగిస్తూ ఉంది. లక్ష్యం ఒక్కటే పెంపుడు జంతువుల పట్ల ప్రేమను వేడుక చేసుకోవడమే కాక, వాటి సంక్షేమాన్ని, హక్కులను గుర్తించి, సంరక్షణకు పెద్ద పీట వేయడం. పెంపుడు జంతువులు మనకు ఒత్తిడిని తగ్గించే సహచరులు, మనసుకు ఓదార్పు ఇచ్చే స్నేహితులు. అవి మాట్లాడలేవు గానీ మన హృదయానికి అత్యంత దగ్గరగా ఉంటాయి. ఇవి మనకు నిజమైన, స్వార్థ రహిత ప్రేమను అందిస్తాయి. అలాంటి జీవుల పట్ల మన ప్రేమను వ్యక్తపరచేందుకు, వాటికి మంచి జీవితాన్ని ఇవ్వాల్సిన బాధ్యతను గుర్తుచేసేందుకు ఈ రోజు ఒక గొప్ప అవకాశంగా మారుతోంది. నగరాల్లో పెంపుడు జంతువుల పెంపకం ఒక ఫ్యాషన్‌గా మారుతోంది. కానీ పలు సందర్భాల్లో, బాధ్యతలేమి వల్ల, జంతువులను వీధుల్లో వదిలేయడం, గాలికొదిలేయడం వంటిఘటనలు పెరుగుతున్నాయి. వీధుల్లో తిరిగే అనేక మూగ జీవులు ఆకలితో, వ్యాధు



లతో బాధపడుతూ, ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇది మన సమాజానికి కంటిపాపగా నిలవాల్సిన సత్యం. పెంపుడు జంతువుల దినోత్సవం అంటే వాటికి ట్రీట్ ఇవ్వడం, ఫోటోలు తీసి షేర్‌చేయడం మాత్రమేకాదు. వాటి ఆరోగ్యం, భద్రత, మానసిక శాంతిని కాపాడడం కూడా మన బాధ్యత. ప్రతి యజమాని ఈ విషయాలను అర్థం చేసుకొని, జంతువుల పట్ల బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది. పిల్లల్లో చిన్ననాటి నుంచే జంతువుల పట్ల దయా దాక్షిణ్యాలు కల్పించేందుకు పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి. కుటుంబాల స్థాయిలో జంతు సంరక్షణ పట్ల అవగాహన పెంపొందించాలి. ప్రభుత్వాలు ఈ దినాన్ని పురస్కరించుకొని అనాథ జంతువుల ఆశ్రయకేంద్రాలకు నిధులు, పశు వైద్యం కోసం అవసరమైన సదుపాయాలు కల్పించాలి. పెంపుడు జంతువుల కొనుగోలుకన్నా, ఆశ్రయ కేంద్రాల్లోఉన్న జంతువులను దత్తత తీసుకోవడంద్వారా ఒక జీవితం కాపాడవచ్చు. కాలానుగుణంగా జంతువులకు వైద్య పరీక్షలు, టీకాలు, చికిత్సలు అందించాలి. పెంపుడు జంతువుల బాధ్యతలపై వర్క్‌షాపులు, అవగాహన కార్యక్రమాలు జరపాలి. జంతు హింసకు పాల్పడిన వారికి శిక్షలు తప్పనిసరిగా ఉండాలి. జాతీయ పెంపుడు జంతువుల దినోత్సవం మన ప్రేమను వ్యక్తపరచే ఒకరోజు మాత్రమే కాదు. మన బాధ్యతలను గుర్తుచేసే పిలుపు కూడా. మూగ జీవుల పట్ల మన ప్రేమ నిజంగా పరిపూర్ణం కావాలంటే, దానికి బాధ్యత అనే పునాదిని కలిపిచూడాలి. ఒక మూగ జీవికి మనం చూపే శ్రద్ధ, ప్రేమ, సంరక్షణ - ఇవే నిజమైన మానవత్వానికి నిదర్శనం. ఈ దినోత్సవం ద్వారా ఒక్కొక్కరికీ మానవతా స్పర్శగల హృదయం కల గాలి. ప్రేమతో పాటు బాధ్యతను చాటే ఉదాత్త జీవన దృక్కోణం కలగాలి. ●



# ప్రజావాక్కు

## పెరుగుతున్న సాంకేతికత

ఏప్రిల్ 6 శ్రీరామనవమి శుభదినాన భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన రామేశ్వరంసముద్రం మీద నిర్మించిన పాంబన్ నిలువు లిఫ్ట్ రైల్వే సముద్ర వంతెన ఓ ఇంజినీరింగ్ మార్వెల్‌గా చెప్పవచ్చు. గుజరాత్‌లోని సోమనాథ్ దేవాలయంలోని శివలింగం గాలిలో తేలి ఉంటుందట. మన దేశంలో ఇటువంటి అపురూపమయిన శిల్పాలు, కళాఖండాలు పురాతన కాలం నుండి దేశం నలుమూలలా కానవస్తాయి. అధర్వణ వేదంలో పేర్కొన్న అస్త్రశస్త్రాలు ఈనాడు అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా లేవనేది నిర్వివాదాంశం. ఆనాడే మనసాంకేతిక నిపుణతను తేటతెల్లం చేసాయి. హైద్రాబాద్‌లోని చార్మినార్, కొవ్వూరు రాజమండ్రి రైల్వే స్టేషన్ల మధ్య గోదావరి నది మీద 1897 లో బ్రిటిష్ వారు నిర్మించిన హావలాక్ బ్రిడ్జి కూడాఆనాటి సాంకేతికకు నైపుణ్యానికి చిహ్నాలు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## పౌర సేవ ప్రతి పౌరుడి బాధ్యత

పౌర సేవ అనేది ఒక సమాజంలోని వ్యక్తులు పాటించాల్సిన నైతిక సామాజిక బాధ్యతల సమాహారం. ఇది వ్యక్తిగత స్థాయిలో మాత్రమేకాకుండా, సమాజం మొత్తం సుభిక్షంగా, శుభ్రంగా, శాంతియుతంగా ఉండేలా చేసే అత్యవసరమైన ప్రవర్తన. కానీ, దురదృష్టవశాత్తు, మన దేశంలో పౌరసేవ పెద్దగా ప్రోత్సహించబడలేదు. ఫలితంగా, వీధుల్లో చెత్తవేయడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, ప్రజాఆస్తులను ధ్వంసం చేయడం, ఇతరులను గౌరవించకుండా ప్రవర్తించడం వంటి సమస్యలు విస్తృతంగా కనిపిస్తాయి. మార్పుకు ప్రయత్నించాలి.

-సింగు.లక్ష్మీనారాయణ, కరీంనగర్

## ట్రాఫిక్‌కు అంతరాయం

గ్రామాలలో రోడ్లు ఇరుకుగా ఉంటున్నాయి. ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్ ఇంటి యజమానులు రోడ్లపై నెలల కొద్ది ఉంచడం వలన స్కూటర్లు, ఆటోలు, జీపులు, కార్లు, ట్రాక్టర్‌లు రావడానికి పోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉంటున్నాయి. ఇంటి నిర్మాణం కోసం తెచ్చిన మెటీరియల్ రోడ్లపై ఉంచడం వలన ప్రయాణికులకు వాహనదారులకు గత సంవత్సర కాలం నుండి చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి.

- రాపాక రవీందర్, జనగాం

## ఆరోగ్యమే మహాభాగ్యం

ప్రపంచంలో ఊబకాయంతో బాధపడుతున్న వాళ్లు కోకొల్లలు. మనదేశంలో కూడా తక్కువేమికాదు. ఈ ఒబెసిటికి ప్రధాన కారణం వ్యాయామలేమి. జంక్‌ఫుడ్ ఎక్కువ తీసుకోవడం అని నిపుణులు చెబుతుంటారు. మంచి ఆరోగ్యం పొందాలంటే చిరుతిళ్లు నిద్ర ముఖ్యంగా మానసిక ప్రశాంతత ఎంతో అవసరం. రోజుకు కనీసం పది నిమిషాలపాటు ధ్యానం చేయాలి. కష్టాలు కలకాలం ఉండవని గ్రహించాలి. నీరు ఎక్కువగా తాగాలి. శారీరకంగా, మానసికంగా దృఢంగాఉండాలి. పొగతాగడం, మందు వగైరాలకువెంటనే స్వస్తిపలకాలి. భక్తి, భుక్తి మితంగా ఉండాలి. అప్పుడు వృత్తిలో కూడా ఎదగడానికి ఆస్కారం ఎంతో ఉంది.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

## పెన్షన్ ఫండ్ చెల్లించాలి

కోల్ ఇండియా, సింగరేణి బొగ్గు గని అధికారులకు కార్మికులకు కోల్‌మైన్స్ ప్రావిడెంట్‌ఫండ్ ద్వారా దాదాపు ఐదులక్షల మందికి పింఛన్ చెల్లిస్తున్నారు. అధికారులు, కార్మికుల వద్ద బేసిక్ నుంచి ఏడు శాతం వసూలు చేసి యాజమాన్యాలు ఏడుశాతం కలిపి పెన్షన్‌ఫండ్‌కు జమచేస్తున్నారు. పదవి విరమణ తర్వాత వారి బేసిక్, మారేడు కరువు భత్యంపై ఇరవై శాతం పెన్షన్ చెల్లిస్తున్నారు. నవంబర్ 2024సంవత్సరంవరకు రూ.3389.53 కోట్లు పెన్షన్ ఫండ్‌కు వచ్చాయి. కానీ పెన్షన్ చెల్లింపులు 3705.76 కోట్లు చెల్లింపులు జరిగాయి. పెన్షన్ ఫండ్‌కు వచ్చిన మొత్తంకంటే 316.23కోట్లు తక్కువ జమ కావడంతో చెల్లింపులమధ్య ఆంతర్యం పెరుగుతుంది. 2021సంవత్సరం నుంచి కోల్ ఇండియా, సింగరేణి సంస్థలు టన్ను బొగ్గు ఉత్పత్తికి రూ.10 పెన్షన్ ఫండ్‌కు జమ చేస్తున్నారు.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

## శ్రీలంక, భారత్ మధ్య సంబంధాలు


శ్రీలంక, భారత్‌మధ్య సంబంధాలు చరిత్రకమైనవి. సాంస్కృతికమైనవి. అది రామసేతు నుండి మొదలుపెట్టి శ్రీలంక తమిళుల వరకు ఉన్నవి. అయితే ఇక్కడ ప్రస్తావించాల్సింది శ్రీలంక తమిళుల గురించి వారు అక్కడ మైనారిటీలుగా బ్రతుకుతున్న వారే భారత్, శ్రీలంక మధ్య వారధులుగా ఉన్నారన్న విషయం మరిచిపోకూడదు. ఇకపోతే భారత్ శ్రీలంక మధ్య కచతీవు ద్వీపాలును ఒక స్నేహ బంధంగా మార్చి దాన్ని ఉభయ కుశలోపరిగా ఫిషింగ్‌హబ్‌గా ఎందుకు మార్చకూడదని ఆలోచించాలి.

- భారత అవినాష్, జనగామ

# ఇంకుడు గుంతలతో నీటి సమస్యలకు చెక్

**కోట దామోదర్**

నీరు లేకుండా ఏ జీవి కూడా బ్రతకజాలదు. మనం నీటిని పొదుపుగా ఉపయోగిస్తే, ప్రతి నీటి చుక్క మన భవిష్యత్తు తరాలను కాపాడుతుంది. మనం నీటిని వృధా చేస్తే, మన భవిష్యత్తు తరాలు అందుకు మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. పెరిగిపోతున్న నీటి ఎద్దడికి నిదర్శనం గత సంవత్సరం బెంగళూరులో జరిగిన తీవ్ర నీటి కొరత పరిస్థితులు. జనాభాకు తగినట్టు నీటి సరఫరా కొన్నేళ్ల క్రితం వరకు ప్రధాన నగరాల్లో నీటి కొరత అంత తీవ్రంగా ఉండేది కాదు. కానీ ఇప్పుడు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అత్యధికంగా భూగర్భజలాల వినియోగం, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ కారణంగా యధేచ్ఛగా అటవీ నిర్మూలన వంటి అంశాలతో నీటి సమస్య మరింత తీవ్రమవుతోంది. పర్యావరణ అసమతుల్యత కారణంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడడం, వర్షపు నీటిసంరక్షణ మెరుగైన సరస్సునిర్వహణ లేకపోవడంవల్ల నీటి సమస్య గణనీయంగా పెరిగింది. నీటి సమస్యను అధిగమించాలంటే ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై సుజల దీప్తికి బాటలు వేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. బాల్యం నుంచే నీటి పొదుపు జీవన శైలిలో ఒక భాగంగా మార్చాల్సి ఉంది. బెంగళూరు నీటి సంక్షోభాన్ని గట్టెక్కించేందుకు 'రెయిన్ రీచ్' కార్యక్రమం ద్వారా పర్యావరణవేత్త చేపట్టిన చొరవ ప్రతి ఒక్కరిని ఆలోచింపజేస్తుంది. చాలా నగరాలలో ఏటా కురిసే వర్షపాతంలో దాదాపు 90 శాతం వృధా అవుతుంది. నగరాలలో సరస్సులు కనుమరుగవడం, వర్షపు నీరు భూమిలోకి ఇంకకుండా రోడ్లనిర్మాణం చేపట్టడంతో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. నగరాలలో కురిసే వర్షపునీరు డ్రైనేజీ గుండా నేరుగా నదుల్లోకి చేరడం వల్ల భూగర్భజలాల పునరుద్ధరణకు అవకాశం లేదు. నీటిని సంరక్షించడానికి మన జీవన శైలిలో మార్పులు అవసరమని భావించి, పిల్లలలో సరైన అవగాహన కల్పిస్తే తద్వారా నీటిని ఆదాచేయడం చిన్నప్పటి నుండే అలవాటుగా మారుతుందని పర్యావరణ వేత్త పాఠశాల విద్యార్థులకు నీటి సంరక్షణ గురించి అవగాహన కల్పించడానికి 'రెయిన్ రీచ్" కార్యక్రమాన్ని ప్రారంభించారు. బెంగళూరు నీటి సంక్షోభం ప్రతి ఒక్కరికి ఒక గుణపాఠం వంటిది. నీటి సమస్యను అధిగమించడానికి పొదుపు మంత్రాన్ని జపించాల్సిందేనని రెయిన్ రీచ్ కార్యక్రమం ద్వారా మున్సిపల్ పాఠశాలల్లో వర్షపు నీటిని సురక్షితమైన తాగునీటిగా మార్చడానికి వడపోత వ్యవస్థతోకూడిన వర్షపు నీటి సేకరణ వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇది కాకుండా, వర్షపాతాన్ని డేటాలాగ్‌ను ఎలా కొలవాలో పిల్లలకు శిక్షణ ఇవ్వడం, వర్షపు నీరు శుద్ధి చేసే ప్రక్రియను అర్థం చేసుకోవడానికి పిల్లలకు సహాయపడే 'రెయిన్ గేజ్' వాతావరణ స్టేషన్‌ను ఏర్పాటు చేసి తద్వారా పిల్లలకుపూర్తి



అవగాహన ఏర్పడేలా అనుభవం కలిగిన నిపుణులతో వారికి శిక్షణ ఇస్తారు. ప్రతి నెలా పిల్లలకు నీటి సంరక్షణ గురించి అవగాహన కల్పిస్తూ, నీటి దుర్వినియోగంతో భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో అర్థమయ్యేలా, వ్యవస్థలను ఎలా జాగ్రత్తగా చూసుకోవాలో నేర్పిస్తారు. ఈ కార్యక్రమం ఫలితంగా బెంగళూరులోని 40 పాఠశాలలు ఇప్పటివరకు 34 మిలియన్ లీటర్ల నీటిని ఆదా చేయడం గర్వించదగిన విషయమే. విద్యార్థుల ఈ కృషిని స్ఫూర్తిగా తీసుకుని దీనిని ప్రతి ఒక్కరూ అలవర్చుకుంటే నీటికి ఢోకా ఉండదు. రెయిన్ రీచ్ సిస్టమ్ మాత్రమే కాదు, మిలియన్ వెల్స్ ఫర్ అనే సంస్థ కూడా బెంగళూరులో నీటిసంక్షోభాన్ని పరిష్కరించే లక్ష్యంతో కీలకమైన చొరవను చేపట్టింది. బెంగళూరు నీటి సరఫరా మురుగు నీటి పారుదల బోర్డుకు మద్దతుగా ఉన్న ఈ ప్రాజెక్ట్, సాంప్రదాయ బావి మైనింగ్ పద్ధతులను ఉపయోగించి నగరం అంతటా పది లక్షల లోతు బావులు నిర్మించడానికి ప్రయత్నిస్తోంది. బావి నిర్మాణం పురాతన పద్ధతులను ఉపయోగించడం ద్వారా, భూగర్భజల వనరులను సమర్థవంతంగా ఉపయోగించడానికి ప్రయత్నిస్తుంది, 2025 నాటికి పూర్తి చేయడానికి షెడ్యూల్ చేయబడిన మిలియన్ వెల్స్ ఫర్ బెంగళూరు ప్రాజెక్ట్ బెంగళూరుకు నీటి భద్రతను నిర్ధారించే దిశగా ప్రయత్నిస్తోంది. బెంగళూరు మాదిరిగానే హైదరాబాద్ లో కూడా నీటిసంక్షోభం ఏర్పడే అవకాశం లేకపోలేదు. రోజు రోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రతతో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటడానికి ఎన్నో కారణాలున్నప్పటికీ, అధిక నీటి వినియోగంతో పాటు వర్షపు నీటిని ఒడిసి పట్టి భూమిలోకి ఇంకింపచేయడంలో నగరవాసులు విఫలం కావడం ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు. అయితే వర్షం నీటిని భూమిలోకి ఇంకింపచేయడంలో నగరవాసుల అలసత్వం ఒక కారణమైతే, ఈ అంశంపై ప్రభుత్వం తగిన ఆసక్తిని చూపకపోవడం మరో కారణం. ప్రతిచోటా సిసి రోడ్ల నిర్మాణం కారణంగా నగరంలో ఏటా కురిసే వర్షంనీరు భూమిలోకి ఇంకే అవకాశం చాలాతక్కువ. వర్షం నీరు భూమిలోకి ఇంకాలంటే అందుకు ఇంకుడుగుంత ద్వారానే సాధ్యం అని గ్రహించి మొదటిసారిగా ఇంకుడు గుంతల ఆలోచన ద్వారా జలయజ్ఞానికి శ్రీకారం చుట్టి వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపచేసిన వ్యక్తి బాకారం వద్ద గల పద్మశాలి కాలనీ వాస్తవ్యులు రాజాపేట ఆంజనేయులు. తొలి ప్రయత్నంలోనే ఆంజనేయులు శ్రమ ఫలించి భూగర్భ జల మట్టం పెరగడంతో కాలనీలోని మిగతా వారు కూడా ఆయన సారథ్యంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని ఉపశమనం పొందారు. భూగర్భ జలాలు పెరగడానికి, నీటి ఎద్దడి నివారణకు ఇంకుడుగుంత తప్పనిసరని నిరూపించారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన మాజీ అధికారిణి శాంతా షీలా నాయర్ వ్యూహాత్మక ప్రణాళిక, విధాన రూపకల్పన నైపుణ్యం వల్ల చెన్నై తీవ్ర నీటిసంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు దోహదపడింది. నాయర్ సూచనమేరకు చెన్నైలోని ప్రజలందరూ ఇంటి అవసరాల కోసం ప్రత్యేక ట్యాంకులుపైపులను ఏర్పాటు చేసుకొని వర్షపు నీటి సంరక్షణకు పూర్తి మద్దతు ఇచ్చారు. ఈ చొరవ నీటి సంక్షోభాన్ని తగ్గించడంలో సహాయపడటమే కాకుండా నగరంలో స్థిరమైన నీటి నిర్వహణ పద్ధతులకు ఒక ఉదాహరణగా నిలిచింది. ●

మనవి: ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## పేదలకు భూమి దక్కే వరకు పోరాటం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



అర్హులైన పేదలకు నివేశిత స్థలం దక్కే వరకు పోరాటం ఆగదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ స్పష్టం చేశారు. స్థానిక అగ్రహారం వద్ద గత ప్రభుత్వం పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ-భరోసా పత్రాలు ఇచ్చి భూమిలో రాళ్లు వేశారు తప్ప పొజిషన్ చూపలేదని, కొత్తగా వచ్చిన ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం శోచనీయమన్నారు. టిడ్కో గృహాలు అప్పగించక పోవడంతో పేదలు అద్దె ఇళ్లలో మగ్గిపోతున్నారని, ఇళ్ల స్థలాల పంపిణీని ప్రహసనంగా మార్చేయడం బాధాకరమన్నారు. యుద్ధ ప్రాతిపదికన టిడ్కో గృహాల నిర్మాణం పూర్తి చేయాలని, ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు చొప్పున నివేశిత స్థలాలు




ఇస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ సరళాదేవి నగర్, దత్తాత్రేయ కాలనీ, కార్మిక నగర్‌లో నివాసం వుంటున్న పేదలకు పట్టాలు మంజూరు చేసి మౌలిక వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో లబ్దిదారులతో పాటు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే జనార్దన్

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



ఐఎన్‌టిఎస్‌ఓ నందు జాతీయ స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ చైతన్య ప్రోగ్రాం, సిలబస్ కారణంగా విద్యార్థులు రాణించడం సంతోషాన్ని ఇస్తోందని, మరిన్ని విజయాలతో జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ తంబి, హర్ష, శేషయ్య, అపర్ణ, ఎజిఎం అనిల్, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, డీన్‌లు బాలసుబ్రహ్మణ్యం, శివ, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యలో సంస్కరణలు

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



జాతీయ స్థాయి విద్యాప్రమాణాలకు అనుగుణంగా ఇంటర్ బోర్డు స ంస ్కరణలు 2025-26 విద్యా సంవత్సరం నుండి అమలు కానున్నట్లు ఆర్ఐఓ సైమన్ విక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంస ్కరణలు, మార్పులు జూనియర్ ఇంటర్ జనరల్ గ్రూప్‌లకు మాత్రమే వర్తిస్తాయని, సీనియర్ ఇంటర్, ఒకేషనల్ కోర్సులకు పాత విధానం అమలవుతుందని తెలిపారు. ఎన్‌సిఇఆర్‌టి సిలబస్ అనుగుణంగా ప్రశ్నాపత్రాలు వుంటాయని తెలిపారు. ఇంటర్ విద్యలో సంస్కరణలపై కళాశాలల యాజమాన్యాలు, ప్రిని ్సపాల్స్, అధ్యాపకులు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఇంటర్ బోర్డు అనుమతి వున్న కోర్సు గ్రూప్ సబ్జెక్టులను సరిచూసుకుని ప్రవేశాల విషయంలో అప్రమత్తంగా వుండాలని సూచించినట్లు తెలిపారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలు, ప్రభాతవార్త**





గురువారం ఒంగోలు నగరంలో నిర్వహించిన పలు కార్యక్రమాలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొన్నారు. నగరంలోని 10వ డివిజన్ ఎన్.అగ్రహారం నందు పోలేరమ్మ తల్లి, అంకమ్మ తల్లి, పోతురాజుస్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో కార్యక్రమంలో పాల్గొన్నారు. నగరంలోని 60వ అడుగుల రోడ్డు గుప్తాస్ కాంప్లెక్స్ నందు యూనికేర్ హోమియోపతి హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు 5వ క్లస్టర్‌లోని 14,15వ డివిజన్‌లలోని కుటుంబ సాధికార సభ్యులతో ఏర్పాటు చేసిన సమీక్షాసమావేశంలో పాల్గొన్నారు.

## విద్యుత్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా సూపరింటెండెంట్

**నాగులుప్పలపాడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



సూపరింటెండెంట్ ఇంజనీరు కట్ట వెంకటేశ్వర్లు నాగులుప్పలపాడు మండలంలోని విద్యుత్ శాఖ కార్యాలయాన్ని గురువారం సందర్శించారు. స్థానికంగా ఉన్న అపరిష్కృత విద్యుత్ సమస్యలు, విద్యుత్ బకాయిలు మీద సమీక్ష చేయడం జరిగింది. ఇందులో భాగంగా విద్యుత్ శాఖ ఏపీసీపీడీసీఎల్ వారు ప్రకటించిన 50 శాతం తగ్గింపుతో కూడిన అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, ప్రధానమంత్రి ముఫ్టి బిజ్లి యోజన పథకం కింద ప్రకటించిన సోలార్ రూఫ్ టాప్ పథకం యొక్క ఉపయోగములు, రాబోవు వేసవిలో లోఓల్టేజి సమస్యలను అధిగమించుట కొరకు ఏర్పాటు చేయాలసిన అదనపు విద్యుత్ పరివర్తికముల ఏర్పాటు గురించి తగు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మరి ముఖ్యంగా విధి నిర్వహణలో భాగంగా ఎలక్ట్రికల్ ప్రమాదాల భారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీకాంత్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్, రూరల్ -2 సబ్ డివిజన్ ఒంగోలు, స్థానిక అసిస్టెంట్ ఇంజనీర్ చిందే రమేష్‌బాబు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## తెనాలి రవిబాబుకి జాతీయ సేవారత్న అవార్డు

**దర్శి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



డాక్టర్ తెనాలి రవిబాబుకి వారి సామాజిక నిస్వార్థ సేవ గుర్తించి సర్వజన మందిర్ ఎల్వీటీవీ 9 ఆధ్వర్యంలో జాతీయ సేవా రత్న అవార్డును బహుకరించి ఘనంగా సన్మానించిడం జరిగింది. మనం చేసిన సేవలు ప్రజలు సంస్థలు గుర్తించి నిస్వార్థ ప్రజా సేవలకు అంబేద్కర్ వారసులకు ఎలాంటి అవార్డులు బహుకరించడం మన బాధ్యతను పెంచడమేనని డాక్టర్ తెనాలి రవిబాబు ఈ సందర్భంగా అవార్డును బహుకరించిన సర్వజన మందిర్ అదేవిధంగా విజయవాడ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యామిత్ర వచ్చేస్తుంది..!

- పాఠ్యపుస్తకాల పంపిణీలో కొత్త విధానం

**ఒంగోలు, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. పాఠశాలలో సౌకర్యాల కల్పనతో పాటు మెరుగైన విద్య, పాఠ్యపుస్తకాలు, ఇతర సామాగ్రి అందించడంలో కొత్త విధానం తీసుకువచ్చి పారదర్శకంగా అడుగు వేస్తుంది. జూన్ 12న సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పేరిట కిట్లు అందించాలని నిర్ణయించింది. ఆ మేరకు జిల్లాలో ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యామిత్ర కిట్లో పాఠ్య, వ్రాత పుస్తకాలు, వర్క్ బుక్‌లు, నిఘంటువులు, ఏకరూపదుస్తులు, బ్యాగ్‌లు, బూట్లు, బెల్టులు ఉంటాయి. వీటికి సంబంధించి జిల్లా స్థాయిలో సమగ్ర శిక్ష ఏపీసీ అధ్యక్షుడిగా ఉంటారు. సీఎంఓ కన్వీనర్‌గాను, జీసీడీఓ, ఎంఐఎస్ కోఆర్డినేటర్, ఏఎస్‌పీఓలు సభ్యులుగా వ్యవహరిస్తారు. వీరంతా జిల్లా కేంద్రంలోనూ, మండల స్థాయి స్టాక్ పాయింట్లలోనూ గుర్తించి పర్యవేక్షణ దస్త్రాల నిర్వహణ చేయడంతో పాటు రోజువారి నివేదికలను ఉన్నతాధికారులకు పంపాల్సి ఉంటుంది.



**కమిటీల ఏర్పాటుః**

మండల స్థాయిలో కమిటీకి ఎంఈఓ-2 అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. ఎంఈఓ-1 మండల ఇంజనీరు, ఎంఐఎస్ సమన్వయకర్త లేదా డేటాఎంట్రీ ఆపరేటర్, సీఎంఆర్టీతో సహ మరో ముగ్గురు సభ్యులు ఉంటారు. కిట్లను మండల స్టాక్ పాయింట్‌కు చేర్చడం, సరిచూసి రసీదులు అందజేయడం, యాప్‌లో అప్‌లోడ్ చేయడం, పాఠశాల చేర్చడం, పర్యవేక్షణ, రోజువారి నివేదికలు, రికార్డుల నిర్వహణ బాధ్యతలు వీరు చేయాల్సి ఉంటుంది. పాఠశాల స్థాయిలో కమిటీలకు ప్రధానోపాధ్యాయుడు అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. సంబంధిత తరగతి ఉపాధ్యాయుడు గ్రామ, విద్యాసహాయకుడు, మహిళా పోలీసు, పేరెంట్స్ కమిటీ నుంచి ఇద్దరు ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. వీరు విద్యార్థులకు పంపిణీ చేస్తారు. విద్యార్థులకు కమిటీల ద్వారా సకాలంలో పాఠ్యపుస్తకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నారు. పాఠశాల తెరిచే నాటికి అన్ని రకాల పుస్తకాలు, సామాగ్రి అందచేయ దానికి కసరత్తు చేస్తున్నారు. జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 2484, ప్రాథమికోన్నత పాఠశాలలు 294, జిల్లా పరిషత్ పాఠశాలలు 357 ఉన్నాయి. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సుమారు 3.47లక్షల మంది ఉన్నారు. వీరందరికి పాఠ్యపుస్తకాలు, కిట్లు అందజేయడం జరుగుతుంది. ఈ విద్యాసంవత్సరం నుంచి లాంగ్వేజి తెలుగు, ఇంగ్లీషు, హిందీకలిపి ఒకే టెస్ట్‌బుక్‌గా ప్రచురించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం. పుస్తకాల బరువు ఎక్కువైన దృష్ట్యా బరువు తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి





- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

**ఒంగోలు, ప్రభాతవార్త**

క్షేత్రస్థాయిలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి ఆర్డీఓలు, తహశీల్దార్లు, మండల సర్వేయర్లతో సమావేశమై రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున, క్షేత్ర స్థాయిలో పరిష్కారం కోసం వచ్చిన రెవెన్యూ సమస్యల వివరాలను, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై గ్రామాల వారీగా మండల యాక్షన్ ప్లాన్‌ను రూపొందించాలని జిల్లా కలెక్టర్, తహశీల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో , పీజీఆర్ఎస్‌లో వచ్చిన రెవెన్యూ అంశాలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ సదస్సులు, పీజీఆర్ఎస్‌లో వచ్చిన వినతులపై సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో ఆ సమస్యను పరిశీలించి, పిటిషన్ దారులతో మర్యాద పూర్వకండా మాట్లాడి మీ సమస్యను పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించాలని తెలిపారు. వీలు కాదో సంబంధిత లబ్ధిదారునికి స్పష్టంగా తెలియచేయాలన్నారు. అంతే కాకుండా సమస్య పరిష్కారం సకాలంలో చూపాలని సూచించారు. రెగ్యులరైజేషన్ స్కీం 2025 ప్రక్రియపై తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఉన్న రెవెన్యూ సమస్యల వివరాలను సంబంధిత తహశీల్దార్ నుండి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి చిన్న ఓబులేషు, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లాలోని అన్ని మండలాల తహశీల్దార్లు, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## అరే ఓ కృష్ణ...!

- అదిరిందిగా.. ఇకపై పెట్రోల్ బంకు దగ్గర క్యూకట్టాల్సిన పనిలేదు

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఇప్పటి వరకు మనం మొబైల్ టిఫెన్ సెంటర్లు, మొబైల్ కూరగాయాల మార్కెట్లు చూశాం. ఇప్పుడు కదిలే పెట్రోల్ బంకు వచ్చేసింది. దీనిని చూసిన ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ ఐడియా ఏదో బాగుందే, ఇవే కనుక మనకు అందుబాటులోకి వస్తే ఇకపై పెట్రోల్ బంకుల దగ్గర క్యూ కట్టాల్సిన అవసరం ఉండదంటున్నారు. పెట్రోల్ బంకు అంటే మంచి సెంటర్ చూసి అక్కడ ఏదోక ప్రాంతంలో బంకు ఏర్పాటు చేస్తారు. వినియోగదారులంతా అక్కడికి వెళ్లి పెట్రోల్ కొట్టించుకుంటారు. ఇకపై ఇలా పెట్రోల్ బంకుల వద్దకు మనం వెళ్ళనక్కర్లేదనిపిస్తుంది. పెట్రోల్ బంకే మనల్ని వెతుక్కుంటూ వచ్చే రోజులు రాబోతున్నాయా అంటే అవుననే అనిపిస్తుంది. అవును ఇదిగో కదిలే పెట్రోల్‌బంకు వచ్చేసింది. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గ పరిధిలోని నరవాడకు చెందిన ఒక వ్యక్తి ఓ మినీ ట్యాంకర్‌ను కొనుగోలు చేసి అందులోనే పెట్రోలింగ్ పంపింగ్ రీడింగ్ యంత్రాలను అమర్చుకున్నారు. పరిశ్రమలు, వివిధ సంస్థల వద్దకు వాహనంతో వెళ్లి అవసరమైన పెట్రోల్, డీజిల్ సరఫరా చేస్తున్నారు. ఈ మినీ వ్యాన్ ట్యాంకర్ సామర్థ్యం 3వేల లీటర్లు. రిలయన్స్ సంస్థ కురిచేడు మండలం గంగదొనకొండ గ్రామ పరిధిలో బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేస్తుంది. ఇందుకు గాను పెద్ద సంఖ్యలో ఇక్కడ ప్రొక్లైన్‌లు, జేసీబీలు, లారీలు, ట్రక్కులతో పని చేస్తున్నారు. ఆయా వాహనాలకు అవసరమైన ఇంధనాన్ని కదిలే బంకు ద్వారా సరఫరా చేస్తున్నారు.

## ట్రైసైకిల్స్ తయారీ నిలుపుదలపై ఎండికి ఫిర్యాదు

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

ఒంగోలులో ట్రైసైకిల్స్ తయారీ నిలుపుదల చేయడంతో దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్నారని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్య క్షులు షేక్ కాలేషా గుంటూరులో విభిన్న ప్రతిభావంతుల, వయో వృద్ధుల సహాయ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌ను కలసి ఫిర్యాదు చేశారు. ట్రైసైకిల్స్ సకాలంలో పంపిణీ చేయాలని ఆదేశాలు ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని, తయారీ నిలిపివేయడంతో ఏడు జిల్లాల్లోని దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్నారు. టెండర్‌దారుకు, జిల్లా మేనేజర్‌కు మధ్య తలెత్తిన విభేదాలు కారణం అని భావిస్తున్నామని, ఎడి చొరవ తీసుకోకపోవడంపై సందేహాలు వున్నాయని, పూర్తిస్థాయి విచారణ జరిపించి దివ్యాంగులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నేటి నుండి శ్రీ హరిహర క్షేత్రం 19వ వార్షికోత్సవ వేడుకలు

- రెండు రోజులు జరగనున్న హోమాలు, శాంతి కల్యాణం, మహా అన్న సంతర్పణ
- మాజీమంత్రి శిద్దా రాఘవరావు ఆధ్వర్యంలో విశేష హోమాలు,పూజలు
- హాజరుకానున్న ప్రముఖులు


**ఒంగోలు, ప్రభాతవార్త**




నేటి నుండి రెండు రోజుల పాటు శ్రీ హరిహర క్షేత్రం 19 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు, ఆలయ ధర్మ కర్తలు ఒక ప్రకటనలో తెలియ చేశారు.శ్రీ హరిహర క్షేత్రం ప్రతిష్ఠించి 18 సంవత్సరాలు పూర్తి చేసుకొని పంతోమ్మిదవ వార్షికోత్సవంలోకి అడుగుపెట్టిన ఆధ్వర్యంలో ఏప్రిల్ 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 12 వ తేదీ వరకు శ్రీ హరిహర క్షేత్రం 19వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శిద్దా రాఘవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆలయాల ఆస్థాన పండితులు,రాష్ట్రంలో ప్రఖ్యాతి గాంచిన వేద పండితులు పాల్గొంటారని శిద్దా రాఘవరావు తెలిపారు.శ్రీ హరిహర క్షేత్రంలో రెండు రోజులపాటు జరిగే హోమాలు,విశేష పూజా కార్యక్రమాలు, అయ్యప్పస్వామి మహా పడి భజన,మహా పూర్ణాహుతి,నగరోత్సవం, శాంతి కల్యాణంలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపాకటాక్షాలు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించాలని శిద్దా రాఘవరావు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**టంగుటూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



టంగుటూరు మండలంలోని తూర్పు నాయుడుపాలెం గ్రామంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిడమానూరి సూర్యకల్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో

## పల్లెకు పోదాం కార్యక్రమం

- సర్వేరెడ్డిపాలెంలో ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్న కల్యాణ్‌చక్రవర్తి
- అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు

**ఒంగోలు, ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ ఏపీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి పల్లెకు పోదాం కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఒంగోలు మండలంలోని సర్వేరెడ్డిపాలెంలో పార్టీ కార్యకర్తలు, గ్రామ నాయకులతో కలిసి గురువారం పర్యటించారు. బీజేపీ కార్యకర్తలతో కలిసి సర్వేరెడ్డిపాలెంలోని ఆలయాలను, ప్రాథమిక పాఠశాలను సందర్శించారు కల్యాణ్ చక్రవర్తి. అక్కడి వారితో మాట్లాడారు. అనంతరం స్వచ్ఛభారత్‌లో భాగంగా ఆలయ ప్రాంగణం, రోడ్లు శుభ్రం చేశారు. అనంతరం చెరువును సందర్శించి పరిసరాలను శుభ్రం చేశారు. గ్రామంలో బీజేపీ కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించిన ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గ్రామ ప్రజలతో ముచ్చటించిన కల్యాణ్ చక్రవర్తి ప్రజలకు అందుతున్న వివిధ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పంచాయతీ కార్యాలయాలను సందర్శించి అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీజేపీ కార్యకర్తల ఇళ్లకు వెళ్లిన ఆయన వారితో మాట్లాడి అక్కడి పరిస్థితుల గురించి, గ్రామంలో ఉన్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. బూతు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి తదుపరి కార్యచరణ గురించి చర్చించారు. గురువారం సాయంత్రం రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన కల్యాణ్ చక్రవర్తి ప్రజలతో వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటికి పరిష్కారాలు చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్యాణ్ చక్రవర్తితో పాటు గ్రామనాయకులు పుచ్చకాయల సుబ్బారావు, మక్కెన శ్రీనివాసులు, మక్కెన వెంకట్రావు, పుచ్చకాయల శ్రీనివాసులు, ముప్పా సుధాకర్‌రావు, మందపల్లి వెంకటేశ్వర్లు, అప్పనబోయిన విష్ణుమూర్తి, దాదాపు 350 మంది కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అద్దంకి మార్కెట్ యార్డు వద్ద బైక్ - టిప్పర్ లారీ ప్రమాదం

### - ఇద్దరికి గాయాలు



**అద్దంకి ,ఏఫ్రిల్ 10,ప్రభాతవార్త**
అద్దంకి పట్టణంలోని మార్కెట్ యార్డు వద్ద బైక్ - టిప్పర్ లారీ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి గాయాలు అయ్యాయి. వివరాలు తెలియల్సి వుంది.

## విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమం



**అద్దంకి ,ఏఫ్రిల్ 10,ప్రభాతవార్త**
అద్దంకి పట్టణంలోని భవానీ సెంటర్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు నిబంధనలపై అద్దంకి సి.ఐ. సుబ్బరాజు విద్యార్థుల కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కార్మికులకు ఏడు వారాలు పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి



**అద్దంకి ,ఏఫ్రిల్ 10,ప్రభాతవార్త**
ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కార్మికులకు ఏడు వారాలు పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘ డిమాండ్ చేశారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం అద్దంకి మండల కమిటీ ఆధ్వర్యంలో అద్దంకి ఎంపిడిఒను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండల పరిధిలో గత ఆర్థిక సంవత్సరంలో ఆరువారాలు మరియు పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని అదే విధంగా ఉపాధి కూలీలకు అన్ని గ్రామాలలో పనులు కల్పించాలని, కూలీలకు పే స్లిప్పులు ఇవ్వాలని, సమ్మర్ అలవెన్సులు మరియు మంచినీరు, మజ్జిగ సరఫరా చేయాలని, సంవత్సరంలో 200 రోజులు పని దినాలు కల్పించాలి, రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అద్దంకి మండల అధ్యక్షులు కొమరగిరి హనుమంతరావు, ఎం. సుబ్బారావు, ఎం. శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటన



**బల్లికురవ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నేడు మండలంలో పర్యటించ నున్నారు. స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో రూ.1.20 కోట్లు నిర్మించే అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేయనున్నట్లు క్లస్టర్ ఇన్‌ఛార్జి గోవిందరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ కార్యకర్తలు, నేతలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం

**బల్లికురవ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
నేడు మండల పర్యటనలో భాగంగా కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో భూమి పూజ అనంతరం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొననున్నారని ఎంపీడీఓ కుసుమకుమారి తెలియజేశారు. అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



**మార్టూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన మార్టూరులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మార్టూరు మార్కెట్ యార్డులో సమావేశమైనటువంటి అంబేద్కర్ ఆశయ సాధక కమిటీ బాపట్ల పార్లమెంటు మాలల మహాకూటమి కార్యదర్శి పేయల యేసురత్నం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అతిథులుగా విచ్చేసినటు వంటి అంబేద్కర్ జ్ఞాన సొసైటీ అధ్యక్షులు చిన్న నాగేశ్వరరావు బాపట్ల జిల్లా మాలమహానాడు అధ్యక్షులు చిట్టిమాల కాంతారావు, నాయకులు హనుమంతరావు తదితరులు పాల్గొని ప్రతి ఒక్కరు వారి గ్రామాలలో పల్లెల్లోనూ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అభిమాన సంఘ నాయకులు బహుజన నాయకులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి వినతి



**మార్టూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని యద్దనపూడి మండలం లోని గ్రామ రెవెన్యూ సహాయకులసంఘం నాయకులు తహశీల్దార్‌ను కలిసి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వీఆర్ఏలు మాట్లాడుతూ తెలంగాణ మాదిరిగా పే స్కేల్ అమలు చేయాలని, నామినీ వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని, అర్హత ఉన్నవారికి ప్రమోషన్లు కల్పించాలని కోరారు.

## కోనంకిలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**మార్టూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**
మార్టూరు మండలం కోనంకిలో ఈనెల 14నుంచి జిల్లా స్థాయి టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు టీడీపీ నాయకుడు సురేష్ ఆధ్వర్యంలో జరుగనున్నాయి. గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.30,116, రెండో బహుమతిగా రూ.20,116లు, మూడో బహుమతిగా రూ.10,116 ఇవ్వనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు తమను సంప్రదించాలని కోరారు.

## నేడు ఈశాన్య రామాలయంలో సీతారాముల కళ్యాణం

**మార్టూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
మార్టూరు గ్రామంలోని ఈశాన్య రామాలయం నందు ఈనెల 11వ తేదీన ఉదయం 10గంటలకు అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున భక్తులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలియజేశారు.

## రైతు కుంటల ద్వారా నీటిని నిల్వ చేసుకోవచ్చు

### - ఐటిడిఏ స్పెషల్ ఆఫీసర్ కె.నాగేశ్వరరావు



**యర్రగొండపాలెం,ఏప్రిల్10,ప్రభాతవార్త**
యర్రగొండపాలెం మండలంలోని వెంకటాద్రి పాలెం గ్రామం,అంకమ్మ చెంచుగూడెంలో జరుగుతున్న రైతు కుంట(ఫారం పాండ్) ఉపాధి పనులను గురువారం ఐటిడిఏ స్పెషల్ ఆఫీసర్ కె.నాగేశ్వరరావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులో పూడిక తీత పనిని పరిశీలించడం జరిగిందని ఎండాకాలం వలన కూలీలందరు ఉదయాన్నే పనికి వచ్చి ఇచ్చిన కొలతల ప్రకారం పనిచేసి రోజువారి కూలి 307రూపాయలు పొందాలని ఆయన తెలిపారు.అలాగే చెంచు కుటుంబాల వారు ఈ ఆర్థిక సంవత్సరంలో 150 రోజులు పూర్తి చేయాలని,పనికి వచ్చేటప్పుడు త్రాగునీరు తప్పనిసరిగా వెంటతెచ్చుకోవాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ జూనియర్ అసిస్టెంట్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేసిన కిరణ్‌పై చర్యలు తీసుకోవాలి



**పెద్దారవీడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
ఐ టిడిపి కార్యకర్త చేబ్రోలు కిరణ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గురువారం పెద్దారవీడు పోలీస్ స్టేషన్‌లో వైసిపి నాయకులు ఫిర్యాదు చేశారు. వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భార్య భారతిపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటిడిపి కార్యకర్త చేబ్రోలు కిరణ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పెద్దారవీడు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై అనిల్ కుమార్‌ను కలిసి పెద్దారవీడు మండల వైఎస్సార్సీపీ నాయకులు కోరారు.

## రాయవరం స్కూల్‌లో అయోడిన్‌పై అవగాహన కార్యక్రమం



**మార్కాపురం రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
మండలంలోని రాయవరం గ్రామంలో గురువారం ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ సంస్థ నుండి అయోడిన్ మీద అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆశ వర్కర్, అంగన్‌వాడీ సిబ్బంది, వయోజన బాలబాలికలు, గర్భిణీస్త్రీలు, పాలు ఇచ్చే తల్లులకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా రాయవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిల్లలకు ఐజిడి సంస్థ నుంచి పిల్లలకు డిజిటల్ తరగతుల బోధన నిమిత్తము విలువైన స్మార్ట్ బోర్డును పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థుల సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐజిడి ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ కమిటీ జిల్లా కోఆర్డినేటర్ ఆర్ శ్రీనివాస్, క్షేత్ర స్థాయి సిబ్బంది టి రంగలక్ష్మి, ఎం సత్యనారాయణమ్మ, దివ్య, అరుణజ్యోతి, రేవతి, పాఠశాల హెడ్‌మాస్టర్ తోట రామకృష్ణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జార్జి ఫార్మసీ కళాశాలలో ఫార్మకోవిజిలెన్స్

### - ఫార్మసీ గ్రాడ్యుయేట్స్‌కు కెరీర్ ప్రోగ్రాం



**మార్కాపురం రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
డాక్టర్ శామ్యూల్ జార్జ్‌ఫార్మస్యూటికల్ సైన్సెస్ ఇనిస్టిట్యూట్‌లో జరుగుతున్న "ఫార్మకోవిజిలెన్స్-ఫార్మసీగ్రాడ్యుయేట్స్‌కు కెరీర్ మార్గం" అనే రెండు వారాల సర్టిఫికేట్ ప్రోగ్రామ్‌లో భాగంగా నాల్గవ రోజుకార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి వచ్చిన ప్రముఖులైన డాక్టర్ కె చంద్రకళ (హెచ్‌ఓడి,ఫార్మకాలజీవిభాగం),డాక్టర్ ఝాన్సీ విజయలు ముఖ్య వక్తలుగా హాజరై ప్రాముఖ్యత కలిగిన అంశాలపై ఉపన్యాసాలు ఇచ్చారు. ఫార్మకోవిజిలెన్స్ ప్రోగ్రాం ఆఫ్ ఇండియా (పివిపిఐ) అమలు విధానం, హీమవిజిలెన్స్, మరియు మటీరియో విజిలెన్స్ వంటి అంశాలపై విపులంగా చర్చ జరిగింది. అదేవిధంగా అడ్వర్స్ డ్రగ్ రియాక్షన్ (ఏడిఆర్) ఫారాలను ఎలాపూరించాలి, ఎలా అప్‌డేట్ చేయాలో పాఠ్యక్రమాన్ని పాటించే వర్క్‌షాప్ నిర్వహించబడింది. విద్యార్థులు ప్రాక్టికల్ నాలెడ్జ్ పొందారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజాజయరావు, డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ వై సునీత, డాక్టర్ అశోక్, ముజీబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఉరివేసుకుని వ్యక్తి మృతి





**రాచర్ల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
కుటుంబ కలహాలతో చెట్టుకు ఉరివేసుకుని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని చిన్నగానిపల్లి గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది. స్థానిక ఎస్సై పి కోటేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు చిన్నగానిపల్లి గ్రామానికి చెందిన గుడిమెట్ల ఖాశింవలి (38) అను వ్యక్తి చిన్నగానిపల్లి గ్రామంలో ఆటో నడుపుకుంటూ భార్య, పిల్లలతో జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో అతడు త్రాగుడుకు బానిసై గ్రామంలో గొడవలకు కారణం అవుతూ జులాయిగా తిరుగుతూ, కుటుంబంలో మనశ్శాంతి లేకుండా చేస్తున్నాడని, దీంతో కుటుంబంలో కలహాలు ప్రారంభమయ్యాయని, వీటిని భరించలేక తాము ఖాశింవలిని చాలాసార్లు మందలించామని, తాము అతనిని మందలిస్తున్నామనే కోపంతో ఉరివేసుకుని చనిపోయాడని అతని తల్లి గుడిమెట్ల ఓబులమ్మ ఫిర్యాదు చేసిందని ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## రంగస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా

### రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు



**రాచర్ల, ఏప్రిల్ 10 ,ప్రభాతవార్త**
శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 14వ తేదీ సోమవారం శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానం ప్రాంగాణంలో రాష్ట్రస్థాయి ఎడ్లప్రదర్శన పోటీలు నిర్వహించడం జరుగు తుందని కార్యనిర్వాహకులు తెలిపారు. ఈనెల 12వ తేదీ నుండి 15వ తేదీ వరకు శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న సంగతి పాఠకులకు విదితమే. ఈ సందర్భంగా 14వ తేదీ సోమవారం ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించి పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.1లక్ష, రెండవ బహుమతి రూ.70వేలు, మూడవ బహుమతి రూ.50వేలు, నాల్గవ బహుమతి రూ.30వేలు అందజేయడం జరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు ప్రవేశరుసుము చెల్లించి తమ పేర్లు నమోదు చేయించుకుని పోటీల్లో పాల్గొనాలని తెలిపారు.వివరాలకు సిద్దం పెద్ద నరసింహులు,ఒంటేరు మౌలాలి, వెంకటరామిరెడ్డిల (9505681744, 7997474026, 9912032442) చరవాణి నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

## పౌష్టికాహారం విధిగా తీసుకోవాలి



**యర్రగొండపాలెం,ఏప్రిల్10,ప్రభాతవార్త**
గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ఏ.పద్మజ అన్నారు.గురువారం యర్రగొండపాలెం పట్టణంలోని ఉట్లస్తంబాల వీదిలో గల అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ పక్షోత్సవాలను భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పిల్లల బరువులను ఎప్పటికప్పుడు కొలత వేస్తూ బరువు తగ్గకుండా మంచి పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు,బాలింతలు,చిన్నారుల తల్లిదండ్రులు అంగన్‌వాడీ కార్యకర్తలు రామసుబ్బమ్మ,పద్మ,షేక్.షంషాద్,రూత్‌మేరి,రామకూమారి, తిరుపాలమ్మ,శివపార్వతి, నసిమా,విజయలక్ష్మి,రేణుక,కోటేశ్వరి,బేబిరాణి,పాల్గొన్నారు.

## విత్తన దుకాణాలలో ఆకస్మిక తనిఖీ



**త్రిపురాంతకం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని త్రిపురాంతకంలో ఉన్న శ్రీ లక్ష్మి బాలాజీ సీడ్స్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణము నందు వ్యవసాయ శాఖ కమీషనర్ కార్యాలయం గుంటూరు నందు విధులు నిర్వహిస్తున్న సహాయ సంచాలకులు బాలభాస్కర్ మరియు వ్యవసాయ శాఖాధికారి జి.మోహన్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పలు కంపెనీల ప్రత్తి విత్తనాల (వేదసీడ్స్, అమర్ బయోటెక్ టెర్రా అగ్రిటెక్ ప్రైవట్ లిమిటెడ్, రాశి సీడ్స్ నూజివీడు సీడ్స్, శ్రీ సత్య అగ్రి బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్) నమూనాలను నాణ్యత ప్రమాణ పరీక్షలైనటువంటి హెర్బిసైడ్ టోలరెన్స్ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షల్లో అన్నీ నమూనాలు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఎవరైనా విత్తన డీలర్లు కల్తీ విత్తనములు అమ్మినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం మరియు లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీలలో టెక్నికల్ వ్యవసాయ అధికారి వి రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం ఒంగోలు మరియు త్రిపురాంతకం మండల వ్యవసాయ అధికారి కె నీరజ, తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల దుకాణాలలో విస్తృత తనిఖీలు



**మార్కాపురంరూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
మార్కాపురం మండలంలోని 5విత్తనాల దుకాణాలలో గురువారం రాష్ట్రస్థాయి తనిఖీ బృందం అనగా సహాయ వ్యవసాయ సంచాలకు లు డాక్టర్ బాలభాస్కర్, వ్యవసాయాధికారి జి మోహన్‌లు తనిఖీ నిమిత్తం రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం మూడు దుకాణాలలో 10 బీటి పత్తిరకాలలో ప్రభుత్వం నిషేధించబడిన హెర్బిసైడ్ ట్రేట్‌కి సంబంధించిన టెస్ట్‌ని నిర్వహించఆరు. ఈ పరీక్షలో నెగిటివ్ రిజల్ట్ రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు మార్కాపురం డి బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులకు అమ్మకాల సమయంలో రశీదులు ఇవ్వాలని, రిజిష్టర్‌లు ఎప్పటికప్పుడు రాయాలని, స్టాక్ వివరాలు మరియు ధరల వివరాలు కూడా అందుబాటులో ఉంచాలని డీలర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ వసంతోత్సవంలో

### పల్లకిని మోసిన వైసీపీ ఇన్‌ఛార్జీ దద్దాల



**హనుమంతునిపాడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
మండల పరిధిలోని వాలిచర్ల గ్రామంలో గురువారం నిర్వహించిన సీతారాముల కళ్యాణ వసంతోత్సవం పూజా కార్యక్రమంలో కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్థానిక నాయకులతో కలిసి స్వామివారి పల్లకిని మోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పితృవాక్య పరిపాలకులు అయిన ఆ సీతారాముల దీవెనలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులురెడ్డి, వాలిచర్ల గ్రామ పంచాయతీ నాయకులు గాండ్లపర్తి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, సర్పంచ్ మరియబాబు, మళ్ళల సుబ్బారెడ్డి, తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ గాలం నాగేశ్వరరావు, అనిల్, పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షులు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, దేవిరెడ్డి శంకర్‌రెడ్డి, రాయ వెంకటేశ్వరరెడ్డి, పెట్రోల్ బంకు నారాయణ, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, డి.ఆదిరెడ్డి, రాజు, దేవిరెడ్డి, వెంకట స్వామిరెడ్డి, ఇట్టెం కృష్ణ, పెరుగు మునలయ్య, గొబ్బిల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిలో పని చేసే వారికి రోజు కూలీ రూ.600 ఇవ్వాలి

### - బడుగు వెంకటేశ్వర్లు



**హనుమంతునిపాడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలకు రోజు కూలి రూ.600లు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హనుమంతునిపాడు మండలం కంచర్లవారిపల్లి గ్రామంలో ఉపాధి కూలీల సమస్యలపై పని ప్రదేశంకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్లో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానికి అంటుతున్నాయని, గ్యాస్, పెట్రోల్, వంట నూనెలు, పప్పు ధాన్యాలు, బియ్యం ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయని పని చేసే ఉపాధి కూలీలకు కూలి రేటు మాత్రం పెంచడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రస్తుత పరిస్థితుల్లో కనీసం రోజు కూలి రూ.600ఇస్తే తప్ప మూడు పూటలా కుటుంబం గడవలేని పరిస్థితి ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్‌లో రూ.2 లక్షల కోట్లు ఉపాధి హామీ చట్టానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. కొత్త జాబ్ కార్డులు మంజూరు పే స్లిప్పులు ఇవ్వాలని మేట్ల ద్వారా ఉపాధి కూలీలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వసతులు ఏర్పాటు చేయాలని మెట్ల వ్యవస్థను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి గురుస్వామి, అంబా బత్తిని వెంకట్రారావు, చిలుకల లక్ష్మయ్య, రాచూరి అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పలువురికి ఆర్థిక సహాయం అందజేసిన ఇన్‌ఛార్జీ దద్దాల



**హనుమంతునిపాడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
మండల పరిధిలోని లింగుంట్ల పంచాయతీకి చెందిన దుగ్గెం రూప అనారోగ్యం కారణంతో మరణించడంతో తల్లిదండ్రులను కోల్పోయి అనాధలైన చిన్న పిల్లఉ రిబ్కా, బాల రాజు కుటుంబాన్ని కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ బుధవారం మండల నాయకులతో కలిసి ఆమె కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా అదే గ్రామానికి చెందిన పావులూరి విలియం ఇటీవల అకాల మరణం చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ మద్ది నాగరత్నం తిరుపతయ్య, వైస్ ఎంపీపీ బెంజిమెన్, జిల్లా అధికార ప్రతినిధి ఆదినారాయణరెడ్డి, పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షులు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, లింగంగుంట్ల గ్రామ నాయకులు పావులూరి ఏలియా, పాస్టర్ మత్తయ్య, కేతిరెడ్డి బాల వెంకటరెడ్డి, కిషోర్, కోదమల జపన్య, ఉన్నం చెన్నయ్య, కలుకూరి చిన్న బాలగురవయ్య, గోదా చినన్న బాలుడు, దేవిరెడ్డి శంకర్‌రెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామిరెడ్డి, ఇట్టెం కృష్ణ, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, పెట్రోల్ బంకు నారాయణ, సర్పంచ్ మరియబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించాలి



**పొన్నలూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
మండలంలోని రెడ్డిపాలెం గ్రామంలో గురువారం అంగన్‌వాడీ కేంద్రంలో రెండో రోజు పోషణ పక్వాడ కార్యక్రమంపై పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమాదేవి మాట్లాడుతూ పోషకాహార లోపాన్ని ఎదుర్కోవటం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం లక్ష్యంగా దేశవ్యాప్తంగా పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. పోషణ్ అభియాన్ చొరవ కింద మహిళా, శిశువు అభివృద్ధికి నాలుగు కీలక అంశాలపై దృష్టి కేంద్రీకరించబడింది. జీవితంలోని కీలకమైన మొదటి 1000, కమ్యూనిటీ బెస్ట్ మేనేజ్‌మెంట్ ఆఫ్ అక్యూట్ మాల్ న్యూట్రిషన్(సీఎంఏఎం) విధానం ద్వారా పోషకాహార లోపాన్ని నిర్వహించడం ద్వారా పోషణ ట్రాకర్ యొక్క లబ్దిదారుల మాడ్యూల్‌ను ప్రాచుర్యం పొందటం కూడా దీని యొక్క లక్ష్యం. ఈ కాలంలో పిల్లల పెరుగుదల, అభివృద్ధికి చాలా కీలకం పోషణ పక్వాడ మెరుగుపరచటం లక్ష్యంగా పెట్టుకుంది తల్లి పోషకాహారం. ఇది ప్రత్యేకంగా తల్లి పాలు ఇవ్వడం, అనుబంధ దాన వంటి పద్దతులు కూడా ప్రోత్సహిస్తుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యూడబ్ల్యూలు రంగ లక్ష్మి, జీ.సత్యవతి, ఏడబ్ల్యూహెచ్‌లు అనిత, శివపార్వతి, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

### 5 సంవత్సరాలు వయస్సు నిండిన బాల,బాలికలను ప్రభుత్వ పాఠశాల్లో చేర్పించాలి



**యర్రగొండపాలెం,ఏప్రిల్10,ప్రభాతవార్త**
అంగన్వాడీ పిల్లలు అందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్పించాలిలని మండల విద్యాశాఖధికారి పి.ఆంజనేయులు అన్నారు.య ర్రగొండపాలెం పట్టణంలో సిఆర్‌యంటీలతో కలిసి యంఇఒలు గురువారం అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా యంఇవో పి.ఆంజనేయులు మాట్లాడుతూ మండంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలల్లో ఉన్న చిన్నారులు 5సంవత్సరాలు వయస్సు నిండిన వారిని సమీపంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆయన సూచించారు.ఇప్పటికే ప్రైవేట్ పాఠశాలల వారుకాంపైన్‌లు నిర్వహించి,తల్లిదండ్రులకు తమ పాఠశాలల్లో చేర్చుకొనుటకు ఏర్పాట్లు చేసుకుంటున్నారని,మనం కూడా ప్రభుత్వ పాఠశాలల అవశ్యకత ప్రబుత్వ పథకాలు,గ్రామానికి ప్రభుత్వ పాఠశాలలో లబించే సౌకర్యాలు చిన్నారుల తల్లిదండ్రులకు తెలియజేసి విద్యార్దుల నమోదులో ముందుకుసాగాలని ఆయన సూచించారు.గ్రామల్లో ఉన్న ఉపాధ్యాయులు ప్రతి అంగన్‌వాడీ కార్యకర్తలను కలుపుకోని సిఆర్‌యంటీలు అందరు కలిసి ఒకటీ గా ఏర్పాడి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే బాధ్యత మనఅందరిపై ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు , సిఆర్‌యంటిం కోటేశ్వరరావు,జివియల్ యస్.మూర్తి,యల్లయ్య,హనుమానాయక్,అంగన్‌వాడీ కార్యకర్తలు షేక్.షంషాద్, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలి : సిఐ రామకోటయ్య



**రాచర్ల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని గిద్దలూరు రూరల్ సిఐ రామకోటయ్య అన్నారు. గురువారం ఆయన రంగస్వామి దేవస్థానాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా కట్టుదిట్టంగా నిర్వహించాలని నిర్వాహకులకు తెలిపారు. ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు, ఏఎస్సై వై ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీ ప్రసన్నాంజనేయస్వామి 60వ వార్షికోత్సవ తిరునాళ్ల




**సంతనూతలపాడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం గుమ్మలంపాడు సమీపంలో గల నిధి వద్ద ఏర్పాటు చేసిన శ్రీ ప్రసన్నాంజనేయస్వామి 60వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈనెల 9న బుధవారం ఉదయం నుండి గురువారం ఉదయం వరకు ఈ వేడుకలు జరిగాయి. ఆలయ అర్చకులు అన్నా వజ్జల శ్రీనివాసమూర్తి, శాండిల్యశర్మ తదితర బృందం ఆధ్వర్యంలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు జరిగాయి. టీడీపీ, వైసీపీ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రసన్నాంజనేయస్వామి ఆలయానికి బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్, జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే, జిల్లా వైసీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జీ చుండూరి రవి తదితరులు విచ్చేయగా అర్చకులు శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో పూజలు చేసి విద్యుత్ ప్రభల వద్ద నిర్వహించిన డాన్స్‌లు పలువురిని ఆకట్టుకున్నవి. ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్ బాబు ఆధ్వర్యంలో సంతనూతలపాడు ఎస్సై వేజెండ్ల అజయ్‌బాబు పోలీసు సిబ్బంది బందోబస్తు చర్యలను పర్యవేక్షించారు. సంతనూతలపాడు ఎస్సై అజయ్‌బాబు ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అసాంఘిక డాన్సులు ప్రదర్శించకుండా ముందస్తుగా సీసీ కెమెరాలు, డ్రోన్‌లు ఏర్పాటు చేశారు. ప్రశాంతంగా ఈ తిరునాళ్ల జరిగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలనలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ముందంజలో ఉన్నట్లు సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో 25 కోట్ల రూపాయల వ్యయంతో కేంద్రాల్లో నేటి వరకు సీసీ రోడ్లు, తారు రోడ్డు తదితరవి ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పేర్కొన్నారు. రాబోయే నాలుగేళ్లలో నియోజకవర్గంలో మరింతగా అభివృద్ధిని చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతున్నట్లుబాపట్ల ఎంపీతెన్నేటి కృష్ణప్రసాద్ తనప్రసంగంలో పేర్కొన్నారు. ప్రసన్నాంజనేయస్వామి ఆలయానికి వెళ్లే రహదారికి రోడ్డు, భక్తులకు సత్రాలు, టాయిలెట్ తదితర సౌకర్యాలు కల్పించాలని టీడీపీ నేతలు బొడ్డపాటి వెంకటరమణారావు బొడ్డపాటి చంద్రశేఖర్‌రరావు లు ఈ సందర్భంగా కోరారు. ఇందుకు రాబోయే తిరునాళ్లలోపు వీటిని ఏర్పాటు చేస్తామని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ తమతమ ప్రసంగాల్లో హామీ ఇచ్చారు. టీడీపీ వైసీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభల వద్ద డాన్సులు యువకులను ఓరెత్తించాయి. ఎస్సై అజయ్‌బాబు అసాంఘిక డాన్స్‌లు కొనసాగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ఎన్నికల ముందు ప్రకటించిన అన్ని హామీలను, సంక్షేమ పథకాలను నెరవేర్చారని దర్శి ఎమ్మెల్యే జిల్లా వైసీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్పీచైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు వైసీపీ ఇన్‌ఛార్జీ చుండూరి రవి, సంతనూతలపాడు మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి తదితరులు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన హామీలను విస్మరించారని దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తన ప్రసంగంలో ఆరోపించారు. రాబోవు ఎన్నికల్లో రాష్ట్రంలో తప్పక వైసీపీ గెలుపొంది మరలా జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కానున్నట్లు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మొదట గుమ్మలంపాడు వైసీపీ అధ్యక్షులు, సొసైటీ మాజీ అధ్యక్షులు బి.శివరామయ్య, మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి ఆధ్వర్యంలో జడ్పీచైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు వైసీపీ ఇన్‌ఛార్జీ చుండూరి రవిబాబు తదితరులకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంల్లో సంతనూతలపాడు ఎంపీపీ బుడంగుంట విజయ, వైస్ ఎంపీపీలు తన్నీరు రాగమ్మ మోహన్‌రావు, మండవ సులోచన వెంకట నారాయణ, మాజీ సొసైటీ దుంపా యల్లమందరెడ్డి, చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్పీటీసీలు వేమా శ్రీనివాసరావు, దుంపా రమణమ్మ, సర్పంచ్‌లు షేక్ పాత్యా సాహెబ్, తలారి వెంకరావు, ఎంపీటీసీ నాగేశ్వరరావు, వైసీపీ నాయకులు బొడ్డపాటిశ్రీనివాసరావు, ఎం.సుబ్బారావు,మంగపాటి శ్రీను, బి.ఆంజనేయులు, బ్రహ్మయ్య,దుంపా యల్లమందరెడ్డి, మండవ వెంకటనారాయణ, దమ్మాల ఎనివాసరావు, తలారి కోటయ్య, కరుకు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు, మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి టి.నరసింహారావు, మాజీ సర్పంచ్‌లు నెప్పల కనకయ్య, సుబ్బారావు, నవ్వుల రాఘవరావు, టీడీపీ గ్రామ అధ్యక్షులు మొలకలపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు , టీడీపీ నాయకులు బి.వెంకటరామయ్య, బి.చంద్రశేఖర్, రమణారావు, శ్రీనివాసరావు, పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ ద్వారా గర్భవతులు, బాలింతలకు ఆరోగ్య సంరక్షణ



**సంతనూతలపాడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోషణ పక్వాడ ద్వారా గర్భవతులు, బాలింతలకు ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ కలుగునని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మీ, పార్వతి బాయ్‌లు తమ తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. సంతనూతలపాడు మండలం వేములపాడు సచివాలచంలో మూడో రోజు గురువారం జరుగుతున్న పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. బాలింతలు గర్భవతులు, చిన్నారులలో రక్తహీనత నివారణకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా తప్పక ఖర్చులతో అధిక పోషక విలువలు గల ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై ఈ సందర్భంగా కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈనెల 22వ తేదీ వరకు మండలంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా వాటి బలోపేతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేములపాడు సర్పంచ్ ఈ.విజయలక్ష్మీ, వేములపాడు వైద్య ఆరోగ్య శాఖ ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# 12న సామాజిక ప్రజావేదిక

**సంతనూతలపాడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఈనెల 12న శనివారం ఉదయం 10గంటలకు జాతీయ ఉపాధి హామీ పథకం పై సామాజిక ప్రజావేదిక కార్యక్రమం జరగనున్నట్లు సంతనూతలపాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు పేర్కొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ రంగాల్లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద చేసిన అభివృద్ధి పనులపై సోషల్ ఆడిట్ బృందం ఆయా గ్రామాల వారీగా తనిఖీలు చేసి గ్రామ సభలు నిర్వహించారు. ఇందులో భాగంగా మగినపూడిలో ఈ నెల 12వ తేదీ నాడు మండల స్థాయిలో సామాజిక ప్రజావేదిక కార్యక్రమం జరగనున్నట్లు ఎంపీడీఓ సురేష్‌బాబు వెల్లడించారు. ఈ సమావేశానికి జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది హాజరు కావాల్సిందిగా ఎంపీడీఓ సురేష్‌బాబు కోరారు.

## ఐటిడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్‌పై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వైఎస్సార్‌సీపీ లీగల్ టీం సభ్యులు



**హనుమంతునిపాడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భార్య భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఒంగోలు ఎన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో ఎస్సై పి.శివనాగరాజుని కలిసి వైఎస్సార్‌సీపీ లీగల్ టీం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు మండల ఎంపీపీ గాయం సావిత్రి, వైఎస్సార్‌సీపీ లీగల్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హోల్‌సేల్, రిటైల్ బెల్లం వ్యాపారస్తులతో ఎక్సైజ్ శాఖ ప్రత్యేక సమావేశం



**గిద్దలూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా గురువారం గిద్దలూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయంలో హోల్‌సేల్ మరియు రిటైల్ బెల్లం వ్యాపారస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హోల్‌సేల్ బెల్లం వ్యాపారస్తులు మార్టి నెయ్యెక్కు క్రయవిక్రయాలకు సంబంధించిన సమాచారాన్ని సమర్పించాలని ... అనంతరం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎం జయరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమైన నాటుసారా రహిత రాష్ట్రం దిశగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరు వారి సహాయ సహకారాలు అందించాలని కోరారు. అలాగే నాటుసారా తయారు చేసే వారికి బెల్లం సరఫరా చేసిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ పోలీసు స్టేషన్ సిబ్బంది, హోల్‌సేల్, రిటైల్ బెల్లం వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంగమ్మ తల్లి తిరునాళ్ల ప్రదేశాన్ని సందర్శించిన సీఐ షేక్ ఖాజావలి



**హనుమంతునిపాడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
మండల పరిధిలోని మంగమ్మపల్లి గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ మంగమ్మ తల్లి సమేత గరటయ్య స్వామి వార్ల తిరునాళ్ల మహోత్సవాలు ఈనెల 12 నుండి 14వ తేదీ వరకు జరగనుండగా గురువారం కనిగిరి సీఐ షేక్ ఖాజావలి అక్కడికి చేరుకుని తిరునాళ్ల ప్రదేశాన్ని సందర్శించి ఆ ప్రాంతంలో చేపట్టాల్సిన కమిటీ సభ్యులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంట ఎస్సై మాధవరావు, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కిరణ్‌పై ఫిర్యాదు



**త్రిపురాంతకం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భార్య వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటిడిపి కార్యకర్త చేబ్రోలు కిరణ్‌పై స్థానిక పోలీస్ స్టేషన్‌లో వైసిపి నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమం వైసిపి సీనియర్ నాయకులు ఆళ్ల ఆంజనేయరెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఆళ్ల కృష్ణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రంగబాబు, బిసి నాయకులు మురారి గాలెయ్య, మహిళా అధ్యక్షురాలు సరళ కుమారిల ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ముందుగా వైఎస్సార్ విగ్రహం వద్ద నుండి వైసిపి నాయకులు, కార్యకర్తలతో భారీగా స్థానిక పోలీస్ స్టేషన్ వరకు తరలివచ్చారు. అనంతరం ముఖ్య నాయకులు ఎస్సై శివబసవరాజుకు ఫిర్యాదు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి భార్య అయిన వైఎస్ భారతిపై చేబ్రోలు చేసిన వ్యాఖ్యలు క్షమించరానివని వారు అన్నారు. కావాలనే కొందరు వ్యక్తులు ఇలాంటి వ్యాఖ్యలు చేసే విధంగా వెనుక ఉండి ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. మహిళలపై ఇలాంటి వ్యాఖ్యలు చేసే ప్రతిఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో కూడి తీవ్ర ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శేషం రంగబాబు, మోహన్ దాస్, కోటి, దావీదు, గాలెయ్య, రాజారావు, బాలకోటిరెడ్డి, మరికొందరు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో ఐటిడిపి కార్యకర్తపై వైసిపి నాయకుల ఫిర్యాదు



**యర్రగొండపాలెం రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సతీమణి వైఎస్ భారతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటిడిపి కార్యకర్త చేబ్రోలు కిరణ్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని యర్రగొండపాలెం వైసిపి మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై చౌడయ్యకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైఎసార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలను కేసుల పేరుతో వేధిస్తున్నారని దీంతో తెలుగుదేశంపార్టీకి చెందిన సోషల్ మీడియా కార్యకర్తలు రెచ్చిపోతూ మంచి, మానవత్వం మరచి అనుచిత పోస్టులతో తెగబడుతున్నారని ఇది మంచిపద్ధతి కాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణబాయి, వైస్ ఎంపిపి మందుల ఆదిశేషయ్య, మెగుళ్ళపల్లి సర్పంచ్ కర్నాటి వెంకటేశ్వరరెడ్డి, వైసిపి ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు రాములు నాయక్, జెడ్పి కోఆప్షన్ సయ్యద్ సాబిర్ బాషా, జిల్లా నాయకులు కొప్పర్తి ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ లేని కార్యాలయం అంటే అందరికీ చులకనే..

### - ఆఖరుకు వానరులకు సైతం




**యర్రగొండపాలెం రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
అసలే తహశిల్దార్ లేని కార్యాలయం, తహశీల్దార్ లేకపోవడంతో జనానికి ఈ కార్యాలయంతో పెద్దగా పనిపడటం లేదు. దాంతో కార్యాలయం వెల వెలపోతూ కనిపిస్తూ ఉంటుంది. కార్యాలయ సిబ్బంది మాత్రమే హాజరవుతూ తమ విధులు నిర్వహిస్తూ పోతుంటారు. అయితే ఇక్కడి కోతులకు కార్యాలయ సిబ్బంది కూడా రావడం ఇష్టం లేదో ఏమో తెలియదు కానీ తహశిల్దార్ కార్యాలయం ఆవరణలోని వరండాల్లో కోతులు సిబ్బందికి చుక్కలు చూపిస్తున్నాయి. తాయ్ అని కేకలేసి రాయి విసిరితే చాలు ఎటువైపు నుంచి వచ్చి దాడి చేస్తాయోనని భయంతో ఉద్యోగులు, సిబ్బంది వణికిపోతున్నారు. కోతులతో ఎందుకొచ్చిన పీకులాట అంటూ తలుపులు భిగించుకొని పనులు చేసుకుంటున్నారు. కోతుల దెబ్బకు తలుపులు వేసుకుంటే జనం మాత్రం 11, 12గంటలయినా తలుపులు తెరవలేదంటూ సూటిపోటి మాటలు మాట్లాడుకోవం వింటున్నాం. లోపల ఉన్నారు అని తెలిస్తే తహశిల్దార్ లేని కార్యాలయంలో తలుపులు మూసుకుని చేసుకునేంత రాచకార్యక్రమాలు ఏంటో అంటూ ఎకశక్యంగా మాట్లాడుకోవడం జరుగుతుంది. అధికారులు, సిబ్బంది తహశీల్దార్‌లేని కార్యాలయమంటే అందరికీ చులకనేనంటూ పెదవి విరుస్తున్నారు. కార్యాలయ సిబ్బంది చేతికర్ర ఉంటేనే బయటకు రావాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఓ అధికారి కార్యాలయ పరిధిలో పనిచేసే తలారులతో కర్రలు చేతికిచ్చి కార్యాలయ ఆవరణలో కూర్చోపెట్టాల్సి రావడంతో తలారుల చేతులలోని కర్రలకు కోతులు భయపడటం దేవుడెరుగు, చిన్న చితక పనులకోసం వచ్చే సామాన్య ప్రజలు చేతులలో కర్రలతో తిరిగే తలారులను చూసి బయపడుతున్నట్లు తెలుస్తుంది.

**వేపచెట్ల చల్లని నీడలో యర్రగొండపాలెం తహశీల్దార్ కార్యాలయం :**
యర్రగొండపాలెం పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లోని తహశిల్దార్ కార్యాలయం ఆవరణ వేపచెట్లనీడలో చల్లగా ఉంటుంది. దాంతో వందలాది మంది జనం, సామాన్యులు వేపచెట్ల నీడలో సేదతీరేందుకు ఇక్కడికి వస్తుంటారు. ఇదే ఆవరణలో వాహనదారులు సైతం తమ వాహనాలను చెట్లనీడలో నిలుపుతుంటారు. ఇక్కడ చెట్లు ఉండటంతో జట్లుజట్లుగా కోతులు చెట్లనీడలో ఉండే జనం కోతుల దెబ్బతో బెంబేల్లెత్తుతున్నారు. పెద్దలు చెప్పినట్లు కోతుల వనంలో ఉంటేనే వానర చేష్టలకు అందం, ఆ కోతులు జనావాసాలలోకి వచ్చి చేసే పనులు, వికృత చేష్టలుగా మారుతుంటాయి. వనం వీడి జనంలోకి వచ్చిన కోతులతో ప్రజలు నానా ఇక్కట్లకు గురవుతుంటారు. తినే వస్తువులు కనిపిస్తే అంతే సంగతులు ముఖ్యంగా పిల్లలపై, మహిళలపై దాడులకు తెగబడుతుంటాయి. ఇప్పుడు కోతుల బెడద ప్రభుత్వ కార్యాలయాలకు చేరింది. పట్టణంలో కోతుల బెడద అంటే పట్టని అధికారులకు ఇప్పుడు కార్యాలయాలకు తాకడంతో విషయం తెలుస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# పొదిలిలో గాలివాన బీభత్సం

### - ఈదురుగాలులకు ఎగిరిపోయిన రేకులు - కూలిన విద్యుత్ స్తంభాలు, విరిగిన చెట్లు




**కొనకనమిట్ల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
పొదిలిలో ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. పలు ప్రాంతాల్లో చెట్లు కూలిపోయాయి. కరెంటు స్తంభాలు నెలకొరిగాయి. దుకాణాల రేకులు లేచిపోయాయి. రథంరోడ్డు, వాసవి కాంప్లెక్స్ వద్ద చెట్లు విరిగిపోయాయి. విద్యుత్ తీగలు తెగిపోయాయి. ఎన్ఎస్పీ పంప్ హౌస్, తహశీల్దార్ కార్యాలయంలో వేప చెట్టు విరిగి పడిపోయాయి.

**పెను ప్రమాదం తప్పింది :**
దర్శి రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్ వద్ద చిరువ్యాపారుల రేకులు ఎగిరి పోయాయి. దీంతో నష్టం వాటిల్లిందని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారులలో చెట్లు విరిగిపడడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గాలివానతో అధికారులు విద్యుత్‌ను నిలుపుదల చేశారు. కొన్ని గంటల పాటు పొదిలిలో అంధకారం నెలకొంది.

**బొప్పాయి తోటలకు తీవ్ర నష్టం :**
పొదిలి మండలంలోని కుంచేపల్లి చిదంబరంపల్లి తదితర గ్రామాల్లో ఈదురు గాలుల వర్షానికి బొప్పాఇయ పంట నేలకొరిగింది. 50 ఎకరాల పంట దెబ్బతింది. కాపు వచ్చిన బొప్పాయి పంట నేలకొరగడంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు వాపోయారు.

## కొనకనమిట్లలో వర్షం

**కొనకనమిట్ల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
మండలంలో పలు చోట్ల గురువారం మధ్యాహ్నం 3గంటల నుంచి 4.30గంటల వరకు ఒక మోస్తారు వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవటంతో భయాందోళనకు గురయ్యారు. మండల కేంద్రం కొనకనమిట్ల, కొత్తపల్లి, చింతగుంట్ల, నాగ రాజుకుంటతో పాటు పలు గ్రామాల్లో వర్షం కురిసింది. కళ్లాల్లో ఆరబెట్టిన మిరప కాయలు కొంత మేర తడిచి పోయాయి. ఈదురు గాలులు లేకపోవంతో నష్టం తగ్గిందని ప్రజలు చెబుతున్నారు. ఇటీవల వేసవి ఎండలకు తల్లడిల్లిన ప్రజానీకానికి ఈ వర్షం ఉపశమనం కలిగించింది.

## ఈ నెల 12 నుండి శ్రీరంగస్వామి బ్రహ్మోత్సవాలు : ఈవో నాగయ్య




**రాచర్ల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
ఈనెల 12వ తేదీ శనివారం నుండి 15వ తేదీ మంగళవారం వరకు శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి మల్లవరపు నాగయ్య గురువారం తెలిపారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు శ్రీకారం చుట్టామని ఆయన తెలిపారు. 12వ తేదీ శనివారం అంకురార్పణ, ధ్వజారోహణం, శేషవాహనం, హనుమంత వాహనం 13వ తేదీ ఆదివారం శ్రీ స్వామివారి కళ్యాణం, గరుడ వాహనం, గజవాహనం, 14వతేదీ సోమవారం శ్రీస్వామివారి తెప్పోత్సవం, దివ్యరథోత్సవం, 15వ తేదీ మంగళవారం ఉదయం 9గంటలకు చక్రస్నాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్వామివారి కళ్యాణ కార్యక్రమాలను అర్చకులు అన్నవరం పాండురంగాచార్యులు, అన్నవరం సత్యనారాయణ చార్యులు, అన్నవరం మోహనాచార్యులు, కూనపులి రమణయ్యలు నిర్వహిస్తారని, స్వామివారికి ముత్యాల తలంబ్రాలను దాతలు రాగిమాను ప్రతాప్ కుమార్ రంగలక్ష్మమ్మ దంపతులు మరియు అన్న రంగప్రసాద్‌లు సమర్పిస్తారని కళ్యాణ వ్యాఖ్యలుగా శ్రీదేవి హయగ్రీవచార్యులు పుట్టా మురళీకృష్ణలు వ్యవహరిస్తారని, అలంకారము యాజ్నీకులు శ్రీరంగం రామానుజాచార్యులు చేపడతారని ఆయన తెలిపారు. కళ్యాణంలో కూర్చుని వారు 13వ తేదీ ఆదివారం ఉదయం 9గంటలలోపు రూ.2500లు చెల్లించి కార్యనిర్వహణాధికారిచే రశీదు పొందాలని కళ్యాణంలో పాల్గొను స్త్రీ, పురుషులు సాంప్రదాయ దుస్తులు ధరించాలని తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా 12వ తేదీ సాయంత్రం 4గంటలకు యడవల్లి, గౌతవరం వారిచే కోలాట ప్రదర్శన, రాత్రి 9గంటలకు వెంకటేశ్వర నాట్యమండలం వారిచే సత్యహరిశ్చంద్ర పూర్తి నాట ప్రదర్శన, 13వ తేదీ ఆదివారం శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి జేపిచెరువు బృందం వారి ఆధ్వర్యంలో సాయంత్రం 3గంటలకు మరియు 6గంటలకు రాత్రి 7గంటలకు పాడుతా తీయగా మహాసంగ్రామం విన్నర్ వారిచే పాటకచేరి, రాత్రి 11గంటలకు వెంకటేశ్వర నాట్యమంలి వారిచే చింతామణి పూర్తి నాటకం, 14వ తేదీ సోమవారం ఉదయం 9గంటలకు కొత్తపల్లి, గౌతవరం వారిచే కోలాట కార్యక్రమాలు జరుగుతాయని, వీటితోపాటుగా గుండు పందెం, బండపందెం కూడా ఉంటుందని ఆయన తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలోని బ్రాహ్మణ, వైశ్య, విశ్వబ్రాహ్మణ, కాపుబలిజ, యాదవ, రెడ్డి, మేదరి సత్రాలలో వివిధ స్వచ్ఛంధ సంస్థల వారిచే అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల విజయవంతానికి అధికారులు, అనధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు భక్తులు, ప్రతిఒక్కరు తమకు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని భక్తులకు అవసరమైన వసతులు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా బ్రహ్మోత్సవాల విజయవంతానికి సహకరించాలి

### - విలేకరుల సమావేశంలో రూరల్ సిఐ రామకోటయ్య



**రాచర్ల, ఏప్రిల్ 10 ,ప్రభాతవార్త**
శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా బ్రహ్మోత్సవాల విజయవంతానికి ప్రతిఒక్కరు సహకారం అందించాలని గిద్దలూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె రామకోటయ్య అన్నారు. మండలంలోని జేపిచెరువు అటవీ ప్రాంతంలో వెలసియున్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానంలో ఈనెల 12, 13, 14వ తేదీలలో రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గురువారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించాలని, వివిధ శాఖల అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందని కాబట్టి అధికారులకు భక్తులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు రంగస్వామి దేవస్థానాన్ని సందర్శించి బ్రహ్మోత్సవాల నిర్వహణకు సంబంధించిన అంశాలపై చర్చించడం జరిగిందని ఆ విధంగా అధికారులు కూడా ఆ కార్యక్రమాల నిర్వహణకు ఎవరి వంతు వారి కృషి జరిగిందని ఆ విధంగా అధికారులు కూడా ఆ కార్యక్రమాల నిర్వహణకు ఎవరి వంతు వారి కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయం వెలుపట నాలుగు పార్కింగ్‌లు ఏర్పాటు చేశామని, టూవీలర్, త్రీ వీలర్, ఫోర్‌వీలర్ మరియు ఆర్టీసీ తదితర వాహనాలకు సంబంధించి కేటాయించిన స్థలంలోనే వారి వాహనాలను పార్కింగ్ చేయాలని ఆయన వాహనదారులకు తెలిపారు.

పార్కింగ్ స్థలం నుండి ఆలయం వరకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు
భక్తుల సౌకర్యార్థం వాహనాల పార్కింగ్ స్థలం దగ్గర నుండి స్వామివారి ఆలయం వరకు ఉచితంగా తీసుకువెళ్ళి దర్శనం అనంతరం తిరిగి తీసుకురావడానికి, లక్ష్మమ్మ వనం వద్ద ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశామని, భక్తులు వాటిని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. అతి ముఖ్యమైన 20లేదా 25వాహనాలకు మాత్రమే లోపలికి అనుమతి ఉంటుందని అన్ని వాహనాలకు అనుమతి ఇస్తే లోపలికి వెళ్ళి తిరిగి రావడానికి కష్టంగా ఉండడంతోపాటు భక్తులకు ఇబ్బందులు ఎదురవుతాయని దానిని దృష్టిలో ఉంచుకొని వాహనాలను లోపలికి అనుమతించకుండా పార్కింగ్ వద్ద నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. స్వామివారి కళ్యాణం సందర్భంగా భక్తుల తాకిడిని దృష్టిలో ఉంచుకొని బారికేడ్లు ఏర్పాటు చేశామని, భక్తులు వాటి బయట నుండి కళ్యాణం తిలకించి స్వామివారి ఆశీస్సులు అందుకోవాలని అన్నారు. తెప్పోత్సవ కార్యక్రమంలో తెప్పపైకి 20మందికి మాత్రమే అనుమతి ఉంటుందని గుండం వద్ద ప్రత్యేక కంచె ఏర్పాటుతోపాటు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్య అధికారులకు, ప్రతినిధులకు ఆలయం లోపల ప్రవేశానికి తాము ప్రత్యేక పాసులు అందివ్వడం జరుగుతుందని, పాసులు ఉన్నవారిని లోపలికి అనుమతిస్తారని, ఈ విషయాలపై కూడా ప్రజలు, భక్తులు గమనించాలని అన్నారు. దాదాపు 200మంది పోలీసులతో గట్టి భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని ప్రశాంతమైన దర్శనానికి బ్రహ్మోత్సవాల విజయవంతానికి ప్రతిఒక్కరు పోలీసులకు, సంబంధిత అధికారులకు సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు.

## ఆర్‌పిఎఫ్ హెడ్‌కానిస్టేబుల్ కెకెఎండి అల్తాఫ్ హుస్సేన్‌కు ఘన సన్మానం



**గిద్దలూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ నందు ఆర్‌పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కెకెఎండి అల్తాఫ్ హుస్సేన్ బదిలీపై గుంతకల్ డివిజన్‌కు వెళ్తున్న సందర్భంగా స్టేషన్ సూపరింటెండెంట్లు, రైల్వే ఉద్యోగులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది గురువారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే స్టేషన్‌నందు ఆర్‌పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్‌గా గిద్దలూరు రైల్వే స్టేషన్ నందు చేరినప్పటి నుండి నేటి వరకు సుమారు ఒకటిన్నర సంవత్సరం ఎనలేని సేవలందించారని, విధులను సక్రమంగా నిర్వహిస్తూ పేదవారికి సహాయం చేసే గుణం కలిగిన దాత అల్తాఫ్ హుస్సేన్ అని మంచి మనసున్న వ్యక్తి, సౌమ్యుడు అని కొనియాడారు. గిద్దలూరు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అభివృద్ధి కోసం ఆయన తనవంతు కృషి చేసిన గొప్ప వ్యక్తి అని తోటి సిబ్బందితో కలిసి మెలిసి పనిచేసేవాడని, అల్తాఫ్ హుస్సేన్ లాంటి మంచి వ్యక్తి బదిలీ కావడం చాలా బాధకరంగా ఉన్నా ఆయన గుంతకల్ డివిజన్‌లో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని దేవున్ని కోరుకుంటున్నామని వారు అన్నారు. గిద్దలూరు, నంద్యాల రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానం అనంతరం అల్తాఫ్ హుస్సేన్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్‌లోని అన్ని శాఖల ఉద్యోగస్తులు మరియు ఆర్‌పిఎఫ్ ఎస్సై పిచ్చిరెడ్డి, కానిస్టేబుల్ శేషయ్య, నాయబ్ రసూల్, ఎన్ఆర్‌కె రెడ్డి, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో చిన్నకంభంలో చలివేంద్రం ఏర్పాటు



**కంభం రూరల్, ఏప్రిల్ 10 ,ప్రభాతవార్త**
మండలంలోని చిన్నకంభం బస్టాండ్ సెంటర్‌లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక జనసేనా నాయకులు చలివేంద్రంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనసేనా జిల్లా కార్యదర్శి లంకా నరసింహారావు, చిన్నకంభం జనసేనా నాయకులు గ్రంధి శ్రీనివాసులు చలివేంద్రం ను ప్రారంభించి మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గ జనసేనా పార్టీ ఇన్చార్జి సాయిబాబు సూచన మేరకు వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని మండలంలోని చిన్న కంభం గ్రామ బస్టాండ్ సెంటర్‌లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చిన్నకంభం బస్టాండ్ సెంటర్ కూడలిలో కంభం వైపు, బేస్తవారిపేట వైపు, తురిమెళ్ళ వైపు వెళ్ళు ప్రజలకు సౌకర్యవంతంగా చలివేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేసిన జనసేనా నాయకులను ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన కంభం మండల అధ్యక్షులు తాడిశెట్టి ప్రసాదు, బేస్తవారిపేట మండల జనసేన అధ్యక్షులు మధు, బాలేశ్వరరావు, చిన్న కంభం గ్రామ నాయకులు శెట్లెం ఆంజనేయులు, తోట కోటేశ్, దేగల నవీన్, శెట్లెం చందు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల కోసం సీపీఐ ఆధ్వర్యంలో సామూహిక దీక్ష

**కనిగిరి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



పేదలకు ఇళ్ల స్థలాలు, నివాస హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ ఆధ్వర్యంలో గురువారం కనిగిరి ఆర్డీఓ కార్యాలయం ఎదుట సామూహిక దీక్ష నిర్వహించారు. కనిగిరి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ దీక్షకు సీపీఐ మండల కార్యదర్శి జీపీ రామారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్, రమేష్, మౌలాలి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే డిమాండ్‌తో పోరాడుతున్నాం, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలం ఇవ్వాలి. అలాగే ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. అన్యాక్రాంతమైన అసైన్‌మెంట్ భూములను స్వాధీనం చేసుకుని భూమిలేని పేదలకు మూడు ఎకరాల చొప్పున పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. టిడ్కో కింద కనిగిరిలో నిర్మితమైన 1286 గృహాలను తక్షణమే



లబ్ధిదారులకు అప్పగించాలని కోరారు. ఈదలవాగు ప్రాంతంలోని 40 కుటుంబాలకు, యలమందారెడ్డి కాలనీలో నివసిస్తున్న 150 కుటుంబాలకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ వెంచర్లకు ప్రభుత్వ అనుమతులను నిరాకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి పందిటి మోహన్, ఏఐఎస్ఎఫ్, రైతు సంఘ, ఎస్‌కేవై, ఏఐటీయుసీ, మహిళా సమాఖ్య నాయకులు సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ ఉద్యోగులకు పోస్టింగ్ ఆర్డర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర

## - గ్రామీణ బాలల అభివృద్ధిలో అంగన్‌వాడీల పాత్ర కీలకం

**కనిగిరి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



కనిగిరి నియోజకవర్గం లోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాలకు ఇటీవల నియమితులైన టీచర్లు, ఆయా పోస్టింగ్ ఆర్డర్ కాలపీలను గురువారం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధికారుల సమక్షంలో వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు గ్రామీణ బాలల శారీకక, మానసిక అభివృద్ధికి ఆధారభూతంగా నిలుస్తున్నాయి. చిన్నారులకు పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య పరిరక్షణ సేవలు అందించడంలో ఈ కేంద్రాల పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమాజంలో ముఖ్యమైన బాధ్యతను నిర్వహించనున్నారని పేర్కొన్న ఆయన మీ సేవల ద్వారా గ్రామీణ కుటుంబాల్లో మార్పు తీసుకురావాలని ఆశిస్తున్నాం. పిల్లల భవిష్యత్తు మలిచే ఈ సేవలో నిబద్ధతతో పని చేయాలని అని కొత్తగా నియమితులైన సిబ్బందిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# నేడు వైసీపీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

**కనిగిరి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిరావుపూలే 199వ జయంతి వేడుకలను శుక్రవారం కనిగిరిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కనిగిరి ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ వద్ద ఉన్న మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించనున్నట్లు పార్టీ కనిగిరి ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా జ్యోతిరావుపూలే సమాజంలో సామాజిక సమానత్వానికి నాంది పలికిన మహోన్నత వ్యక్తిత్వం అని తెలిపారు. ఆయన భావజాలాన్ని కొత్త తరాలకు పరిచయం చేయడం మన బాధ్యతగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కనిగిరిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై మహాత్ముని జయంతిని జయప్రదంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

# కనిగిరి వైద్యశాల అభివృద్ధికి ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణరెడ్డి వితరణ

**పామూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



కనిగిరి వైద్యశాల అభివృద్ధికి కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని, అందుకు తన వంతు విధిగా రూ.10వేలను అందించి వైద్యశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నట్లు పామూరు మండలానికి ఉపాధ్యాయుడు సిద్ధమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తూ అహర్నిశలు కృషి చేస్తున్న ఉగ్ర నరసింహారెడ్డి సేవలను కొనియాడారు. పామూరు అభివృద్ధికి రూ.5కోట్లు కేటాయించి సీసీ రోడ్లు కేటాయించడం జరిగింది. తన స్వగ్రామం అయిన ఇనిమెర్లకు అధిక మొత్తంలో నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు.

# ఘనంగా యాదాల సాయికిరణ్ జన్మదినోత్సవ వేడుకలు

**పామూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**





యువనేత, పామూరు మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ యాదాల జ్యూలయర్స్ అధినేత యాదాల సాయికిరణ్ జన్మదిన వేడుకలు గురువారం నాడు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. మీసాల రామయ్య ఆధ్వర్యంలో మద్దెల నవీన్, మద్దెల హరీష్ నేతృత్వంలో తెల్లవారుజాము నుండి పలు దేవాలయాల్లో యాదాల సాయికిరణ్ కుటుంబ సభ్యుల క్షేమాల గురించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అల్లూరి రాగమ్మ, కార్యదర్శి జీవీ అరవిందరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ గుర్రాల రత్నకుమార్, బిల్ కలెక్టర్ కృష్ణవేణిల ఆధ్వర్యంలో వంద మందికి అల్పాహార



విందును ఏర్పాటు చేశారు. అనంతరం మధ్యాహ్నం అనాధలకు భోజన సౌకర్యం కల్పించారు. సాయంత్రం నూనె ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చిల్డ్రన్స్ హోమ్స్ పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా పలు దేవాలయాల్లో వారి కుటుంబ సభ్యుల గురించి మీసాల రామయ్య ప్రత్యేక ప్రార్ధనలు, పూజలు నిర్వహించారు. నిరంతరం ప్రజాసేవ, పంచాయతీ వారి యోగక్షేమాలు గురించి పట్టించుకునే యాదాల సాయికిరణ్ సుఖసంతోషాలతో జీవించాలని పలువురు కోరుతున్నారు. పార్టీలకు అతీతంగా కులమతాలను వీడి ప్రతి ఒక్కరూ యాదాల సాయికిరణ్‌కు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మృతదేహానికి పోస్టుమార్టం

**దర్శి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

దర్శి మండలంలోని పెద్ద ఉయ్యాలవాడ గ్రామంలో గురువారం ఒక అనుమానస్పద మృతి కేసులో మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం చేయడం జరిగింది. ఇందులో ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్ నుండి టీ మా టీం డాక్టర్లు వచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జీ తహాశీల్దార్ దేవప్రసాద్, దర్శి ఎస్సై ఎం.మురళి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# వృద్ధాశ్రమంలో అన్నదానం

**దర్శి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



దర్శిలోని కురిచేడు రోడ్డులోగల శ్రీ షిర్డీ సాయిబాబా వృద్ధాశ్రమంలో గురువారం అన్నదాన కార్యక్రమం జరిగింది. పట్టణానికి చెందిన దాతలు, శివాలయం గుడి వాస్తవ్యులు నల్లబోలు చిన్న పుల్లయ్య, నల్లబోలు రాంబాబు, నల్లబోలు సుకన్య, మణికంఠ, వెంకట స్వప్నలు వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు.

# పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలకు కలెక్టర్‌కు ఆహ్వానం

**దర్శి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్‌తో కలిసి 16వ తేదీన కనిగిరి కాన్స్టిట్యూషన్ పీసీపల్లి మండలం లోని పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు జరుపుటకు గవర్నమెంట్ అధికారికంగా నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు అందరూ కలిసి కలెక్టర్‌ను ఆహ్వానించడం జరిగింది. ఇందులో ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపుతి వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు భాను ప్రకాష్, కార్పొరేషన్ చైర్మన్ రాకేష్ తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# వాణిజ్య విభాగంపై విద్యార్థులకు అవగాహన

**ఒంగోలు, ప్రభాతవార్త**



దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల ఒంగోలు వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు పరిశ్రమలపై ప్రత్యక్ష అవగాహన కల్పించేందుకు ఫీల్డ్ ట్రిప్ నిర్వహించింది. వాణిజ్య విభాగం విద్యార్థులు ప్రకాశం జిల్లా గుల్లపల్లి గ్రామంలోని "రెయిన్‌బో గ్రానైట్ వర్క్స్" అనే పరిశ్రమను సందర్శించారు. ఈ పరిశ్రమ సందర్శన ద్వారా విద్యార్థులు గ్రానైట్ ఉత్పత్తి ప్రక్రియ, నిర్వహణ పద్ధతులు, మానవ వనరుల వినియోగం, మార్కెటింగ్ విధానాలు మొదలైన అంశాలపై ప్రాముఖ్యమైన



అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగ ఇన్‌ఛార్జ్ పి. కుసుమ కుమారి, అధ్యాపకులు కె. రాణి, ఎం. పద్మ విద్యార్థులకు తోడుగా పాల్గొన్నారు. వారి నేతృత్వంలో ఈ పరిశ్రమ సందర్శన విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. కళ్యాణి మార్గదర్శకత్వంలో, విద్యార్థులకు పారిశ్రామిక రంగంలో సాధనకు అవసరమైన అనుభవాన్ని అందించడంలో ఓ కీలక దశగా నిలిచింది.

# రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో 16న కనిగిరిలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు

## - ముఖ్యఅతిథిగా హాజరుకానున్న రాష్ట్ర మంత్రి బాలవీరాంజనేయస్వామి, ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులు

**మార్కాపురం. ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం తుది శ్వాస వరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి రాజీలేని పోరాటాలను కొనసాగించి రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈనెల 16 వ తేదీ కనిగిరి పట్టణంలో నిర్వహించినట్లు ఆర్యవైశ్య అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండు రాకేష్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో పాల్గొనాలని కోరుతూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాలతో పాటు శాసనసభ్యులు, ఎంపీ, జిల్లా అధికారులను కలిసి స్వయంగా ఆహ్వానించినట్లు వారు తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఒక్కొక్క నెలలో ఒక్కొక్క జిల్లాలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగా మొదటగా ఆ మహనీయుడు జన్మించిన నాటి నెల్లూరు జిల్లా నేటి ప్రకాశం జిల్లాలో ఉన్న కనిగిరి ప్రాంతంలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని వారన్నారు. నాడు తమిళనాడు రాష్ట్రంలో భాగంగా ఉన్న తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని మద్రాస్ నగరంలో 56 రోజుల పాటు నిర్విరామంగా ఆమరణ దీక్ష ఫలితమే నాడు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించిందని వారు గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా జరుగుతున్న అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలకు జిల్లాలోని ఆర్యవైశ్యుల తో పాటు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు పార్టీలకు, వర్గాలకు రహితంగా పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దుండు రాకేష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణలు కోరారు.

# టంగుటూరులో ఆధార్ సేవలు ప్రారంభం

**టంగుటూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**





మండల కేంద్రమైన టంగుటూరులోని యూనియన్ బ్యాంకులో ఆధార్ సెంటర్ మరలా ప్రారంభించారు. పని వేళలో 10.30గంటల నుంచి సాయంత్రం 3.30గంటల వరకు ఉంటుందని, కొంత కాలంగా ఆధార్ సెంటర్లు లేక ప్రజలకు ఇబ్బంది కలగడంతో స్థానికులు ఎంపీడీఓ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి దేవసేన కుమారికి విన్నవించుకోవడంతో పై అధికారులకు తెలియజేసి టంగుటూరులోని యూనియన్ బ్యాంకులో ఆధార్ సెంట్రల్‌ను మరలా ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ గమనించి ఆధార్ సెంటర్‌ను ఉపయోగించుకోవాల్సిందిగా ఎంపీడీఓ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎండాకాలం నేపథ్యంలో చలివేంద్రం ప్రారంభం

**చీరాల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**





వేసవి కాలం ప్రారంభమై ఎండలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో పాదచారులు, పట్టణ ప్రజలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారుల దాహం తీర్చేందుకు అలాంటి వారి అవసరాలను గుర్తించి ప్రజల దాహార్తిని తీర్చేందుకు అక్కాయ్యపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో రామాపురం వెళ్లే దారిలో మన్నం ఫ్రైడ్ అపార్టుమెంట్ ఎదురుగా చలివేంద్రం ప్రారంభోత్సవం చేసిన చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య. ఈ సందర్భంగా శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ వేసవి కాలంలో గొంతు ఎండిపోతుంటుంది. అందుకే చుక్క నీటి కోసం అల్లాడిపోతుంటాం. ఇక రోడ్డుపైకి మండుటెండలో దాహార్తి తీరుస్తూ ఉంటుంది. అందుకని వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని సామాన్య ప్రజలకు, పాదచారులకు, అందరి దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొదటి రోజు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అక్కయ్యపాలెం పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ మౌలిక లక్షణాలను కాపాడుకుందాం

**చిన్నగంజాం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



చిన్నగంజాం అంబేద్కర్ సెంటర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతినేపథ్యంలో ఊరూరా జనవిజ్ఞానం చిన్నగంజాం మండలశాఖ ప్రజా సంఘాల ఐక్యవేదిక, ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో చిన్నగంజాం అంబేద్కర్ సెంటర్ వద్ద జరిగిన సమావేశానికి మార్కాపురం వెంకట రామారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చిన్నగంజాం మండల శాఖ ప్రారంభించడం జరిగింది. అనంతరం ఊరూరా జనవిజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ పీఠిక లక్ష్యాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించే పట్టారు. ప్రధానంగా పది ప్రధాన అంశములైన సర్వసత్తాక గణతంత్ర ప్రజాస్వామ్యం లౌకికవాదం, ప్రాథమిక హక్కులు బాధ్యతలు, ఆదేశిక సూత్రాలు సామాజిక న్యాయ శాస్త్రీయ ఆలోచన సంఘసంస్కరణ పెదరలిజం రాజ్యాంగ స్వతంత్ర సంస్థల పరిరక్షణ ప్రజల్లోకి విస్తృతంగా బలంగా తీసుకెళ్లడం నేటి కర్తవ్యం భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యాలను కాపాడుకుందాం అని కోట వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మరుప్రోలు రత్నారెడ్డి, కార్యదర్శి కుక్కల శ్రీరామచంద్రమూర్తి, కేంద్ర కమిటీ సభ్యులు దేవళ్ళ వెంకయ్య, మరుప్రోలు రత్నారెడ్డి, చిన్నగంజాం మండల కమిటీ సభ్యులు బెల్లంకొండ రమేష్‌బాబు, మువ్వల వెంకట సుబ్బారావు, కుక్కల కృష్ణారెడ్డి, మాచవరం నటరాజు, పిల్లి శ్రీనివాసరావు, వలివేటి శేఖర్, అట్ల అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్క్ శంకర్ పవనోవిచ్ ఆరోగ్యం మెరుగుపడాలని పూజలు

**చీరాల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఆరోగ్యం మెరుగుపడాలని జనసేన నాయకులు పూజలు చీరాల నియోకవర్గం కొత్తపేట గ్రామంలో వినాయకుని గుడి వద్ద ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ పవనవిచ్ ఇటీవల సింగపూర్లో అగ్ని ప్రమాదానికి గురైన విషయం విధితమే. బాబు త్వరగా కోలుకోవాలని ఆ దేవుని ఆశీస్సులు అతనిపై మెండుగా ఉండాలని కొత్తపేట జనసేన పార్టీ నాయకులు చుండూరు రామకృష్ణ, వ్రవుల వీరమ్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. శంకర్ పవనోవిచ్ ఆరోగ్యం మెరుగుపడాలని నూటొక్క కొబ్బరికాయలు కొట్టి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, రాధా రంగా మిత్ర మండలి బాపట్ల జిల్లా అధ్యక్షులు గోగుల్ కిరణ్‌బాబు, జనసేన పార్టీ పట్టణ నాయకులు అనుమకొండ కిషోర్, చుండూరు వెంకటస్వామి వ్రవుల వెంకటేశ్వర్లు, వీర మహిళలు నాగలక్ష్మీ, భాగ్యలక్ష్మీ, కే.శిరీష, అరుణ, చుండూరు వెంకటేశ్వరమ్మ, గులకారం లక్ష్మీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చైతన్య భారతి ప్రాంగణ నియమకాల్లో 14 మంది ఎంపిక

**చీరాల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



స్థానిక చైతన్య భారతి డిగ్రీ కళాశాల, చీరాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఈ సంవత్సరం ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలైన టీసీఎస్, విప్రో, ఇన్ఫోసిస్, ఎల్అంట్‌టీ డెలాయిట్ కంపెనీల ప్రాంగణ ఎంపికలు కాలేజి నందు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేయించి, తర్ఫీదు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. అందులో ఇన్ఫోసిస్, టీసీఎస్‌లో మొదటి విడతలో 14 మంది విద్యార్థులు ఎంపిక కాబడి కంపెనీల నుండి నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల యాజమాన్యం విద్యార్థులను సత్కరించింది. గత పది సంవత్సరాల నుండి డిగ్రీ విద్యార్థుల క్యాంపస్ ఎంపికలో చైతన్య భారతి ముందంజలో ఉందని, ఈ ఎంపికలకు కారణమైన అధ్యాపక బృందానికి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంవత్సరం వచ్చిన అవకాశాలలో వివిధ సాఫ్ట్‌వేర్ ప్రాంగణ నియామకాల్లో ఇప్పటి వరకు విడుదలైన ఎంపిక ఫలితాలలో మొత్తం 14 మంది విద్యార్థులు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని, ఇంకా 68 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు వెళ్లి వచ్చారు. వారికి ఫలితాలు రావాల్సి ఉందని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని అవకాశాలు ఉన్నాయని ఇంకా ఎక్కువ మంది విద్యార్థులు ఎంపిక అవుతారని కళాశాల ప్రిన్సిపాల్ సోమేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుండి తరగతులలో డిగ్రీ విద్యతో పాటు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా వివిధ పోటీ, సాఫ్ట్‌వేర్ వృత్తి విద్యాపరీక్షలకు శిక్షణ ఇవ్వడం వలన విద్యార్థులు సులభంగా ఎదుర్కొంటున్నారు అనడానికి ఈ విజయాలే నిదర్శనమని కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి ముంగర రాంబాబు తెలిపారు. రానున్న రోజులలో మా కళాశాల విద్యార్థులకు మరిన్ని అవకాశాలు ఉన్నాయని, జిల్లాలో డిగ్రీ విద్యతో ఈ సంవత్సరం ప్రప్రథమంగా 14 మంది ఎంపిక కావడం ఆనందదాయకం అని, డిగ్రీ పరీక్షల ఫలితాలలో మా కళాశాల విద్యార్థులకు యూనివర్సిటీ స్థాయిలో ర్యాంకులు సాధించడం అధ్యాపకుల కృషి ఎనలేనిదని కళాశాల యాజమాన్య సురేష్, ఉమ్రాన్ వారిని అభినందించారు. అలాగే మా కళాశాలపై నమ్మకంతో విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలకు పోలీసుల హెచ్చరిక

**చీరాల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

చీరాల ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో డీఎస్పీ మొహమ్మద్ మొయిన్ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ అయిన మైక్రో ఫైనాన్స్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మైక్రో ఫైనాన్స్ నుండి డబ్బులు తీసుకొని నగదు చెల్లింపులో కొంత మేర ఆలస్యం అయిన ఖాతాదారుల ఇళ్లకు వెళ్లి ఫైనాన్స్ తీసుకున్న ఖాతాదారులను బెదిరిస్తూ ఒత్తిడికి గురి చేస్తే ఫైనాన్స్ సిబ్బంది సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చట్ట పరిధిలోనే ఫైనాన్స్ డబ్బులు వసూళ్లు చేసుకోవా లని నిబంధనలు తప్పితే పోలీసుల చర్యలకు బాధ్యులు అవుతారని డీఎస్పీ హెచ్చరించారు. కార్యక్ర మంలో వన్‌టౌన్ రూరల్ సీఐలు సుబ్బారావు, శేషగిరిరావు, ఎస్సై రాజ్యలక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు.



# డేవిడ్ హెడ్లీని ఎందుకు అప్పగించలేదు?



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** భారత అభ్యర్థన నేపథ్యంలో ముంబయి పేలుళ్ల కేసు కుట్రదారుడు తహవ్వుర్ రాణాను అమెరికా అప్పగించింది. ఈ నేపథ్యంలో మరో కీలక సూత్రధారి డేవిడ్ హెడ్లీని ఎప్పుడు తీసుకొస్తారనే ప్రశ్న వినిపిస్తోంది. అయితే అతడిని భారత్‌కు తీసుకురావడం సాధ్యం కాదని తెలుస్తోంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ముంబయి దాడులకు ముందు ఆ కుట్రకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న డేవిడ్ కోల్మన్ హెడ్లీ ముంబయిలో రెక్కీ నిర్వహించాడు. అతడికి రాణా సహకరిం చినట్లు చెబుతున్నారు. అయితే ఇప్పుడు రాణాను అమెరికా ప్రభుత్వం భారత్‌కు అప్ప గించింది. కానీ హెడ్లీని అప్పగించేందుకు అమెరికా సుముఖంగా లేదని తెలుస్తోంది. అందుకు కొన్ని చట్ట, దౌత్య, వ్యూహాత్మక కారణాలు న్నాయని నిఘా వర్గాలు వెల్లడించాయి. తనను భారత్, పాక్, డెన్మార్క్‌కు అప్పగించ వద్దని 2010లో యుఎస్ అధికారులతో హెడ్లీ ఒక ఒప్పందం చేసుకున్నట్లు తెలిపాయి. ఇది చట్టపరమైన ఒప్పందమని, రాణా వంటి కుట్రదా రులకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినందుకు బదు లుగా అతడికి మరణ శిక్ష తప్పిందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ముంబయి దాడుల్లో ప్రమేయం, లష్కరే తొయిబా, పాకిస్థాన్ ఐఎస్ఐ సంబంధాల గురించి అతడు అంగీకరించిన నేపథ్యంలో అమెరికా దర్యాప్తుసంస్థలకు కీలకంగా మారాడు. ఇప్పుడు అతడిని అప్పగించడం వల్ల నిఘా కార్యాకలాపాలు, ప్రస్తుతం విచారణకు ఆటంకం ఏర్పడుతుందని అమెరికా భావిస్తున్నట్లు చెప్పాయి. యుఎస్ ఏజెన్సీలైన ఎఫ్‌బిఐ వంటి వాటితో అతడికి సంబంధాలు ఉన్నాయి. అతడు గతంలో వాటికి ఇన్‌ఫార్మర్‌గా పనిచేశాడని ఆ వర్గాలు వెల్లడించాయి. అలాగే ముంబయి దాడి గురించి ముందుగానే యుఎస్ నిఘా సంస్థ దృష్టికి వచ్చిందని, అయితే దానిని అరికట్టడానికి ముందస్తు చర్యలు తీసుకోలేదని కొన్ని లీకైన పత్రాలను బట్టి తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అతడిని అప్పగించడం వల్ల నిఘా సమాచార్ని సేకరించే విధానాలు, ఉగ్రవాది-ఇన్‌ఫార్మర్‌గా హెడ్లీ వ్యవహారం బయటపడవచ్చని పేర్కొన్నాయి. ముందస్తు ఒప్పందం ప్రకారం అతడికి మరణశిక్ష విధించకూడదు. అయితే అజ్మల్ కసబ్ వంటి ఉగ్రవాదుల విషయంలో కఠినవైఖరి అనుసరించిన భారత్ ఈ షరతును అంగీకరించలేదని నిఘా వర్గాలు తెలిపాయి. ఇవన్నీ హెడ్లీ అప్పగింతకు అడ్డంకిగా మారినట్లు తెలుస్తోంది. రాణా ట్రావెల్ ఏజెన్సీ నిర్వహిస్తున్న సమయంలో అతడికి హెడ్లీ పరిచమయ్యాడు. ముంబయి ఉగ్రదాడికిముందు రాణాతో పాకిస్థాన్- అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ హెడ్లీ టచ్‌లో ఉండేవాడని ఎన్ఐఎ తెలిపినట్లు ఇటీవల ఓ మీడియా కథనం వెల్లడించింది.

26/11 దాడికి ముందు ఎనిమిదిసార్లు హెడ్లీ భారత్‌కు వచ్చాడని.. ఆ సమయంలో 231 సార్లు రాణాతో సంప్రదింపులు జరిపాడని తెలిపింది. దాడులకు ముందు 2006, సెప్టెంబరు 14న హెడ్లీ తొలిసారి భారత్‌కు వచ్చి రెక్కీ నిర్వహించా డని..అప్పుడు 32 సార్లు రాణాతో మాడ్లాడినట్లు పేర్కొంది. హెడ్లీ భారత్‌కు వచ్చినప్పుడల్లా.. ఒకసారి 23 సార్లు, మరోసారి 40 సార్లు, ఇంకోసారి 66 సార్లు.. ఇలా చాలాసార్లు ఇలా చాలాసార్లు మాట్లాడినట్లు తెలిపింది. దాడులకు సంబంధించిన ప్రాంతాల ఎంపికలో హెడ్లీకి రాణా ఎలా సహరించాడో ఎన్ఐఎ పత్రాలు స్పష్టంగా వెల్లడిస్తున్నాయని పేర్కొంది.



# రెచ్చగొడితే మేము భయపడం..

## చైనా విదేశాంగ ప్రతినిధి

**బీజింగ్, ఏప్రిల్ 10:** చైనా దిగుమతులపై అమెరికా భారీగా సుంకాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ టారిఫ్‌లపై ఆ దేశ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ తీవ్రంగా స్పందించారు. తాము చైనీయులమని.. కవ్వింపు చర్యలకు భయపడమని పేర్కొంటూ ఒక పాత విడియోను ఆమె పంచుకున్నారు.

డ్రాగన్ దిగుమతులపై 125 శాతం సుంకం విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై నింగ్ ఎక్స్ వేదికగా ఒక పోస్టుచేశారు. 'మేము చైనీయులం. కవ్వింపు చర్యలకు భయపడం. టారిఫ్ విషయంలో వెనక్కి తగ్గం' అని పేర్కొన్నారు. దీనికి ఆమె 1953 నాటి విడియోను పంచుకున్నారు. నాడు యుద్ధం నేపథ్యంలో డ్రాగన్ నాయకుడు మావో జెడాంగ్ ప్రసంగించిన విడియోఅది. అందులో 'ఈ యుద్ధం ఎంతకాలం కొనసాగుతుందో మేము నిర్ణయించలేం.. అది వాళ్ల ఇష్టం. ఇది ఎంతకాలం సాగినా మేము వెనక్కి తగ్గం. పూర్తిగా విజయం సాధించే వరకు పోరాడతాం' అని జెడాంగ్ పేర్కొన్నారు. అమెరికా, చైనాల మధ్య వాణిజ్య యుద్ధం ముదురుతోంది. డ్రాగన్ దిగుమతులుపై ఉన్న 20 శాతం సుంకాలకు అదనంగా 34 శాతం విధిస్తున్నట్లు ఇటీవల ట్రంప్ ప్రకటించారు. దీనిపై డ్రాగన్ దీటుగా స్పందించింది. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది. బీజింగ్ చర్యపై ట్రంప్ భగ్గుమన్నారు.

చైనాకు డెడ్‌లైన్ పెట్టి.. నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి, లేదంటే 104 శాతం టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. ఈ బెదరింపుల నేపథ్యంలో అమెరికా ఉత్పత్తులపై 84 శాతం విధిస్తున్నట్లు బీజింగ్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో చైనాపై మరో 50 శాతం కలిపి మొత్తంగా 125 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇదిలా ఉండగా.. ఇటీవల పలు దేశాలపై విధించిన సుంకాలపై ట్రంప్ కాస్త వెనక్కి తగ్గారు. 90 రోజులపాటు ఆయా టారిఫ్‌లను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. అయితే, వాటిపై 10 శాతం సుంకాలు అమలులో ఉంటాయన్నారు.



# రూ.3880 కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన

**వారణాసి, ఏప్రిల్ 10:** ప్రధానిమోడీ తన సొంత నియోజకవర్గం వారణాసిని సందర్శించనున్నారు. ఈ పర్యటనలో ఆయన ఒక బహిరంగ సభలో కూడా ప్రసంగిస్తారు. రూ.3880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. వారణాసి డివిజనల్ కమిషనర్ కౌశల్‌రాజ్‌శర్మ వివరాలప్రకారం 130 తాగునీటిప్రాజెక్టులు, 100 నూతన అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథా టలయాలు. పిండ్రాలో ఒక పాలిటెక్నిక్ కళాశాల, ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలున్నాయి. ప్రధాని పోలీస్ లైన్స్‌లో ఒక ట్రాన్సిట్ హాస్టల్; రామ్‌నగర్‌లో పోలీస్ బ్యారక్‌లు, నాలుగు గ్రామీణ రహదారులను ప్రారంభిస్తారు. శాస్త్రి ఘాట్, సమ్మేఘాట్‌లను కూడామోడీ ప్రారంభిస్తారు. వారణాసి డెవలప్‌మెంట్ అథారిటీ చేపట్టిన వివిధప్రాజెక్టులను కూడా ప్రధానిమోడీ ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 11న ఉదయం 10 గంటలకు ప్రధానిమోడీ వారణాసి లాల్ బహదూర్‌శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగనున్నారు. 4వేల మందికిపైగా పోలీసులను మొహరించారు. మోడీ రాక సందర్భంగా జరిగే బహిరంగసభలో 50వేలమందికిపైగాప్రజలు పాల్గొంటారని అంచనా.

# సుంకాలపై 90 రోజులు బ్రేక్



**వాషింగ్టన్, ఏప్రిల్ 10:** ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలను వణికించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాస్త వెనక్కి తగ్గారు. చైనా మినహా అనేక దేశాలపై టారిఫ్‌ల అమలుకు 90 రోజుల విరామం ప్రకటించారు. సుంకాలపై ముందునుంచీ 'తగ్గేదేలే' అంటూ దూసుకెళ్లిన ట్రంప్.. ఇప్పుడు ఉన్నంటుండి వాటికి ఎందుకు నిలిపివేశారన్నది చర్చనీయాంశంగా మారింది. దీనికి కారణం 'బాండ్ మార్కెటే' అంటున్నారు విశ్లేషకులు..!

ఏప్రిల్ 2న భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై భారీ స్థాయిలో ప్రతీకార సుంకా

## ట్రంప్ నిర్ణయానికి కారణం ఏమిటి?

లతో ట్రంప్ విరుచుకుపడ్డారు. దీంతో ప్రపంచ మార్కెట్లన్నీ భారీ ఒడుదొడుకులను చవిచూశాయి. అయితే, ఈ టారిఫ్‌ల కారణంగా వాణిజ్య యద్ధ భయాలు నెలకొడంతో పాటు అంతర్జాతీయ మాంద్యం రావొచ్చని విశ్లేషకులు అంచనా వేశారు. ఇదే విషయాన్ని తోటి రిపబ్లికన్ నేతలు, బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ పదేపదే హెచ్చరించారు కూడా..! అయినా అధ్యక్షుడు టారిఫ్‌లను సమర్థించుకున్నారు. ఈ విషయంలో తన నిర్ణయం ఎప్పటికీ మారదు అని గట్టిగా చెప్పారు. ఆయనకు సర్దిచెప్పేందుకు చేసిన ప్రయత్నాలు కూడా విలఫలమయ్యాయి. అయితే, చివరి నిమిషంలో అనూహ్యంగా సుంకాలపై విరామం ప్రకటించడం గమనార్హాం.

**ఆ ఒక్క కారణం వల్లేనా..?**

ట్రంప్ నిర్ణయం వెనక 'బాండ్ మార్కెట్' ఒక్కటే కారణమని తెలుస్తోంది. ఈ మార్కెట్‌లో నెలకొన్న పరిణామాలతో యుఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్‌లో మొదలైన ఆందోళనలవల్లే అధ్యక్షుడు వెనక్కి తగ్గినట్లు కథనాలు వస్తు న్నాయి. అటు ట్రెజరీమార్కెట్‌లో వేగంగా జరుగు తున్న అమ్మకాల గురించి వైట్‌హౌస్ ఆర్థిక సలహాదారులు కూడా అధ్యక్షుడికి వివరించారట..! ఇదిలా ఉండగా టారిఫ్ విరామం ప్రకటించిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ బాండ్ మార్కెట్ గురించి ప్రస్తావించడం గమనార్హం. 'బాండ్ మార్కెట్ చాలా గమ్మత్తయినది. ప్రస్తుతం చాలా అద్భుతంగా ఉంది. దీని భవిష్యతు గురించి ప్రజలు ఇబ్బందిపడుతున్నారని అర్థమైంది. కొంతమంది కోపంగానూ ఉన్నారు' అని ట్రంప్ అన్నారు.

**ఏమిటీ బాండ్ మార్కెట్..**

కచ్చితమైన రాబడితోపాటు దీర్ఘకాలంలో నష్ట భయం తక్కువగా ఉండే పెట్టుబడి సాధనం బాండ్లు. వీటిని జారీ చేసే సంస్థలు మదుపర్ల దగ్గరి నుంచి నిధులు సమీకరించి ఒక నిర్దిష్టం కాలంలో ముందుగా నిర్ణయించిన వడ్డీరేటు ప్రకారం తిరిగి పెట్టుబడిని చెల్లిస్తాయి. బాండ్లు, స్టాక్స్ మధ్య ప్రధాన వ్యత్యాసం ఏంటంటే.. కంపెనీలో స్టాక్‌హోల్డర్లకు ఈక్విటీ వాటి ఉంటుంది. అదే బాండు హోల్డర్లకు కంపెనీలో క్రెడిటార్ వాటా దక్కుతుంది. చాలా దేశాల్లో ప్రభుత్వంతోపాటు పలు కార్పొరేట్ కంపెనీలు కూడా ఈ బాండ్లను జారీ చేస్తుంటాయి.

# విమానం లాండ్ అయిన వెంటనే గుండెపోటుతో పైలట్ మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** విమానయాన సంస్థ ఎయిరిండియాలో పనిచేస్తున్న 28 ఏళ్ల పైలట్ గుండెపోటుతో మృతిచెందాడు. విమానం ల్యాండ్‌చేసిన తర్వాత అస్వస్థతకుగురై ప్రాణాలు కోల్పోయారు. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పైలట్ ఆర్మాన్ బుధవారం శ్రీనగర్‌నుంచి ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో విమానాన్ని ల్యాండ్ చేసారు. ఆ తర్వాత డిస్పాచ్ ఆఫీసుకువెళ్లిన ఆయన అస్వస్థతకు గురై కుప్పకూలిపోయారు. తక్షణమే స్పందించిన తోటి సిబ్బంది ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. కానీ దారిలోనే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. అంతకుముందు విమానంలో కూడా వాంతులు చేసుకున్నారని సిబ్బంది తెలిపారు. విమానం ల్యాండ్ అయిన తర్వాత డిస్పాచ్ ఆఫీస్‌కు వెళ్లేముందు కాస్త నీరసంగా కనిపించారని ఆవెంటనే గుండెపోటుకు గురయ్యారని చెప్పారు. తమ కళ్లముందే సహోద్యోగికి ఇలా జరగడంతో వారు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయనకు ఇటీవలే వివాహం జరిగింది. ఘటనపై ఎయిరిండియా తీవ్ర విచారం వ్యక్తంచేసింది. అర్మాన్ ఆకస్మిక మృతికి తీవ్రంగా చింతిస్తున్నాం. ఆయన కుటుంబం గురించే మా ఆలోచన అంతా. ఈ క్లిష్టసమయంలో ఆకుటుంబానికి మా సహాయ సహకారాలు అందిస్తున్నాం. ప్రతి ఒక్కరూ గోప్యత పాటించాలని ఊహాగానాలు చేయొద్దని కోరుతున్నాం అని సంస్థ ప్రతినిధి అభ్యర్థించారు. ఈ ఘటన నేపథ్యంలో పైలట్ల పని గంటల గురించి మరోసారి చర్చ మొదలయింది.

# కాపురంలో చిచ్చురేపిన నీటి ఎద్దడి

## మధ్యప్రదేశ్‌లో ఘటన

**భోపాల్, ఏప్రిల్ 9:** గ్రామంలో ఏర్పడిన నీటి ఎద్దడి ఓ కుటుంబంలో చిచ్చురేపింది. మంచినీళ్లు లేని ఊళ్లో తాను ఉండలేనంటూ ఓ ఇల్లాలు తన భర్తను వదిలి పిల్లలతో పుట్టింటికి వెళ్లిపోయింది. మధ్యప్రదేశ్‌లోని దేవ్ర గ్రామంలో జరిగిన అ ఘటన మంగళవారం వెలుగు చూసింది. దేవ్ర గ్రామంలో నివసించే జితేంద్ర సోని రోజువారీ కూలీ చేసుకుని బతికే కార్మికుడు. జిల్లా ప్రధాన కార్యాలయానికి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవ్ర గ్రామంలో నీటి ఎద్దడి తీవ్రస్థాయిలో ఉంది. గ్రామంలో ఉన్న ఒకే ఒక్క బోరుబావి వద్ద బిందెడు నీళ్ల కోసం గ్రామస్థులు రోజంతా బారులు తీరి ఉండాల్సిందే. ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకును ప్రభుత్వం నిర్మించినా దానికి నీటి సరఫరా ఏర్పాట్లు లేవు.

గ్రామంలో నల్లా కనెక్షన్లు అసలే లేవు. నీటి సమస్యను భరించలేక తన భార్య పిల్లల్ని తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయిందని, పిల్లల చదువులు దెబ్బతింటాయని చెప్పినా భవిష్యత్తు లేని గ్రామంలో తన పిల్లలు ఏం బాగుపడతారని ఆమె నిలదీసిందని జితేంద్ర జిల్లా అధికారుల వద్ద వాపోయాడు. దీంతో స్పందించిన అధికారులు వెంటనే గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రజారోగ్య ఇంజనీరింగ్ (పీహెచ్ఇ) శాఖను ఆదేశించారు.

# వక్ఫ్‌చట్టంపై దాఖలయిన పిటిషన్లపై 16న విచారణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** పార్లమెంటు ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ బద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు ఈనెల 16న విచారణ జరపనుంది. ఈ పిటిషన్లను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా నేతృత్వంలోని జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌తో కూడిన ముగ్గురు సభ్యులు ధర్మాసనం విచారించనుంది. ఇంతకుముందు ఏప్రిల్ 15న సుప్రీం విచారణ జరపనున్నట్లు వార్తలు వచ్చాయి. కొత్త వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ జమియత్ ఉలమాయె హింద్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, ఇతర ముస్లిం పక్షాల తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి, న్యాయవాది నిజాం పాషా పిటిషన్లు దాఖలు చేశారు. మొత్తం 10 పటిషన్లు సుప్రీం కోర్టులో దాఖలు అయ్యాయి. వీటిని పరిశీలించిన సుప్రీం



కోర్టు బెంచ్, వాటి అత్యవసర విచారణకు అంగీకారం తెలిపింది. ఏప్రిల్ 15 విచారించనున్నట్లు తెలిపింది.

అయితే దీనిపై కేంద్రం మంగళవారం సుప్రీం కోర్టు, హైకోర్టుల్లో కేవియట్‌ను దాఖలు చేసింది. తమ అభిప్రాయం తెలుసుకోకుండా ఎలాంటి ఆదేశాలూ జారీ చేయొద్దంటూ ఈ పిటిషన్ వేసింది. అంతకుముందే కేవియట్‌పై విచారణ జరపాలంటూ విజ్ఞప్తి చేసింది. ఈ నేపథ్యంలోనే వక్ఫ్ వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లను ఏప్రిల్ 16న విచారణ చేపట్టనన్నట్లు సుప్రీం తెలిపింది. వక్ఫ్ చట్టం అమలు ఇటీవల పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఈనెల 8నుంచే అమల్లోకి తెచ్చింది కేంద్రం. ఈమేరకు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ చట్టం అమల్లోకి తీసుకొస్తున్నట్లు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇటీవల పార్లమెంట్‌లో పాస్ అయిన వక్ఫ్ బిల్లు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదముద్ర వేశారు. అనంతరం వక్ఫ్ (సవరణ)బిల్లు, చట్టంగా మారింది. ఇదిలా ఉండగా, విపక్ష ఇండియా కూటమి కొత్తవక్ఫ్ చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ చట్టాన్ని రాజ్యాంగ విరుద్ధం అని పేర్కొంటున్నాయి. బెంగాల్‌లో వక్ఫ్ సవరణ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తేల్చి చెప్పేశారు.

# పశుపతినాథ్ ఆలయం సందర్శించిన కేంద్ర మంత్రిచౌహాన్



**ఖాట్మండు, ఏప్రిల్ 10:** కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ నేపాల్‌లోని పశుపతినాథ్ ఆలయాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన పశుపతినాథ్‌ను దర్శించుకన్నారు. బిమ్స్‌టెక్ దేశాలకు చెందిన వ్యవసాయ శాఖ మంత్రులు ఖాట్మండులో సమావేశం అవుతున్నారు. ఆ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లిన ఆయన పశుపతినాథుడి దర్శనంచేసుకున్నారు. తన సోషల్‌మీడియా ఎక్స్ ఖాతాలో పశుపతినాథ్ ఆలయ సందర్శనకు చెందిన విడియోనుపోస్టు చేసాడు. ఆలయ ఆవరణలో రుద్రాక్ష, హార్ సింగార్‌మొక్కలను కేంద్ర మంత్రి నాటారు.

# రేప్‌కేస్ నిందితుడికి బెయిల్ ఇచ్చిన హైకోర్టు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** అలహాబాద్ హైకోర్టు ఓ రేప్ కేసులో నిందితుడికి బెయిల్ మంజూరీ చేసింది. అత్యాచారానికి గురైన మహిళే.. ఆ సమస్యకు కారణమైందని కోర్టు అభిప్రాయపడింది. ఆమె సమస్యకు ఆమే బాధ్యురాలు అని కోర్టు పేర్కొన్నది. జస్టిస్ సంజయ్ కుమార్ సింగ్ ఆ కేసులో తీర్పును వెలువరించారు. 2024 సెప్టెంబర్‌లో ఢిల్లీలోని హౌజ్ ఖాస్ బార్‌లో ఓ మహిళకు ఓ వ్యక్తి పరిచయం అయ్యాడు. అయితే ఆ వ్యక్తే తనను రేప్‌కు గురి చేసినట్లు ఆ మహిళ ఫిర్యాదు చేసింది. డిసెంబర్ 2024లో నిందితుడిని అరెస్టు చేశారు. ఆ కేసులో ఇవాళ అలహాబాద్ హైకోర్టు తీర్పుఇచ్చింది. ఒకవేళ బాధితురాలు చెప్పిన విషయాలన్నీ నిజమే అయినా.. ఆ సమస్యకు కారణం ఆమే అని కోర్టు చెప్పింది. సమస్యను ఆమే ఆహ్వానించిందని న్యాయమూర్తి తెలిపారు. బాధితురాలి హైమెన్ పొరకు డ్యామేజ్ అయినా.. అది లైంగిక దాడి వల్లే జరిగినట్లు డాక్టర్లు ధ్రువీకరించలేకపోయారు. ఆ మెడికల్ రిపోర్టును కోర్టు



పరిగణలోకి తీసుకున్నది. ముగ్గురు మహిళా మిత్రులతో కలిసి బార్‌కు వెళ్లిన యూనివర్సిటీ విద్యార్థిని అక్కడ ఫుల్‌గా తాగింది. మత్తులో ఉన్న ఆమెకు ఓవ్యక్తి ఆ పబ్‌లో పరిచయం అయ్యాడు. ఆ వ్యక్తే ఈ కేసులో నిందితుడు. తెల్లవారుజామున 3 గంటల వరకు బార్‌లో ఉన్న ఆ వ్యక్తి.. ఆమెను ఇంటికి తీసుకెళ్లాడు. రెస్ట్ తీసుకునేందుకు అతని ఇంటికి వెళ్లినట్లు ఆ మహిళ తన ఫిర్యాదులో తెలిపింది. అయితే ఆ వ్యక్తి తనను అసభ్యకరంగా టచ్ చేశాడని, తన ఇంటికి బదులుగా బంధువుల ఇంటికి తీసుకెళ్లి రేప్ చేసినట్లు ఆమె ఆరోపించింది. నోయిడా పోలీసులు ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసి నిందితుడిని అరెస్టు చేశారు. బెయిల్ పిటీషన్‌లో నిందితుడు ఆ రోజు జరిగిన సంఘటనలను వివరించారు. ఫుల్‌గా తాగిన ఆ మహిళకు సపోర్ట్ అవసరమైన నేపథ్యంలో ఆమెను ఇంటికి తీసుకెళ్లినట్లు అతను చెప్పాడు. బంధువుల ఇంటికి ఆమెను తీసుకెళ్లినట్లు చేసిన ఆరోపణలను అతను కొట్టివేశాడు. తానేమీ రేప్‌కు పాల్పడలేదని, కానీ ఇరువురం ఇష్టపూర్వకంగా శృంగారంలో పాల్గొన్నట్లు చెప్పాడు. కోర్టు ఈ కేసులో తీర్పునిస్తూ.. బాధితురాలు ఓ పీజీ విద్యార్థి అని, ఆమె చర్యలపై ఆమెకు అవగాహన ఉంటుందని తెలిపింది. కేసు పూర్వాపరాలు, పరిస్థితులు, సాక్ష్యాలను పరిగణలోకి తీసుకుని తీర్పును ఇస్తున్నట్లు జస్టిస్ పేర్కొన్నారు. పిటీషనర్ బెయిల్‌కు అర్హుడని, అందుకే అతని బెయిల్ పిటీషన్‌ను ఆమోదిసున్నట్లు జస్టిస్ కుమార్ ఆదేశాలు ఇచ్చారు. సీనియర్ అడ్వకేట్ వినయ్ సరన్, అడ్వకేట్ బల్బీర్ సింగ్‌లు నిందితుడి తరపున వాదించారు.

# డిప్యూటీ ప్రధానిగా నితీశ్‌కుమార్?

## కేంద్ర మాజీ మంత్రి అశ్విని కుమార్ చౌబే సంచలనం

**పాట్నా, ఏప్రిల్ 10:** బీహార్ సిఎం నితీష్‌కుమార్ దేశ ఉపప్రధాని పదవిని చేపడతారా అవునంటూ వస్తున్న వార్తలు దేశరాజకీయాల్లో చర్చనీయాంశం అయ్యాయి. బిజెపి సీనియర్ నాయకుడు కేంద్ర మాజీ మంత్రి అశ్వినీకుమార్ చౌబీ మాట్లాడుతూ జెడియు అధినేత నితీశ్‌కుమార్‌ను ఉపప్రధానిగా చూడాలనుకుంటున్నట్లు చెప్పారు. ఎన్డీయేకు నితీశ్‌చేసిన సేవలు వెలకట్టలేనివి. సంకీర్ణ ప్రభుత్వంలో కీలకపాత్రపోషిస్తున్నారు. ఈసేవలను గుర్తించి ఆయనకు డిప్యూటి పిఎం పదవి ఇవ్వాలన్నది నాకోరిక. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం. ఒకవేళ అదే జరిగితే బీహార్‌నుంచి ఆ స్థానానికి చేరిన రెండో వ్యక్తిగా నితీశ్ నిలుస్తారని అన్నారు. అంతకుముందు బీహార్‌నుంచి బాబూ జగజ్జీవన్‌రామ్ ఉపప్రధానిగాపనిచేసారు. ఈ ఏడాది చివరిలో బీహార్ అసెంబ్లీఎన్నికలకు వెళ్లనుంది. నితీశ్‌మరోసారి ఎన్నికల్లో పోటీచేయాలని అనుకుంటున్నారు. రెండు దశాబ్దాలకుపైగా రాష్ట్రరాజకీయాల్లో కీలకపాత్రపోషిస్తున్ననితీశ్ ముఖ్యమంత్రి పదవిపై ఆశతో మళ్లీ కూటమి



మారే ప్రయత్నంచేస్తారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ఏపార్టీతో జట్టుకట్టినా సీఎం స్థానం మాత్రం ఆయనదే. రాష్ట్రంలో ఈరాజకీయాలతో కూటమిలో రెండోస్థానానికే పరిమితమైన బిజెపి ఆయన్ను గౌరవ ప్రదంగా పక్కనపెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే సీఎం అభ్యర్థిగా నితీశ్‌కుమార్‌ను ప్రకటించేందుకు బిజెపి ఆసక్తిచూపించడంలేదంటూ ఇటీవల ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత కిశోర్ వ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల మధ్య బిజెపినేత చేసిన ప్రకటన ప్రాధాన్యతను సంతరించుకుంది.

# పిడుగుపాటుకు బీహార్‌లో 21 మంది మృతి

**పాట్నా, ఏప్రిల్ 10:** రాష్ట్రంలో వర్షాలు భీభత్సం సృష్టిస్తున్నాయి. ఈదురుగాలులు, వడగళ్ల వానలు రాష్ట్రంలోని పలు జిల్లాలను అతలాకుతలంచేసాయి. వర్షం కారణంగా అనేక చోట్ల పిడుగులు పడ్డాయి. ఈపిడుగుల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 21 మంది ప్రాణాలు కోల్పోయారు. బెగుసరాయ్, దర్భంగా జిల్లాల్లో ఐదుగురుచొప్పున, మధుబనిలో నలుగురు, ఔరంగాబాద్, సమస్తిపూర్, సహర్సా జిల్లాల్లో ఇద్దరేసి చొప్పున మృతిచెందారు. ఔరియాలో ఒకరు చనిపోయారని అధికారులు తెలిపారు. సిఎం నితీష్‌కుమార్ ఈ పిడుగుపాటుకు 21 మంది మృతిచెందడంపై తీవ్ర విచారం వ్యక్తంచేసారు. మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.4 లక్షలుచొప్పున పరిహారం ప్రకటించారు. బాధిత కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, వర్షం పడుతున్న సమయాల్లో బహిరంగప్రదేశాలకు వెళ్లకుండా ఇంటిపట్టునే ఉండాలనిసూచించారు.

# రూ.63 కోట్ల అవకతవకలపై ఇడి దర్యాప్తు

**బెంగుళూరు:** కర్నాటకలోని కోఆపరేటివ్ బ్యాంకుకు చెందిన ఓ బ్రాంచీలో సుమారు రూ.63 కోట్ల ఆర్థిక అవకతవకలు జరిగాయి. ఆ కేసులో సహకార బ్యాంక్ మాజీ చైర్మెన్ ఆర్ఎం మంజునాథ గౌడ్‌ను ఇన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేశారు. మనీల్యాండరింగ్ చట్టం కింద అతన్ని అదుపులోకి తీసుకున్నారు. బెంగుళూరులోని ప్రత్యేక కోర్టులో అతన్ని ప్రవేశపెట్టారు. మంజునాథ గౌడను సుమారు 14 రోజుల పాటు కస్టడీలోకి తీసుకున్నట్లు ఇడి అధికారులు తెలిపారు. బెంగుళూరుతో పాటు శివమొగ్గ జిల్లాల్లో ఇడి ఇటీవల తనిఖీలు చేపట్టింది. శివమొగ్గ జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్‌లో అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. భారీ స్థాయిలో నిధుల అవకతవకలు జరిగాయని, గౌడ ఆదేశాల మేరకు సిటీ బ్రాంచ్ మేనేజర్ బీ శోభ అక్రమాలకు పాల్పడినట్లు ఇడి ఆరోపించింది. ఇడి చేసిన ఆరోపణలపై స్పందించేందుకు బ్రాంచ్ మేనేజర్లు అందుబాటులో లేరు. లోకాయుక్త పోలీసుల ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. మేనేజర్ శోభతో కలిసి చైర్మెన్ 63 కోట్ల నిధుల్ని అక్రమంగా తరలించినట్లు ఇడి పేర్కొన్నది. అకౌంట్ హోల్డర్లకు తెలియకుండా గోల్డ్ లోన్ అకౌంట్లు అక్రమంగా ఓపెన్ చేసి నిధుల్ని స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీని కోసం నకిలీ డాక్యుమెంట్లు సమర్పించినట్లు ఈడీ పేర్కొన్నది. బ్యాంక్ నుంచి అక్రమంగా తీసిన డబ్బును .. మేనేజర్ శోభ చైర్మెన్ గౌడకు పంపినట్లు ఇడి తన రిపోర్టులో తెలిపింది. ఆ డబ్బుతో మంజునాథ గౌడ్ వివిధ ప్రదేశాల్లో ప్రాపర్టీలను కొనుగోలు చేశారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు లోకాయుక్త పోలీసులు గుర్తించారు.

# అమిత్‌షాది డేరింగ్ పర్సనాలిటీ.. నేనూ అలానే ఉంటా

## ఢిల్లీ సిఎం రేఖాగుప్తా





**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** దేశ రాజధాని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా.. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి అమిత్‌షాలన కొనియాడారు. మోడీని ఆమె సాధువు మనస్తత్వంతో పోల్చారు. అమిత్‌షా మాదిరిగా తాను ఉండాలని కోరుకుంటున్నట్లు ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సిఎం వెల్లడించారు. ప్రధాని మోడీ సాధువు మనస్తత్వం కలవారుగా భావిస్తున్నా. సాధారణంగా కొందరు భగవంతుడి సేవకు తమ జీవితాన్ని అంకితం చేస్తారు. కానీ, దేశానికి సేవ చేసేందుకు ప్రధాని తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన బాటలో నడుస్తున్న వారు మా పార్టీలో చాలా మంది ఉన్నారు. వారితో కేంద్రమంత్రులు అమిత్‌షా, నితిన్‌గడ్కరీ కూడ ఉన్నారు' అని పేర్కొన్నారు. కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా డేరింగ్ పర్సనాలిటీ. ఎంత క్లిష్ట పరిస్థితులనైనా ఆయన ఎదుర్కోగలరు. ఆ సమయంలో కఠిన నిర్ణయాలు తీసుకుని చివరి వరకు వాటిని పాటిస్తారు. సామర్థ్యం ఆయనకుంది. ఆయన మాదిరి నేను ఉండాలని కోరుకుంటున్నారు. దేశం పట్ల బిజెపి ఎంతో విధేయతతో ఉంటోంది.' అని కొనియాడారు.

11- 4pg6exHMNWJQE.qxd:11- 4pg6exHMNWJQE.qxd 01/01/01 9:43 AM Page 1



# రావణ వాహనంపై ఆదిదంపతులు నగర విహారం

## - నేడు శ్రీ స్వామి అమ్మవార్ల దివ్య లీలా కళ్యాణోత్సవం - వైదికోక్తంగా చైత్రమాస బ్రహ్మోత్సవాలు

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త** ఆది దంపతులు రావణవాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. కైలాసనాథునికి పరమభక్తుడైన రావణవాహన సేవను సాయం సంధ్యాకాలంలో నిర్వహించారు. ముందుగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లను ప్రత్యేకపూజలనంతరం చూడముచ్చటగా సిద్ధం చేసిన రావణ వాహనంపై మంత్రయుక్తంగా వేంచేపు చేశారు. శ్రీ మల్లేశ్వర స్వామివార్ల మండపం నుండి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి అమ్మవార్లను రావణవాహనం ప్రారంభమై కనకదుర్గానగర్, రథం సెంటర్, బ్రాహ్మణవీధి, కొత్తపేట, సామారంగం చౌక్, మెయిన్‌బజార్ ల మీదుగా నిర్వహించారు. శ్రీ స్వామి అమ్మవార్లు నగర వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. శ్రీ స్వామి అమ్మవార్ల రథంకు ముందుగా పలు రకాల తప్పెట్లు, కోలాటాలు, భజనలు, వివిధ రకాల వేషధారణలు సాగుతుండగా, మంగళవాయిద్యాల నడుమ, వేదమంత్ర ఘోషలతో సాగుతుండగా అడుగడుగునా భక్తులు టెంకాయలు, పసుపు, కుంకుమ, పూలమాలలు, హారతులతో శ్రీ స్వామి అమ్మవార్లకు మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను తిరిగి శ్రీ మల్లేశ్వర మండపానికి తీసుకొచ్చి అక్కడ ప్రత్యేక పూజాదికాలు జరిపారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

నేడు నంది వాహన సేవ :

ఏప్రిల్ 11 శుక్రవారం నాడు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లునంది వాహనంపై నగర విహారం చేసి భక్తులను అనుగ్రహిస్తారని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. అలాగే

12వ తేదీ సింహవాహన సేవ, 13వ తేదీ నదీ విహారము జరుగుతాయి.

- నేడు శ్రీ స్వామి అమ్మవార్ల దివ్య లీలా కళ్యాణోత్సవం:

ఏప్రిల్ 11 శుక్రవారం నాడు రాత్రి 10.30 గంటలకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దివ్య లీలా కళ్యాణోత్సవం ప్రారభమవుతుందని ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ పండితులు, కవులు సాయంత్రం 7 గంటలకు జరిగే శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణానికి సంబంధించిన రాయభారం జరుపుతారని, ఈ సందర్భంగా వధూవరులయిన శ్రీ స్వామి అమ్మవార్ల వైభవాన్ని, వారి గొప్పదనాన్ని వివరిస్తారన్నారు. అనంతరం 10.30 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణం జరుగుతుందన్నారు. ఆర్జిత సేవగా నిర్వహించే శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దివ్య లీలా కళ్యాణోత్సవంలో పాల్గొనదలచిన ఉభయ దాతలు రు.1116 (దంపతులకు) చెల్లించి పాల్గొంటే శేషవస్త్రం, రవిక, శ్రీ అమ్మవారి చక్రపీఠం, 1పెద్దలడ్డు, ఇరువురికి ముఖమండప దర్శనము కల్పిస్తామన్నారు.



- దుర్గమ్మను దర్శించుకున్న శ్రీస్వామి నిరంజనానంద సరస్వతి :

దుర్గమ్మవారిని గురువారం ప్రసిద్ధ స్వామి సత్యానంద యోగ ఆశ్రమం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వామి నిరంజనానంద సరస్వతి దర్శనం చేసుకున్నారు. ఆయనకు ఇఒ కె రామచంద్ర మోహన్ ఆగమోక్తంగా స్వాగతం పలికారు.

అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- దుర్గమ్మను దర్శించుకున్న ఏపి ఎన్నికల కమీషనర్లు :

దుర్గమ్మవారిని గురువారం ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమీషనర్స్ రాణి కుముదిని, నీలం సాహ్ని దర్శనం చేసుకున్నారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- శాశ్వత అన్నదానంకు విరాళం:

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన డి మాల్యాద్రి తమ కుటుంబీకులతో కలిసి రు.1లక్ష 1వెయ్యి,

116లను ను విరాళంగా గురువారం ఆలయాధికారులకు అందించారు.

దాతకు వారి కుటుంబసభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# తిరుమల సమాచారం

## వేసవితాపంలో వసంతోత్సవం

### మలయప్పకు ఉపశమనోత్సవం

**తిరుమల,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** వసంతరుతువులో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు వేసవితాపం నుండి ఉపశమనం కోసం వసంతోత్సవాలు మొదలయ్యాయి. మూడురోజులు జరిగే ఈ వసంతోత్సవాల్లో తొలిరోజు గురువారం ఉదయం నిత్య కైంకర్యాలు ముగిసిన తరువాత శ్రీదేవిభూదేవిమలయప్పస్వామిని మంగళ వాయిద్యాల నడుమ ఆలయానికి పడమరవైపు ఉన్న వసంతమండపానికి ఊరేగింపుగా తీసుకెళ్ళారు. అక్కడ మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు శ్రీభూసమేత మలయప్పకు స్నపనతిరుమంజనం శోభాయమానంగా జరిగింది. అంతకుముందు విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్రచామర వ్యజన దర్పణాది నైవేద్యం,ముఖప్రక్షాళన, దూపదీపనైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు,పెరుగు, తేనె, కొబ్బరినీరు, పసుపు, గంధంతో శంఖధార, చక్రధార, సహస్రధార, మహాకుంభాభిషేకాలను ఆగమోక్తంగా స్నపనం జరిపించారు. ఉత్సవర్ల అభిషేకసమయంలో తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతిమంత్రాలు,దివ్యప్రబంధంలోని అనుసంధానం చేసే పాశురాలను పఠించారు.ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమజాతి పుష్పమాలలను స్వామి,అమ్మవార్లకు అలంకరింపజేశారు. సాయంత్రం వసంతమండపం నుండి బయలుదేరి ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. వసంతోత్సవాల్లో రెండవరోజు నేటి ఉదయం 8గంటల నుండి 10గంటల వరకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి స్వర్ణరథంపై ఊరేగుతారు.



## ప్రకృతి పరవశంతో వసంతమండపం శోభాయమానం

**తిరుమల,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** వేసవితాపం నుండి ఉపశమనోత్సవం జరిపించేందుకు సిద్ధమైన వసంత మండపాన్ని టిటిడి ఉద్యానవనవిభాగం సహజప్రకృతిసిద్ధమైన వనంగా తీర్చిదిద్దారు.మండపాన్ని పలు రకాల వివిధ జాతి పండ్లు, పుష్పాలు, వన్యప్రాణుల చిహ్నాలు, వట్టివేర్లుతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. శేషాచలంకొండల్లోని సప్తగిరుల్లో మూడురోజుల వసంతోత్సవాలకు ఈ మండపాన్ని వివిధ రకాల పండ్లు, కోతులు, నెమళ్ళు, చిరుతలు, జింకలు, బాతులు, కొంగలు, సుగంధపుష్పాలతో అందంగా ముస్తాబుచేశారు. భక్తులను విశేషంగా ఆకట్టుకొంటోంది.



## 18న థియేటర్లలోకి 'సన్నాఫ్ వైజయంతి'

### - చిత్రం విజయవంతం కావాలని వేడుకున్నాం

### - సినీనటులు విజయశాంతి, కల్యాణ్‌రామ్

**తిరుమల,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** నందమూరి కల్యాణ్‌రామ్ నటుడుగా, సీనియర్ సినీనటి రాములమ్మ విజయశాంతి కీలకపాత్రలో నటించిన "సన్నాఫ్ వైజయంతి"చిత్రం ఈనెల 18వతేదీ థియేటర్లలోకి వస్తుందని తెలిపారు. ఈ చిత్రంలో వీరిద్దరూ తల్లికొడుకుగా కనిపించనున్నారు. సాయిమంజ్రేకర్ సినీనటిగా, కొత్తదర్శకుడు ప్రదీప్‌చిలుకూరి దర్శకత్వంలో ఈ చిత్రం తాజాగా రెండవ పాటను విడుదల చేశారు.గురువారం ఉదయం సినీనటి విజయశాంతి, నటుడు కల్యాణ్‌రామ్ తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి వెళ్ళి ఆనందనిలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.ఆశీస్సులందుకుని కానుకలు సమర్పించారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన విజయశాంతిని,కల్యాణ్‌రామ్‌ను చూడటానికి అభిమానులు ఉత్సాహం చూపారు. 18న ప్రేక్షకుల ముందుకు చిత్రం వస్తుందని, ఈ సందర్భంగా చిత్రం విజయవంతం కావాలని శ్రీవారిని కోరుకున్నామన్నారు.కాగా రాజకీయాల్లోకి వచ్చిన తరువాత చాలాకాలం అనంతరం మళ్లీ విజయశాంతి మళ్ళీ సినిమాలో కనిపిస్తోంది.



## సూళ్లూరుపేట పోలీసుల కేసు - పోసానికి ఊరట

### తదుపరి చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు ఆదేశాలు

### - విచారణ అధికారిపై హైకోర్టు సీరియస్

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** సినీ నటుడు పోసాని కృష్ణమురళికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. పోసానిపై సూళ్లూరుపేట పోలీసులు కేసు నమోదు చేసారు. ఈ క్రమంలో హైకోర్టులో పోసాని క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు పోసానిపై తదుపరి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. కేసులో అదనంగా 111 సెక్షన్ తో పాటు మహిళను అసభ్యంగా చిత్రీకరించారంటూ సెక్షన్లు నమోదు చేయడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ ఆదేశాలను పట్టించుకోకుండా వ్యవహరించారంటూ విచారణ అధికారి మురళీకృష్ణపై సీరియస్ అయింది. ఈ సెక్షన్లు ఎలా వర్తిస్తాయని ప్రశ్నించింది. మురళీకృష్ణకు ఫామ్ 1 నోటీసు జారీ చేసింది. రిప్లై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది.

## అభివృద్ధి పనులలో అక్రమాలపై విజిలెన్స్ అధికారుల విచారణ

### నాలుగు బృందాలుగా ఏర్పడిన అధికారులు - దాదాపు నెల రోజుల పాటు కొనసాగనున్న విచారణ - మొదటి రోజు నాలుగు చోట్ల సాగిన దర్యాప్తు

**పులివెందుల,ఏప్రిల్10, ప్రభాత వార్త:** పులివెందులకు చెందిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలో పాడా సంస్థ ద్వారా పులివెందుల ఏరియా డెవలప్మెంట్ అథారిటి చేపట్టిన సుమారు 1200 కోట్ల రూపాయల అక్రమాలను వెలికి తీసేందుకు, నిగ్గు తేల్చేందుకు అభివృద్ధి పనుల పేరుతో జరిగిన దోపిడీని తేల్చేందుకు విచారణకు విజిలెన్స్ బృందం గురువారం పులివెందులలో పర్యటించింది.దాదాపుగా 1200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను పులివెందులలో చేపట్టారు. ఈ పనుల వ్యవహారంలో తీవ్ర అవకతవకలు, భారీ స్థాయిలో అక్రమాలు అవినీతి చోటుచేసుకున్నాయని ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి లు ఫిర్యాదు చేయడంతో ఈ విచారణ చేపట్టినట్లు సమాచారం. గత ముఖ్యమంత్రి ఎంతో సదుద్దేశంతో 1200 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తే అధికారులు తమకు నచ్చిన విధంగా, తోచిన విధంగా భారీ ఎత్తున మామూలులు తీసుకొని పనులను చేపట్టడం విశేషం. ప్రధానంగా పులివెందులలో గరండాల్ వంక ప్రాంతంలో ఎటువంటి ప్రణాళికలు లేకుండా చేపట్టిన అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. ఈ పనుల విషయంలో పులివెందుల ప్రజలు తీవ్ర ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సొమ్మంతా దాదాపు 100 కోట్ల రూపాయలు వంకలో పోశారని దుమ్మెత్తి పోస్తున్నారు. అలాగే పులివెందుల పట్టణంలో నడిబొడ్డులో బోలే వార్డు రహదారి, రింగురోడ్డు సుందరీకరణ పనులు, ఉల్లిమెల్ల చెరువు లేక్ వ్యూ పనులు, ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం, సెక్రటేరియట్ నిర్మాణం, వేంపల్లిలో రహదారుల నిర్మాణానికి 35 కోట్ల రూపాయల నిధులు, తాగునీరు, రోడ్లు, సిసి రోడ్లు ఇతర అభివృద్ధి పనుల పూర్తికి ఈ 1200 కోట్ల రూపాయలు వెచ్చించాల్సి ఉంది.కానీ అధికారుల అలసత్వం భారీ ఎత్తున ముడుపులు ఇచ్చి ఇష్టాను సారం నిధులు వ్యర్థం అయ్యాయి. విజయవాడ కు చెందిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారి ఆధ్వర్యంలో విజయవాడ తిరుపతి, కర్నూలు తదితర జిల్లాల నుంచి అధికారులను విచారణకు నియమించారు.



సిసి రోడ్లను పరిశీలిస్తున్న విచారణ అధికారులు

ఏవో రామాంజనేయులు, ఏజీ సిద్దయ్య, ఏఈ లు ఆనంద్, వెంకట రమణ ,కిషోర్, అశోక్ మరియు సిఐ లు శివయ్య,నారాయణ తదితరులు విచారణ అధికారులుగా ఉన్నారు.విచారణ అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి విచారణ ను చేపట్టారు.మొదటి రోజు అన్ని పనుల యొక్క దస్త్రాలను స్వాధీనం చేసుకోవడానికి సమయం పట్టింది. అనంతరం పులివెందుల పరిధిలోని సీబీఆర్ డ్యాం పరిధిలో జరిగిన పనులను , సింహాద్రిపురం మండలం భాను గుట్ట నందు ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను, పులివెందుల ప్రాంతంలో జరిగిన ఇరిగేషన్ పనులను, పులివెందుల పట్టణ పరిధిలో చేపట్టిన సీసీ రోడ్ల పనులను పరిశీలించి నివేదికలు తయారు చేశారు.

మొత్తం 1200 కోట్ల రూపాయల పనులను విచారణ పూర్తి చేయడానికి అధికారులకు ఈ నెల అంతా సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. ఆడ కింద చేపట్టిన ప్రతి పనుల యొక్క శాంపిల్స్ ను అలాగే నాణ్యతను పరిశీలించారు. నేడు కూడా విచారణ కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## నగరంలో యువకుడి దారుణ హత్య

**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** చిన్నపాటి ఘర్షణ చివరికి ఒక యువకుడి ప్రాణాన్ని తీసుకుంది. వివరాల్లోకి వెళితే... ప్రకాశం జిల్లాకు చెందిన వాసు (28) గత కొన్ని ఏళ్లుగా స్థానిక పొదలకూరు ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. ఇతనికి స్థానికంగా ఉన్న కొంతమందితో వివాదం ఉంది. ఈ క్రమంలో బుధవారం ఇదే ప్రాంతానికి చెందిన ఒక యువకుడు పై దాడి చేసి గాయపరిచాడు. దీంతో సదరు యువకుడు తన స్నేహితులైన మణికంఠ, లోకేష్, వినయ్‌లకు తెలిపాడు. అప్పటికే వాసు పై కక్షగట్టిన సదరు యువకులు బుధవారం రాత్రి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న వాసుని బలవంతంగా తీసుకెళ్లి ప్రగతి నగర్ ఏ బ్లాక్ వద్ద చెరువు సమీపంలో దారుణంగా హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని అక్కడే ఉన్న చెత్తకుప్పలో వేసి పైన చెత్త కప్పారు. గురువారం తెల్లవారుజామున స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హత్య విషయం వెలుగు చూసింది. వెంటనే సంఘటన స్థలాన్ని చేరుకున్న దర్గామిట్ట పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## ఉపాధి నిధులు దుర్వినియోగం

### - పశు నీటి తొట్టె ప్రక్కనే మరో నీటి తొట్టి నిర్మాణం మంజూరు

**పాలసముద్రం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** పాలసముద్రం మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. మండలంలోని కృష్ణజిమ్మాపురం బస్‌స్టాప్ సమీపంలో గతంలో నిర్మించిన పశు నీటి తొట్టె ఆవరణలోనే మరొక కొత్త పశు నీటి తొట్టె నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం మండలంలో ఉపాధి నిధులు దుర్వినియోగం అవుతున్నాయనడానికి ప్రత్యక్ష సాక్ష్యం. వేసవి కాలంలో పశువుల దాహార్తి తీర్చడానికి అనువైన ప్రదేశాల్లో ఉపాధి నిధుల కింద పశు తొట్టెలు నిర్మించడానికి అనుమతి వుంది. ఈ క్రమంలో కృష్ణజిమ్మాపురం బస్టాప్ సమీపంలో గతంలో ఉపాధి నిధుల కింద ఒక పశు తొట్టెను నిర్మించారు. ప్రస్తుతం ఈ పశు నీటి తొట్టి నిరుపయోగంగా వుంది. ఈ పరిస్థితుల్లో మళ్ళీ వేసవి కాలం రావడంతో ఇక్కడే మరొక పశు తొట్టి నిర్మించాలని కూటమి ప్రభుత్వ నేతలు పక్కాగా ప్రణాళిక రచించి పనులు మంజూరు చేయించుకున్నారు. మండల అధికారులు సైతం ఉపాధి నిధులతో ఎక్కడ పశు తొట్టెలు నిర్మిస్తే పశువులకు ఉపయోగంగా వుంటుందనేది పరిశీలన చేయకుండా ఇక్కడ తొట్టె నిర్మాణంను మంజూరు చేశారు. ఈ మేరకు భూమి పూజ నిర్వహించి పశు తొట్టె నిర్మాణ పనులు చేపట్టడంతో ఉపాధి నిధులు దుర్వినియోగం అయినప్పటికీ ఎదో ఒక పని చేసినట్లు వుంటుందని భావించి అవసరం లేకపోయినా అక్కడ తొట్టె నిర్మాణ పనులను నాయకులు ప్రారంభించినట్లు తెలిసింది.

ఇప్పటికైనా అధికారులు పరిశీలించి పశువుల దాహార్తి తీర్చడానికి అవసరమైన చోట్ల నీటి తొట్టెలు మంజూరు చేసి అవసరమైన ప్రదేశాల్లో మంజూరు చేసిన నీటి తొట్టెలను రద్దు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## హోమియోపతి ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలో ఉన్న వైద్యవిధానం

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** హోమియోపతి అనేది ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యంలో ఉన్న ఒక వైద్యవిధానమని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఏప్రిల్ 10 ప్రపంచ హోమి యోపతి దినోత్సవం సందర్భంగా మంత్రి దామోదర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి యేట ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడ్రిక్ సామ్యేల్ హనెమన్ జయంతిని పురస్కరించుకొని ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవం-2025 థీమ్ ఆరోగ్యకర భవిష్యత్తు కోసం- సహజ, సురక్షితం, సమర్థవంతమైనది అనే నినాదంతో హోమియోపతి వైద్యం ప్రాముఖ్యత, సూత్రాలు, ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ డిపార్ట్మెంట్‌ను మరింత బలోపేతం చేస్తున్నామని మంత్రి గుర్తు చేశారు. తెలియజేశారు.

## వరకట్నం కోసం భార్యను చంపిన భర్త

**విడవలూరు (నెల్లూరు), ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** వరకట్నం కోసం భార్యను చంపిన భర్త ఈ ఘటన విడవలూరు మండలం ఊటుకూరు పెద్దపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులకు వివరాలు ఇలా ఉన్నాయి అల్లూరు మండలం తాడిచెట్లపాలెం గ్రామానికి చెందిన సుగుణ 2001 సంవత్సరంలో పెద్దపాలెం గ్రామానికి చెందిన హరికృష్ణతో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి వరకట్నం వేధింపులలో సుగుణ(24) మృతి చెందింది. సంఘటన స్థలాన్ని డి.ఎస్.పి శ్రీనివాసరావు, తహసిల్దార్ చంద్రశేఖర్ పర్యవేక్షించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై పి. నరేష్ తెలిపారు.

## గిరిజన విద్యార్థుల స్కాలర్షిప్ కోసం కృషి చేస్తా

### - కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖామంత్రి జువల్ ఓరం

**తిరుపతి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** జాతీయ సంస్కృత వర్సిటీలో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు స్కాలర్షిప్ ఇచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖామంత్రి జువల్ ఓరం తెలిపారు.గురువారం ఆయన తిరుపతి జాతీయ సంస్కృత వర్సిటీలో పర్యటించి అధికారులతోనూ, గిరిజన విద్యార్థులతోనూ సమావేశమై పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్కృత భాష వ్యాప్తికి వర్సిటీ అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.వర్సిటీ పరిశోధనలలోనూ, విద్యాభివృద్ధిలోనూ అగ్రస్థానంలో కొనసాగుతుండటం ప్రశంసనీయమన్నారు. కఠోర శ్రమతో విద్యనభ్యసించి భారతీ సంస్కృతిని కాపాడాల్సిన భాద్యత విద్యార్థులపై ఉందన్నారు. అనంతరం ఆయన వర్సిటీలోని శ్రీ జగన్నాథ ఆలయాన్ని సందర్శించి దేశ శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు.

ఈ సందర్భంగా వర్సిటీ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఒడిశా చైర్ డైరెక్టర్ డాక్టర్ జ్ఞానరంజన్ పాండా, అధ్యాపకులు,అధికారులు పాల్గొన్నారు.

## అక్రమడబ్బుతో యూట్యూబ్ ఛానళ్లకు బిఆర్ఎస్ పోషణ

**హైదరబాద్, ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అక్ర మ డబ్బుతో యూట్యూబ్ ఛానల్స్ ను పెంచి పోషి స్తోందని జర్నలిజం ముసుగులో అబద్దాలు చెపుతామంటే ఊర్కోమని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ హెచ్చరించారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ జర్న లిస్టులు ప్రభుత్వాన్ని తిట్టినా విమర్శించినా పర్వా లేదు.

## లబ్ధిదారుల ఇంట ప్రజాప్రతినిధులు భోజనం చేయాలి

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ప్రజా ప్రతినిధులు సన్నబియ్యం లబ్ధిదారుల ఇంట్లో ఒకరోజు భోజనం చేయాలని ఉంటుందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లో గురు వారం జల సౌధలో విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ సన్న బియ్యం విషయంలో ప్రతిపక్షాల ఆరోప ణలను అధికార పార్టీ ప్రజాప్రతినిధులు సమర్థ వంతంగా తిప్పికొట్టాలని అన్నారు.గతంలో సంవ త్సరానికి 24 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేశామని ఆయన గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు 30 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు.ప్రస్తుతం సంవత్సరంకు 13600కోట్లు ఖర్చు చేస్తున్నామని ఉత్తమ్ గణాంకాలతో వివరించారు. గతంలో 10, 665కోట్లు మాత్రమే ఖర్చు చేసేది.గతంలో 2.81 లక్షల రేషన్ కార్డులు ఉంటే ఇప్పుడు 3.10 లక్షల మందికి రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 29 లక్షల రేషన్ కార్డులు పెరిగాయని తెలిపారు.సన్నబియ్యం కేంద్రం ఇస్తుందన్న దాంట్లో వాస్తవం లేదని ఆయన చెప్పారు.కేంద్రం ఇచ్చే బియ్యానికి 20శాతం ఎక్కువ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన వివరించారు. కేంద్రం ఇచ్చేది మొత్తం దొడ్డు రకమే అని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడినపుడు 90 లక్షల రేషన్ కార్డులు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి కేవలం 49 వేల కార్డులే ఎక్కువ ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు 30 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నామని రేషన్‌కార్డులు జారీ నిరంతర ప్రక్రియ అని ఆయన తెలిపారు.ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు కలెక్టర్లు పరిశీలిస్తున్నార ప్రతీ అర్హునికి రేషన్ కార్డును అందిస్తామని అన్నారు.

## కుటుంబ కలహాలతో అక్కను హత్య చేసిన సోదరుడు

**హైదరాబాద్ (మలక్‌పేట), ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** కుటుంబకలహాలతో సోదరుడు సొంత అక్కను కత్తితో పొడిచి హత్య చేసిన సంఘటన చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఓల్డ్ మలక్‌పేట్‌లోని వెంకటరమణ అపార్టుమెంట్స్‌లో అనసూయ (90) తన ఇద్దరూ కుమారులు సుదర్శన్ (70) మదన్‌రావు (63) కూతురు లక్ష్మి (68) తదితరులతో కలిసి నివసిస్తున్నది. తండ్రి రిటైర్డ్ ఆర్మీఅధికారి, రెండేళ్ల క్రితం మరణించారు. కాగా బుధవారం రాత్రి మదన్‌రావు తాగి ఇంటికి వచ్చి తల్లిని డబ్బులు అడగగా అక్క లక్ష్మి, అన్న సుదర్శన్ ఇద్దరు కలిసి తల్లిని డబ్బులు అడగవద్దని వారించారు. దీంతో ఆగ్రహాన్ని గురైన మదన్‌రావు వంటగదిలోని కత్తితో అక్క లక్ష్మిని పొడిచి హత్య చేశాడు. సంఘటనను అడ్డుకోబోయిన అన్న సుదర్శన్‌కు కూడా గాయాలు అయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యు లు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన ప్రాంతానికి విచ్చేసిన పోలీసులు నిందితుడు మదన్‌రావు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. కుటుంబ సభ్యులలో ఎవరికి వివాహం కాకపోవడంతోపాటు కుటుంబకలహాల నేపథ్యంలో గొడ వలు జరిగి హత్య జరిగి ఉండవచ్చునని భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గతంలో కూడా అన్నపై దాడిచేసి గాయపరచడంతో మదన్‌రావుపై కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# కంచ గచ్చిబౌలి భూములను పరిశీలించిన సుప్రీంకోర్టు సిఇసి కమిటీ

## ఎంసిహెచ్ఆర్‌డిలో విద్యార్థులు, జెఎసి ప్రతినిధులతో కమిటీ సమావేశం



కంచ గచ్చిబౌలి భూములను పరిశీలిస్తున్న సిఇసి కమిటీ

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** గచ్చిబౌలిలోని కంచ గచ్చిబౌలి భూములను గురువారం సుప్రీంకోర్టు నియమించిన సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ(సిఈసి) పరిశీలించింది. పలు విభాగాలకు చెందిన అధికారులు, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, మాదాపూర్ డిసిపి వినీత్‌లతో కలిసి కమిటీ సభ్యులు కంచ గచ్చిబౌలి భూములను సందర్శించారు. ఈ సందర్భంగా వివాదానికి కేంద్రమైన 400 ఎకరాల భూముల స్థితిగతులు, అక్కడ ఉన్న పర్యావరణం, అటవీ సంపద, జంతువుల వివరాలను సేకరించారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూముల వేలానికి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వివాదస్పదంగా మారిన విషయం తెలిసిందే. కంచ గచ్చిబౌలిలోని సర్వే నెంబరు 25లో గల 400 ఎకరాల భూములు ప్రభుత్వానివని రాష్ట్ర ప్రభుత్వం, యూనివర్సిటీ భూములంటూ వర్సిటీ వర్గాలు ముందుకు రావడం వివాదస్పదంగా మారింది. ఓ వైపు యూనివర్సిటీ భూముల రక్షణ కోసం విద్యార్థులు ఆందోళన బాటపట్టగా, అదే సమయంలో సదరు భూముల్లో ఉన్న చెట్లను తొలగిస్తూ భారీ ఎత్తున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనులు చేపట్టడం సంచలనంగా మారింది.

దీంతో పనులను అడ్డుకుంటూ విద్యార్థులు ఆందోళన చేపట్టగా, పోలీసులు పలువురు విద్యార్థుల మీద కేసులు నమోదు చేయడంతో పాటు అరెస్టులు చేశారు. విద్యార్థుల అరెస్టుతో ఒక్కసారిగా భగ్గుమన్న సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు కలిసి జెఎసిగా ఏర్పడి ఆందోళనను ఉధృతం చేశారు. వీరి ఆందోళనలకు రాజకీయ వర్గాల నుంచి మద్దతు రావడంతో ఈ వివాదం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దీంతో పాటు 400 ఎకరాల భూమిలో ఉన్న పర్యావరణాని ్న దెబ్బతీస్తూ భారీ ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం చెట్లను తొలగిస్తుందని, సదరు భూమిలో ఉన్న వన్యప్రాణుల ఉనికి దెబ్బతింటుందంటూ విద్యార్థులు విడుదల చేసిన వీడియోలు, ఫోటోలతో పర్యావరణవేత్తలు, పలు సంఘాలు ఆందోళన చెందాయి. దీంతో ఈ వివాదంపై సూమోటోగా స్పందించిన సు ప్రీంకోర్టు 400 ఎకరాల భూమిపై స్టే విధించింది.

సుప్రీంకోర్టు తదుపరి ఉత్తర్వులు విడుదలయ్యే వరకు సదరు భూముల్లో ఎటువంటి పనులు చేపట్టవద్దని, యథాతథ స్థితిని కొనసాగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. వివాదస్పద భూముల్లో పరిస్థితిపై నివేదిక అందించేందుకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ(సిఈసి)ని సుప్రీంకోర్టు నియమించింది. దీంతో పలు విభాగాల అధికారులతో కలిసి సిఈసి కమిటీ గురువారం కంచ గచ్చిబౌలి భూములను సందర్శించారు. ఉదయం 10.30 గంటల ప్రాంతంలో వర్సిటీకి చేరుకున్న సిఈసి కమిటీ కంచ గచ్చిబౌలిలోని భూములను సందర్శించి అందులో ఉన్న పర్యావరణం, ప్రభుత్వం చేపట్టిన పనులు, అటవీ సంపదపై వివరాలు సేకరించారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల సందర్శనకు వచ్చిన సిఈసి కమిటీని కలిసేందుకు వర్సిటీ విద్యార్థులకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో పలువురు విద్యార్థులు అసహనం వ్యక్తం చేశారు.

**ఎంసిహెచ్ఆర్‌డిలో సమావేశం..**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్, జెఏసి ప్రతినిధులు, టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం జూబ్లీహిల్స్‌లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివ ృద్ధి కేంద్రంలో సుప్రీంకోర్టు సిఈసి కమిటీతో సమావేశమయ్యారు. మొదట కంచ గచ్చిబౌలి భూముల పరిశీలన సమయంలో కమిటీని కలిసేందుకు విద్యార్థులు ప్రయత్నించగా, పోలీసులు అనుమతించ లేదు. అనంతరం ప్రతినిధులను ఎంసిహెచ్ఆర్‌డికి పిలువడంతో వారు కమిటీని కలిసి తమ డిమాండ్లను వివరించారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఉన్న పరిస్థితిని కమిటీకి వివరించడంతో పాటు ప్రభుత్వం చేసిన పనులు, ధ్వంసం చేసిన పర్యావరణాన్ని ఆధారాలతో కమిటీకి అందజేసినట్లు స్టూడెంట్ యూనియన్ సభ్యులు తెలిపారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**బాపట్ల, ఏప్రిల్10, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగాపూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అధికారులకు ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో దిశ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కోఆర్డినేషన్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం పార్లమెంటు సభ్యులు అధ్యక్షతన



జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంటుసభ్యులు మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిధులతో చేపట్టిన పనులను అలసత్వం లేకుండాపూర్తి చేయాలని ఆయన అన్నారు. జిల్లాను అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిధులతో అమలు చేస్తున్న పథకాల న్నిటిని ప్రజలకు చేరువు చేయాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం 10 రకాల కార్యక్రమాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో పేదరికం నిర్మూలించడానికి జీరో పావర్టీని తీసుకు రావడానికి ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నారని ఆయన చెప్పారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద రాబోయే సంవత్సరంలో 76 లక్షల పని దినాలను కూలీలకు కల్పించడాని కి చర్యలు తీసుకోవాల ని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో నెలవారీగా లక్ష్యాలను పెట్టుకొని కూలీలకు పని దినాలు కల్పించాలని ఆయన చెప్పారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సిమెంట్ రోడ్లు, సిమెంట్ కాలువలు, బీ.టీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, గోకులాలు పాఠశాల ప్రహరీ గోడలు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో రహదారుల మరమ్మత్తులను ఈనెల 15వ తేదీలోగా పూర్తి చేయాలని ఆయన అధికారులు చెప్పారు. జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వేసవి సీజన్ దృష్ట్యా ఎక్కడ కూడా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలుగకుండా మే నెలలో మరొకసారి త్రాగునీటి పథకాలను నింపుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో అమృత ధరా మెగా ప్రాజెక్ట్ 3500 కోట్ల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆయన చెప్పారు.ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిధులతో మంజూరు చేసిన అభివృద్ధి పనులను పారదర్శకంగా అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. జిల్లాలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా రక్షిత మంచినీటి పథకాలను కృష్ణా జలాలు, సాగర కాలువల ద్వారా నింపడం జరిగిందని ఆయన చెప్పారు. బాపట్ల జిల్లాలో జరిగిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు 1.48 కోట్ల రూపాయల తో మూడు అంతస్తుల పాఠశాల భవనము మంజూరు చేశారని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కరించ డానికి ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రతి సోమవారం నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. వికలాంగులుమరియు గిరిజన ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రతి మూడవ శుక్రవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో త్రాగునీటి పథకాల మరమ్మత్తుల కోసం జలజీవన్ మిషన్ కింద 400 పనులు 149 కోట్ల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదన పంపామని ఆయన తెలియ జేశారు. జిల్లాలో ప్రజలకు త్రాగునీటి అవసరాల కోసం 455 గ్రామపంచాయతీలో 1091 త్రాగునీటి పథకాలను సాగర్ నీటితో నింపామని కలెక్టర్ తెలియజేశారు. జిల్లాలో గ్రామీణ్ 2.0 పథకం క్రింద గృహాలను నిర్మించ డానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ , జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, ప్రకాశం జిల్లా పరిషత్ సీఇఓ చిరంజీవి ,గుంటూరు జిల్లా పరిషత్ సీఇఓ బోసు, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు, గ్రామీణనీటి సరఫరా శాఖ ఎస్.సి అనంత రాజు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు, ఎమ్మెల్సీ కోదండరామ్, నైనాల గోవర్ధన్, ప్రతాప్ తదితరులు

# మేడిగడ్డ మరమ్మతు వద్దు..

## ప్రాణహిత చేవెళ్ల నిర్మాణమే ముద్దు

### నీటిపారుదలశాఖ మంత్రికి ఎమ్మెల్యే హరీశ్‌బాబు, ఎమ్మెల్సీ కోదండరాం వినతి

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లోని బ్యారేజిల మరమ్మతు కోసం నిధులు దుర్వినియోగం చేయొద్దని మేడిగడ్డ ఒక బ్లాక్ పునర్నిర్మాణం చేస్తే మరో బ్లాక్ కుంగిపోదనే ధీమా లేదని తుమ్మడిహట్టి వద్ద ప్రాణాహిత చేవెళ్ళప్రాజెక్టు నిర్మాణమే శ్రేయస్కరం అని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, ఎమ్మెల్సీ కోదండరామ్,తెలంగాణ జలసాధన సమితి కన్వీనర్ నైనాలగోవర్ధన్ ప్రాణహిత పరిరక్షణ వేదిక కన్వీనర్ కెవి ప్రతాప్ అన్నారు. జలసౌధలో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి సుదీర్ఘమైన వినతి పత్రం ఇచ్చి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో శంకుస్థాపనచేసి పెండింగ్‌లో పెట్టిన ప్రాజెక్టులను వెంటనే పూర్తిచేయాలని కోరారు. తుమ్మిడిహట్టి ,కుప్టి ప్రాజెక్టులు వెంటనే నిర్మించాలని కోరారు. 2008లో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రాణహిత బ్యారేజి కోసం శంకుస్థాపన చేసి ప్రాణహిత నుంచి ఎల్లంపల్లి వరకు 116కి.మి కాలువ తవ్వకానికి 1700కోట్లరూపాయలు వ్యయంచేశారని గుర్తుచేశారు. ప్రాణహిత ప్రాజెక్టును కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి పోలవరంకు నిధులు ఇచ్చినట్లు ఇవ్వాలని దీని కోసం తెలంగాణ ప్రభుత్వం తోపాటు కాంగ్రెస్‌పార్టీపెద్దలు కూడాచొరవ తీసుకోవాలని కోరారు. జవహర్‌లాల్‌నెహ్రూ (1950)నుంచి ప్రాణహిత ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని జలగం వెంగళరావు నుంచి అనేక ముఖ్యమంత్రులు ప్రాజెక్టు నిర్మాణం కోసం చొరవచూపారని గుర్తుచేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 23లక్షల ఎకరాల సాగుభూమి ఉండగా మూడున్నర లక్షల ఎకరాలు కూడా నీటి వసతి లేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. న్యూసదర్‌మాట్, కొమురంభీం, జగన్నాథపూర్,గొల్లవాగు, నీల్వాయి,ఎస్సారెస్పీ ఉత్తరం కాలువ,కడెం మందాకిని కాలువ తవ్వకం చేసి చెన్నూరు,బెల్లంపల్లి ,మంచిర్యాల ప్రాంతంకు నీరు అందించాలని నాలుగు దశాబ్దాలుగా ఈ ప్రతిపాదనలు అమలు చేయలేదని బిఆర్‌ఎస్‌పాలకులు నిర్లక్ష్యంచేశారని వారు ఆరోపించారు.

# 7వ తరగతి నుంచే సివిల్స్ ఓరియంటేషన్

**8 నుంచి జెఇఇ, నీట్ కోచింగ్**

**ప్రణాళికాబద్ధంగా ఎస్సీ గురుకులాల్లో బోధన**

**గతేడాది 181 మందికి ఎంబిబిఎస్..**

**38 మందికి ఐఐటీల్లో సీట్లు**

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు ఉన్నత చదువులకు వెళుతూ .. ఉన్నత పదవులను చేపడుతున్నారు. ప్రధానంగా ఎస్సీ గురుకులాల్లో ప్రణాళికాబద్ధంగా విద్యను అభ్యసిస్తున్నారు. ప్రాథమిక విద్యలోనే వారికి ఉన్నత విద్యపై ఆసక్తి కల్పిస్తున్నారు. ఉన్నత పదవులైన ఐఏఎస్ వంటి వాటికి వెళ్లడంతోపాటు సమాజానికి సేవ చేసే వైద్య వృత్తి, ఇంజనీరింగ్ కోర్సులను నేర్చుకోవడానికి ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న ఎస్సీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకి 7వ తరగతి నుంచే సివిల్స్‌కి సిద్ధం కావడానికి అవగాహన కల్పిస్తున్నారు. 7వ తరగతిలోనే విద్యార్థులకు ఉన్న ఐక్యూను పరిశీలించి.. ఎవరికైతే సమాజంపై అవగాహన ఉండి.. సమాజసేవ చేయాలనే కోరిక వారిలో ఉంటుందో.. అటువంటి వారిని గుర్తించి వారికి అప్పటి నుంచే సివిల్స్‌లో విజయం సాధించడం కోసం అవగాహనను కల్పిస్తున్నారు. సివిల్స్‌లో విజయం సాధించాలనుకునే వారికి 7వ తరగతి నుంచి వారిని ప్రత్యేకంగా కోచింగ్ ఇస్తూ తర్ఫీదు చేస్తున్నారు. సమాజంపై అవగాహన ఉండి వైద్య వృత్తిని చేపట్టాలనుకునే వారికి.. అలాగే ఇంజనీరింగ్ చేయాలనుకునే వారికి ప్రత్యేకంగా 8వ తరగతి నుంచే వారికి ప్రత్యేకంగా నీట్, జేఈఈపై శిక్షణను ఇప్పిస్తున్నారు. ఇలాంటి వారికి ప్రత్యేకంగా ఇంటర్మీడియట్ తరువాత వారిని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ(సీవోఈ)గా నిర్ణయించిన కాలేజీల్లో చేర్పించి వారికి మరింత తర్ఫీదును ఇస్తున్నారు.

రాష్ట్రంలోని ఎస్సీ గురుకుల జూనియర్ కాలేజీల్లో 36 సైన్స్ కాలేజీలను, 2 ఆర్ట్స్ కాలేజీలను సీఈవోగా గుర్తించి వాటిలో చదివే విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణను ఇప్పిస్తున్నారు. సీఈవోలో కూడా ప్రీమియర్ సీఈవో పేరుతో 7 కాలేజీలను గుర్తించి.. వాటిలో నీట్, జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్ సిలబస్‌ను బోధించడానికి బయటి నుంచి అత్యంత ప్రతిభావంతమైన ప్యాకల్టీని తీసుకొచ్చి విద్యార్థు లకు బోధన కొనసాగిస్తున్నారు. ఇలాంటి వాటిలో సబ్జెక్టును బోధించడానికి ఒకరిని కొనసా గిస్తుండగా.. వారు చదువుకొనే సమయంలో వారికి సందేహాలను తీర్చడానికి వారిని గైడ్ చేయడానికి మరో అధ్యాపకున్ని నియమించారు. ఇలాంటి బాగా చదువుకోవాలి.. అభివృద్ధిలోకి రావాలనుకునే వారికి ప్రత్యేకంగా శిక్షణను ఎస్సీ గురుకుల ఉన్నతాధికారుల పర్యవేక్షణలో జరుగుతోంది. ఇలాంటి శిక్షణను ఇవ్వడం వల్ల గత ఏడాది మంచి ఫలితాలు వచ్చినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. గత ఏడాదిలో 181 మందికి ఎంబిబిఎస్ సీట్లు సాధించారు. బీడీఎస్‌లో ఇద్దరికి బీఏఎంఎస్‌లో ముగ్గురు, బీహెచ్ఎంఎస్ ఇద్దరు సొంతం చేసుకున్నారు. ఇక దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐఐటీల్లో 38 మంది సీట్లు సాధించారు. ఎన్ఐటీల్లో మరో 56 మందికి సీట్లు రాగా.. త్రిపుల్ ఐటీ, జీఎఫ్‌టీఏలో 38 మందికి సీట్లు వచ్చాయి. ప్రత్యేకంగా నిర్వహించే ఫోరెన్సిక్ సైన్స్ పరీక్షలో నెగ్గి 8 మంది సీట్లు సాధించగా.. సెంట్రల్ యూనివర్సిటీ కామన్ ఎంట్రన్స్(సీయూఈటీ)లో 6 మంది వివిధ యూనివర్సిటీల్లో సీట్లు సాధించారు. అజీమ్‌ప్రేమ్‌జీ యూనివర్సిటీలోల 12 మంది విద్యార్థులు సీట్లు సాధించగా.. సీఎంఏలో 39 మంది సీట్లు సాధించారు.

# బలహీనవర్గాలకు ముద్ర యోజనతో ప్రయోజనం

**52 కోట్ల రుణాలకు రూ.33.54 లక్షల కోట్లు**

**కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి నాగరాజు**

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి ముద్ర యోజనతో సమాజంలో అణగారిన, బలహీనవర్గాలకు ప్రయోజనం చేకూరిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఎం.నాగరాజు వెల్లడించారు. పెద్ద సంఖ్యలో గ్రామీణ మహిళలు కూడా ఈ పథకం ద్వారా లబ్ధి పొందినట్లు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా 52 కోట్లకుపైగా రుణాలు మంజూరయ్యాయని, వీటి విలువ రూ. 33.54 లక్షల కోట్లు అని తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో ముద్ర యోజన పథకం చిన్నవారికి అండగా నిలుస్తోందన్నారు. ఈ పథకంలో భాగంగా ప్రజలు బ్యాంకుకు పూచీకత్తుగా ఆస్తులను తాకట్టు పెట్టాల్సిన అవసరం లేకుండానే రుణాలను పొందగలుగుతున్నారని తెలిపారు. సేవారంగాల్లో ఆదాయాన్ని ఆర్జించే చిన్న వ్యాపార సంస్థలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణాలను అందించేలా ఈ పథకాన్ని రూపొందించారని పేర్కొన్నారు. పీఎంఎంవై కింద, టర్మ్ రుణాలు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు రెండింటినీ కవర్ చేస్తూ, బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపె నీలు, మైక్రో ఫైనాన్స్ సంస్థలు సహా మెంబర్ లైండింగ్ ఇనిస్టిట్యూషన్స్ ఈ రుణాలను అందిస్తున్నాయని వివరించారు.

ప్రారంభంలో శిశు, కిశోర్, తరుణ్ అనే మూడు వర్గాల కింద ఔత్సాహిక వ్యాపారవేత్తలకు రూ.10 లక్షల వరకు రుణాలు అందించారన్నారు. అలాగే తరుణ్ కేటగిరీ కింద గతంలో రుణాలు తీసుకున్న రుణా లను విజయవంతంగా తిరిగి చెల్లించిన వ్యాపారుల కోసం కేంద్రం తరుణ్ ప్లస్ అనే కొత్త కేటగిరీని జోడించిందని చెప్పారు. అంతే కాకుండా రుణ పరిమితిని రూ.20 లక్షలకు పెంచిందని పేర్కొన్నారు. అర్హులైన వారికి సులభంగా రుణం అందించడమే కాకుండా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణాలు అందించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# వైయస్ భారతి పై అనుచిత వ్యాఖ్యల కేసులో చేబ్రోలు కిరణ్ అరెస్ట్

**మంగళగిరి,,ఏప్రిల్10,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి భారతి మీద సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన సోషల్ మీడియా యాక్టివిస్ట్ చేబ్రోలు కిరణ్ ను మంగళగిరి రూరల్ ఎస్ఐ వెంకట్, సిబ్బంది గురువారం అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. తొలుత ఇబ్రహీంపట్టణంలో చేబ్రోలు కిరణ్ అరెస్టు చేసి మంగళగిరిలో రూరల్ స్టేషన్ కు తీసుకువచ్చి అనంతరం గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయానికి



తరలించారు. కాగా వైయస్ భారతి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు టిడిపి అధిష్టానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అతనిని పార్టీ నుండి కూడా సస్పెండ్ చేసింది. చేబ్రోలు కిరణ్ ను అరెస్టు చేయమని పోలీస్ అధికారులకు ఆదేశించగా చేబ్రోలు కిరణ్ ను పోలీసులు అరెస్ట్ చేశారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** పట్టణంలోని పల్నాడు రోడ్డు రెడ్డి నగర్‌లో వేంచేసియున్న అభయాంజనేయస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి సభ్యుల ఆహ్వానం మేరకు స్వామి వారిని డాక్టర్ గోపిరెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి దేవాలయం 23వ వార్షికోత్సవ



తిరునాళ్ళకు కమిటి సభ్యులు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయటం సంతోషమన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఆలయాన్ని నిర్వహిస్తూ భగవంతునిఆశీస్సులు భక్తులకు అందించే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆంజనేయస్వామి కృపాతో అన్నీ వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కి ఈ సందర్భంగా కమిటి సభ్యులు ఘనంగా సత్కారించారు. వారివెంట పార్టీ నాయకులు , స్ధానిక పెద్దలు ఉన్నారు.

# ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలకు అంబర్‌పేట్‌లో తాత్కాలిక విడిది

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విపత్తుల నిర్వహణకు ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలకు చేదోడువాదోడుగా వుంటున్న ఎన్‌డిఆర్‌ఎఫ్‌కు అంబర్‌పేట్‌లోని పోలీసు శిక్షణా కేంద్రంలో నాలు గేళ్ల పాటు తాత్కాలిక విడిది కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 150 మంది సభ్యులతో కూడిన మూడు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు అంబర్‌పేట్ లోని పోలీసు శిక్షణా కేంద్రంలో వుంటాయి. ప్రస్తుతం ఈ బృందాలు ఎపిలోని విజయవాడ కేంద్రంగా వున్న ఎన్‌డిఆర్‌ఎఫ్ పదవ బెటాలియన్‌కు అనుబంధంగా పని చేస్తున్నాయి. అయితే తెలంగాణలో ఏమైనా విపత్తులు సంభవిస్తే విజయవాడ నుంచి రాకపోకలు సాగించడం ఇబ్బందిగా వుండడంతో హైదరాబాద్‌లో విడిది కావాలని ఎన్‌డిఆర్‌ఎఫ్ అధికారులు సర్కారును కోరగా షేక్‌పేట్‌లో ప్రభుత్వ భవనాన్ని కేటాయించారు. అయితే అది చిన్నది కావడంతో మరింత పెద్దది కావాలని ఆ విభాగం కో రడంతో అంబర్‌పేట్‌లోని పోలీసు శిక్షణా కేంద్రంలో తాత్కాలిక బసను ఏర్పాటు చేశారు. కాగా ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాల కోసం శంషాబాద్‌లోని హమీదుల్లానగర్‌లో శా శ్వతంగా ఒక ప్రాంగణం ఏర్పాటు చేయనున్నారు. అప్పటి వరకు వీరంతా అంబర్‌పేట్‌లోని పోలీసు శిక్షణా కేంద్రంలో వుంటారు. ఈ మేరకు హోం శాఖ ప్రత్యేక కా ర్యదర్శి రవి గుప్తా గురువారం నాడు ఆదేశాలు జారీ చేశారు.

# శ్రీచైతన్య విద్యాసంస్థల బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రపంచ చెస్ ఛాంపియన్ గుకేష్ దొమ్మరాజు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ఆసియాలో అతిపెద్ద విద్యా సంస్థలలో ఒకటైన శ్రీచైతన్య ఎడ్యుకేషనల్ గ్రూప్, భారతీయ చెస్ గ్రాండ్ మాస్టర్, ప్రపంచ చెస్ ఛాంపి యన్ అయిన గుకేష్ దొమ్మ రాజును తన బ్రాండ్ అంబా సిడర్‌గా నియ మించుకుంది. ఈ భాగస్వామ్యం దేశ వ్యాప్తంగా జేఈఈ, నీట్ ఛాంపియన్లను అత్యధికంగా అం దించే లక్ష్యంతో శ్రీచైతన్య, ఇన్ఫినిటీ లెర్న్ ఈ నిర్ణయం తీసుకున్నాయి. అతిచిన్న వయస్సులో ప్రపంచ చెస్ ఛాంపియన్ గా గుర్తింపు పొందిన గుకేష్ జేఈఈ, నీట్ అభ్యర్థులతో సుస్థిరమైన స్ఫూర్తిని కలిగించే భావాలను నింపగలడు. జేఈఈ, నీట్ అభ్యర్థులకు మెంటర్‌గా మారి, విజయం సాధించేందుకు కావలసిన వ్యూహాలతోపాటు ఒత్తిడి నిర్వహణ పద్ధతులపై మార్గదర్శకుడిగా ఉంటాడు. ఈ ప్రకటనపై ఇన్ఫినిటీ లెర్న్ సహ వ్యవస్థాపకురాలు, శ్రీచైతన్య గ్రూప్ సీఈవో, డైరెక్టర్ సుష్మ బొప్పన మాట్లాడుతూ.. ప్రపంచ చెస్ ఛాంపియన్ గుకేష్ దొమ్మరాజును శ్రీచైతన్య బ్రాండ్ అంబాసిడర్ స్వాగతిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము..

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**-రూ.25లక్షల విలువైన 36 ద్విచక్రవాహనాలు స్వాధీనం**

**- డిఎస్‌పి శ్రీనివాసరావు**

భట్టిప్రోలు(నిజాంపట్నం), ఏప్రిల్ 10, ప్రభాతవార్త: అంతరాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసి రూ.25లక్షల విలువైన 36 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్న ఘనత రేపల్లె డివిజన్ పోలీస్‌లకు దక్కుతుందని డిఎస్‌పి ఎ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన భట్టిప్రోలు పోలీస్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాపట్ల ఎస్‌పి తుషార్‌డూడి ఆదేశాలతో ద్విచక్రవాహనాల దొంగల ముఠాను పట్టుకునేందుకు వేమూరు సిఐ పి వీరాంజనేయులు, రేపల్లె



రూరల్ సిఐ సురేష్‌బాబు, భట్టిప్రోలు ఎస్ఐ శివయ్య, చెరుకుపల్లి ఎస్ఐ అనిల్‌కుమార్‌లతో కలిసి ప్రతే ్యక బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ బృందం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అంతరా ష్ట్ర దొంగలముఠాను పట్టుకోగలిగారన్నారు. భట్టిప్రోలు గ్రామంలో యేసన్న మందిరం వద్ద ఒక ఇంటి పంచలో పెట్టి ఉన్న ద్విచక్రవాహనం చోరీకి గురైందని ఆయన తెలిపారు. తెనాలికి చెందిన పి శివశంకర్ ద్విచక్రవాహనాలను దొంగిలించి చెరుకుపల్లి మండలం కనగాలకు చెందిన పి నాగబాబు, భట్టిప్రోలు మండలం ఐలవరంకు చెందిన డి తేజ వెంకటశివనాగ విజయకుమార్‌ల ద్వారా దాచిపెట్టాడన్నారు. బాపట్ల జిల్లాలో 5 మోటార్ సైకిళ్ళు, గుంటూరు జిల్లాలో 4, నెల్లూరు జిల్లాలో5, ప్రకాశం జిల్లాలో 6, కృష్ణా జిల్లాలో 10, కర్నూలు జిల్లాలో 1, తూర్పుగోదావరి జిల్లాలో 2, తెలంగాణాలో 2 మొత్తం 36 మోటార్ సైకిళ్లను దొంగతనం చేశాడన్నారు. మోటార్ సైకిళ్ల విలువ సుమారు రూ.25లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితులను అరెస్ట్ చేశామన్నారు.

# షోషకాహార తెలంగాణ లక్ష్యంగా పని చేయాలి

**అంగన్‌వాడీ కేంద్రాలకు నాసిరకం సరుకులు సరఫరా చేస్తే సహించం**

**చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో టీచర్లు, హెల్పర్ల పాత్ర గొప్పది: సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క**



**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** పోషకాహార తెలంగాణ లక్ష్యంగా సిబ్బంది పని చేయాలని,అంగన్ వాడీ కేంద్రాలు పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా చరన్యలు తీసకోవాలని పంచాయితీరాజ్, మహిళాశిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం అంగన్ వాడీలపై ఆమె సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అంగన్ వాడీ సెంటర్లకు గ్రేడింగ్‌లు ఇస్తామని, మంచి గ్రేడింగ్‌లు సాధించిన సెంటర్లకు, సిబ్బందికి, జిల్లా అధికారులకు అవార్డులు ఇస్తామన్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో అన్ని కేంద్రాలు చిన్నారులతో కళకళాడాలన్నారు. చిన్నారులు లేరనే సాకు చెప్పడం సరికాదని,కనీసీ సెంటర్‌లో 20 మంది చిన్నారులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారులు లేని అంగన్‌వా కేంద్రాలను డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలించారని ఆదేశించారు. అదే విధంగా అంగన్ వాడికి సరఫరా చేసే సరుకుల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బడి బాట తరహాలోనే మీరు గ్రామాల్లో చిన్నారులను గుర్తించి అంగన్ వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. 30 అంగన్ వాడీ కేంద్రాల్లో అసలు పిల్లలు లేరని,198 కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య లోపే ఉందని, 586 కేంద్రాల్లో 10లోపే చిన్నారులు ఉన్నారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం చిన్నారుల సంక్షేమంపై వందల కోట్లు ఖర్చు చేస్తోందని, మీరు సీరియస్ ఉంటేనే ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయని, అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య పెంచే బాధ్యత మీదే అన్నారు. కంది పప్పు కొనుగోలు విషయంలో సొంత నిర్ణయాలు ఎందుకు తీసుకున్నారు ? ఈ టెండర్ విధానాన్ని ఎందుకు పాటించలేదు? మీ తప్పుల కారణంగా మేము విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని జిల్లాల్లో అధికారులు పాత కాంట్రాక్టర్లకే కందిపప్పును నామినేషన్ పద్ధతిలో ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందో చెప్పాలన్నారు. పాత కాంట్రాక్టర్లకు నామినేషన్ పద్ధతిని నిలిపివేసి ఈ టెండర్ విధానాన్ని అవలంబించాలని, కలెక్టర్ నేతృత్వంలో డిస్ట్రిక్ట్ ప్రొక్యూర్‌మెంట్ కమిటీ ద్వారా టెండర్లు పిలవాలన్నారు. సామ్,మాక్ చిన్నారులను గుర్తించి రిపోర్టు చేయాలన్నారు. మీకు చెడ్డపేరు వస్తుందని పోషకాహార లోపాన్ని దాచిపెడితే సమాజానికి నష్టం వాటిల్లు తుందన్నారు. పిల్లల అమ్మకాలు బాల్యవివాహాలు, నిబంధనలకు విరుద్ధంగా జరిగితే దత్తలపై దృష్టి సారించాలన్నారు. పరిశుభ్రత, పౌష్టికాహారంలో అంగన్ వాడీ కేంద్రాలు నెంబర్ 1గా నిలవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు గ్రేడింగ్ ఇచ్చిన విధంగానే మేము కూడా జిల్లాలకు గ్రేడింగ్ ఇస్తామని, ఎక్కువ గ్రేడింగ్ ఉన్న జిల్లాల్లో అనుసరిస్తున్న వి ధానాలను ఇతర జిల్లాల్లో అమలు చేస్తామన్నారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్ల పాత్ర చాలా గొప్పదన్నారు.అంగన్‌వాడీ కేంద్రాలకు సరపరా అయ్యే సరుకుల్లో నాణ్యత లోపిస్తే సదరు కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెడతామని మంత్రి సీతక్క హెచ్చరించారు. సామా జిక దురాచారాలను, రుగ్మతలను పారదోలే విధంగా అంగన్‌వాడీ కేంద్రాలు పని చేయాలన్నారు. మహిళలపై దాడులు వెలుగు చూసిన వెంటనే జిల్లా సంక్షేమ అధికారులు కేసులు బుక్ చేయించాలని, బాధితులకు భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు. సమావేశంలో మహిళా శిశుసంక్షేమశాఖ కార్యదర్శి అనితారామచంద్రన్, డైరెక్టర్ కాంతివెస్లీ జిల్లాసంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

11-4pg10.qxd:11-4pg10.qxd 01/01/01 9:30 AM Page 1



ఆట



# బిల్లీ జీన్ కింగ్ కప్‌లో భారత్ తొలి విజయం

## హైదరాబాదీ అమ్మాయి రష్మిక గెలుపు

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక బిల్లీ జీన్ కింగ్ కప్ ఆసియా ఓసియానియా గ్రూప్-1 మహిళల టీమ్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్ ఖాతాలో తొలి విజయం చేరింది. తొలి రోజు న్యూజిలాండ్ చేసిలో 1-2తో ఓడిపోయిన భారత్ వెంటనే తేరుకుంది. థాయ్‌లాండ్ జట్టుతో జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో టీమిండియా 2-1తో గెలుపొందింది. భారత్‌కు తొలిసారి ప్రతినిధ్యం వహిస్తున్న హైదరాబాదీ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక థాయ్‌లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ శుభారంభం అందిింది. ప్రపంచ 170వ ర్యాంకర్, థాయ్‌లాండ్‌కు చెందిన లానియానా తారారుడితో జరిగిన తొలిన సింగిల్స్‌లో ప్రపంచ 345వ ర్యాంకర్ రష్మిక 6-2, 6-4తో సంచలన విజయం సాధించింది. 75 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రష్మిక నాలుగు ఏస్‌లు సంధించింది తన సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను నాలుగు సార్లు బ్రేక్ చేసింది. కాగా రెండో మ్యాచ్‌లో భారత్‌కు నిరాశే ఎదురైంది. భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న మరో హైదరాబాదీ అమ్మాయి యామలపల్లి సహజ మూడో సెట్‌లో గాయం కారణంగా వైదొలగింది. థాయ్‌లాండ్‌కు చెందిన మనాన్‌చాయతో జరిగిన మ్యాచ్‌లో సహజ తొలి సెట్‌ను 3-6తో కోల్పోయింది. రెండో సెట్‌ను టైబ్రేక్‌లో 7-6 (7/3)తో సొంతం చేసుకుంది. మూడో సెట్‌లో సహజ 0-1తో వెనుబడిన దశలో గాయం కారణంగా తప్పుకుంది. ఫలితంగా థాయ్‌లాండ్ స్కోరును 1-1తో సమం చేసింది. ఇక నిర్ణయక మూడో మ్యాచ్‌లో అంకిత రైనా-ప్రార్థన తొంబారే ద్వయం సత్తా చాటుకుంది. థాయ్‌లాండ్ ద్వయం పింగ్ టార్న్-పట్‌చారిన్‌తో జరిగిన డబుల్స్‌లో అంకిత-ప్రార్థన 7-6 (7/3), 3-6, 10-3తో సూపర్ టైబ్రేక్‌లో గెలిచి భారత్‌కు 2-1తో విజయాన్ని ఖరారు చేసింది.



# ఆర్య-రుద్రాంక్ష్ జోడీకి రజతం

## షూటింగ్ వరల్డ్ కప్‌లో భారత్ ఖాతాలో ఏడో పతకం

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత్ ఖాతాలో 7వ పతకం చేరింది. దీంతో ఇప్పటి వరకూ భారత్‌కు 4 స్వర్ణాలు, 2 రజతాలు, ఒక కాంస్యతంలో కలిపి 7 పతకాలతో రెండో స్థానంలో ఉంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే అర్జెంటీనాలో జరిగిన 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో ఆర్య బోర్సే-రుద్రాంక్ష్ బాలాసాహెబ్ పాటిల్ జోడీ రజత పతకం సొంతం చేసుకుంది. ఫైనల్లో ఆర్య-రుద్రాంక్ష్ ద్వయం 9-17 పాయింట్ల తేడాతో చైనాకు చెందిన జిఫె వాంగ్-బుహాన్ సాంగ్ జోడీ చేతిలో ఓడిపోయింది. కాంస్య పతక మ్యాచ్‌లో భారత్ జంట నర్మద నితిన్ రాజు-అర్జున్ బబూటా 13-17 పాయింట్ల తేడాతో అర్జెంటీనా జంట ఫెర్నాండా రుసో-మార్సెలో జాలియన్ గిటిరెజ్ చేతిలో ఓడిపోయింది. మహిళల ట్రాప్ ఈవెంట్‌లో భారత్ షూటర్లు నిరాశపరిచారు. నీరూ 115 పాయింట్లతో 12వ స్థానంలో, ప్రగతి దూబె 110 పాయింట్లతో 17వ స్థానంలో, భవ్య త్రిపాఠి 106 పాయింట్లతో 26వ స్థానంలో నిలిచారు. పురుషుల ట్రాప్ ఈవెంట్‌లోనూ భారత్ షూటర్లు ఎవరూ ఫైనల్‌కు చేరలేకపోయారు. జోరావర్ సింగ్ సంధూ 119 పాయింట్లతో ఏడో స్థానంలో, పృథ్వీరాజ్ 117 పాయింట్లతో 16వ స్థానంలో, లక్షయ్ 115 పాయింట్లతో 21వ స్థానంలో నిలిచారు. అయితే టాప్-6లో నిలిచిన వారు మాత్రమే ఫైనల్‌కు అర్హత సాధిస్తారు.







### బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో

# సింధు శుభారంభం

## ఇంటిదారి పట్టిన ఆకర్షి, అనుపమ, మాళవిక

## పురుషుల సింగిల్స్‌లో ఫైనల్‌కు కిరణ్, ప్రియాన్షు

**న్యూఢిల్లీ:** ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో భారత్ స్టార్ షట్లర్ పివి సింధు శుభారంభం చేసింది. చైనాలో జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 17వ ర్యాంకర్ సింధు 21-15, 21-19తో ప్రపంచ 36వ ర్యాంకర్, ఇండోనేషియాకు చెందిన ఎస్తర్ నురుమి వోర్డోయోపై గెలిచింది. 44 నిముషాల పాటు సాగిన ఈ పోరులో వరుస గేమ్‌ల్లో విజృంభిన సింధు 19 ఏళ్ల ప్రత్యర్థికి ఏ మాత్రం అవాకశాం ఇవ్వలేదు. ఇక ప్రి క్వార్టర్ ఫైనల్లో సింధు వరల్డ్ నాలుగో ర్యాంకర్ జపాన్‌కు చెందిన అకానె యామగుచితో తలపడనుంది. ఇక ఇతర మ్యాచ్‌ల్లో ఆకర్షి కశ్యప్, అనుపమ ఉపాధ్యా, మాళవిక బన్సోద్ ఓటమి పాలై ఇంటిదారి పట్టారు. ఆకర్షి 13-21, 7-21తో నప్రపంచ మూడో ర్యాంకర్, చైనాకు చెందిన హాన్ యూ చేతిలో ఓటమి చెందింది. ఇక అనుమ 13-21, 14-21తో ప్రపంచ 13వ ర్యాంకర్, థాయ్‌లాండ్‌కు చెందిన రచనోక్ ఇంతనోన్ చేతిలో పరాజయం పాలైంది. అలాగే మాళిక 14-21, 8-21తో చైనాకు చెందిన గావ్ ఫెంగ్ జై చేతిలో ఓడింది. కాగా పురుషుల సింగిల్స్‌లో భారత్ స్టార్ ఆటగాళ్లు లక్ష్యసేన్, హెచ్‌ఎస్ ప్రణయ్ తొలి రౌండ్‌లోనే పరాజయం పాలవగా, కిరణ్ జార్జి, ప్రియాన్షు రజావత్ ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరారు. తొలి రౌండ్‌లో లక్ష్యసేన్ 18-21, 10-21తో చైనీస్ తైపీకి చెందిన లీ చయ్ హౌ చేతిలోను, ప్రణయ్ 16-21, 21-12, 11-21తో చైనాకు చెందిన జూ గువాంగ్ లూ చేతిలో పరాజయం చెందారు. కిరణ్ జార్జి 21-16, 21-8తో కజకిస్తాన్‌కు చెందిన దిమిత్రి పనారిన్‌పై, ప్రియాన్షు 29-22, 21-12, 21-10తో థాయ్‌లాండ్‌కు చెందిన వాంగ్ చరోయెన్‌పై విజయం సాధించారు. అలాగే మహిళల డబుల్స్‌లో ప్రియా-శ్రుతి మిశ్రా జోడీ 11-21, 13-21తో చైనా జోడీ షూ యెన్ సంగ్-చైన్ హుయి యూ చేతిలో ఓడింది. పురుషుల డబుల్స్‌లో హరిహరన్-రూబన్ ద్వయం 21-3, 21-12తో శ్రీలంక జంట మధుక దులంజన, లహిరు వీరసింఘెపై గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్‌కు అర్మత సాధించగా, పృధ్వీ-సాయి ప్రతీక్ జంట 19-21, 12-21తో చైనా ద్వయం చై సింయాంగ్ చైవాంగ్-చీలిన్ చేతిలో ఓడి టోర్నీ నుండి నిష్క్రమించింది.

# కొత్త జట్లలో జోష్

## దంచికొడుతున్న ప్లేయర్లు.. ఫ్రాంచైజీల అంచనాల తారుమారు











**ఢిల్లీ:** వద్దనుకున్న ఫ్రాంచైజీలు అసూయపడేలా పలువురు ప్లేయర్లు దంచి కొడుతున్నారు. ప్రస్తుత ఐపీఎల్ మ్యాచ్‌ల్లో అద్భుతాలు సృష్టిస్తున్నారు. ఈ సీజన్‌కు సంబంధించి జరిగిన వేలంలో పాత ఫ్రాంచైజీలు వద్దని వదిలేసిన వారే ఇప్పుడు తాము చేరిన కొత్త జట్లలో సత్తా చూపుతున్నారు. అంతటితో ఆగకుండా పాత జట్ల నిర్వాహకులు అసూయపడేలా ఆడుతున్నారు. తమ ఆటలో జోష్ పెంచి అదరగొడుతున్నారు. కోల్‌కతా నైట్ రైడర్స్ గత ఏడాది టైటిల్ గెలుచుకోగా, ఆ జట్టును నడిపించిన శ్రేయస్ అయ్యర్‌ను మేనేజ్‌మెంట్ పక్కన పెట్టింది. దీంతో 2025 మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ అతడిని రూ.26.50 కోట్లకు దక్కించుకుంది. అంతే కాదు సారథ్య బాధ్యతలు ఇచ్చింది. ఇప్పటి వరకు పంజాబ్ మూడు మ్యాచుల్లో రెండింటిలో విజయం సాధించింది. తొలి మ్యాచ్‌లో శ్రేయస్ సెంచరీ జస్ట్ మిస్ అయింది. రెండో మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ చేశాడు. మూడో మ్యాచ్‌లో కాస్త నిరాశపరిచినా, తొలి రెండు మ్యాచుల్లో నాటౌట్‌గా నిలవడం గమనార్హం. ఇక మూడో మ్యాచ్‌లో (రాజస్థాన్‌పై) ఐదు బంతుల్లో 10 పరుగులు చేసి ఔటయ్యాడు. గత సీజన్‌లో 15 మ్యచుల్లో 351 పరుగులు చేసిన అయ్యర్, ఇప్పుడీ ఎడిషన్‌లో మూడింట్లోనే 159 పరుగులు రాబట్టాడు. అలాగే గత సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడిన అజింక్య రహానె ఇప్పుడు కోల్‌కతా నైట్‌రైడర్స్ కెప్టెన్‌గా మారాడు. ఇప్పుడు ఓపెనర్‌గా శుభారంభం ఇస్తున్నారు. నాలుగు మ్యాచుల్లోనే గత సీజన్‌తో పోలిస్తే సగం పరుగులు (123) సాధించాడు. దీంతో ఇప్పుడు సీఎస్కే ఎందుకు వదులుకున్నామోనని బాధపడుతుంది. ఎందుకంటే మిడిలార్డర్‌లో చెన్నైకు సరైన ప్రత్యామ్నాయమే లేకుండా పోయింది. ఇక సూపర్ స్టార్టర్ మిచెల్ ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌కు మిచెల్ మార్ష్ సూపర్ స్టార్ట్‌లను ఇస్తున్నాడు. నాలుగు మ్యాచుల్లో 184 పరుగులు సాధించాడు. డికాక్‌ను కాదని మిచెల్ తీసుకున్న ఎల్ఎస్‌జీ జట్టుకు కలిసివచ్చిందని చెప్పాలి. అతడు బౌలింగ్ కూడా మరోసానుకూలాంశం. గత ఏడాది దిల్లీ తరఫున ఆడిన అతడు, కేవలం 4 మ్యాచుల్లో 61 పరుగులు చేశాడు. ఆ టీమ్ రిటైన్ చేయడం వల్ల ఇప్పుడు లక్నోలోకి వచ్చి అదరగొడుతున్నాడు. అలాగే దాదాపు ఆరేళ్ల పాటు, రాజస్థాన్ రాయల్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన జోస్ బట్లర్‌ను ఈసారి గుజరాత్ టైటాన్స్ తీసుకుంది. ఇప్పటి వరకు జరిగిన మ్యాచుల్లో తన వంతు న్యాయం చేస్తున్నాడు. ఇప్పటికే 166 పరుగుల రాబట్టాడు. దీంతో గుజరాత్ అభిమానుల్లో ఫుల్ జోష్ నింపుతున్నాడు. ఆర్ఆర్ టీమ్ ఆలోచించుకునే విధంగా చేస్తున్నాడు. కాగా గత సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఆడిన నితీశ్ రాణా కేవలం రెండు మ్యాచులు ఆడి 42 పరుగులు సాధించాడు. ఆ టీమ్ వదిలేయడం వల్ల హర్ట్ అయ్యాడు. ఆ తర్వాత మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ గూటికి చేరాడు. అయితే తొలి రెండు మ్యాచుల్లో ఫెయిల్ అవ్వడం వల్ల విమర్శలు ఎదుర్కొన్నాడు. కానీ రీసెంట్‌గా చెన్నైపై 81 పరుగులు చేశాడు. దూకుడుగా ఆడేందుకు ప్రయత్నిస్తున్నాడు. మొత్తానికి ఈ ఐదుగురు ప్లేయర్లను ఎందుకు వదులుకున్నామోనని పాత ఫ్రాంఛైజీలు బాధపడుతుండటం గమనార్హం.



### ఐసిసి మహిళల వన్డే వరల్డ్ కప్

# క్వాలిఫయర్‌లో బంగ్లాదేశ్ గెలుపు

## 178 రన్స్ తేడాతో థాయ్‌లాండ్ చిత్తు

**న్యూఢిల్లీ:** నఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయర్-2025 టోర్నమెంట్‌లో థాయ్‌లాండ్ చిత్తుగా ఓడింది. 178 పరుగుల భారీ తేడాతో బంగ్లాదేశ్ అఖండ విజయం సాధించింది. లాహోర్‌లో గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 3 వికెట్లు నష్టానికి 271 పరుగులు చేసింది. కెప్టెన్ నిగార్ సుల్తానా 80 బంతుల్లో 101 పరుగులు, 15 ఫోర్లు, ఒక సిక్స్‌తో విధ్వంసకర శతకంతో విరుచుకుపడింది. అలాగే షర్మిన్ అక్తర్ 126 బంతుల్లో 94 రన్స్, 11 ఫోర్లు చేసి సెంచరీకి చేరువై అజేయంగా నిలిచింది. ఓపెనర్ ఫర్జానా హక్ 53 పరుగులతో అర్థ సెంచరీ చేసి రాణించింది. అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన పసికూన థాయ్‌లాండ్ బంగ్లా స్పిన్నర్లు ఫహిమ ఖాతూన్ (8.5-1-21-5), జన్నతుల్ ఫిర్దౌస్ (5-3-7-5) చెలరేగడంతో 23.5 ఓవర్లలో 93 పరుగులకే కుప్పకూలింది. థాయ్ ఇన్నింగ్స్‌లో కేవలం ముగ్గురు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. చనిద 22 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఈ గెలుపుతో బాంగ్లాదేశ్ వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌లో బోణీ కొట్టింది.

# రూ.వెయ్యి కోట్ల ల్యాప్‌టాప్ ప్లాంట్

**చెన్నై, ఏప్రిల్ 10:** ఎలక్ట్రానిక్స్ తయారీ సేవల దిగ్గజం డిక్సన్ టెక్నాలజీస్, చెన్నైకి దగ్గర్లోని ఒరగాడంలో రూ.వెయ్యి కోట్లతో ప్లాంటును ఏర్పాటు చేయనుంది. దీనితో ప్రాంతీయంగా 5వేల పైచిలుకు ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా. ప్లాంట్ నెలకొల్పడానికి సంబంధించి తమిళనాడు ప్రభుత్వంతో కంపెనీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్లాంటులో ఇతర కంపెనీల కోసం ల్యాప్‌టాప్‌లు, ఆల్ ఇన్ వన్ పర్సనల్ కంప్యూటర్లు మొదలైన వాటిని ఉత్పత్తి చేయనుంది. ఇందులో త్వరలోనే హెచ్‌పి ల్యాప్‌టాప్‌ల తయారీ ప్రారంభమవుతుందని తమిళనాడు పరిశ్రమల శాఖ మంత్రి టిఆర్‌బి రాజా తెలిపారు. తమిళనాడు ప్రభుత్వం 100 బిలియన్ డాలర్ల ఎలక్ట్రానిక్స్ తయారీ వ్యవస్థను నిర్మించడంపై దృష్టిపెట్టిన నేపథ్యంలో ఇది ప్రాధాన్యం సంతరించుకుంది. డిక్సన్ టెక్నాలజీస్



1993లో ఏర్పాటైంది. శాంసంగ్, షావోమీ, మోట రోలా, బోట్, వన్ ప్లస్ తదితర సంస్థల కోసం కాంట్రాక్ట్ తయారీ సేవలను అందిస్తోంది.

# ట్రంప్‌పై ఇన్‌సైడర్ ట్రేడింగ్ ఆరోపణలు!

**వాషింగ్టన్, ఏప్రిల్ 10:** భాగస్వామ్య దేశాలపై విధిం చిన సుంకాలను 90 రోజుల పాటు నిలిపి వేస్తున్నట్లు ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. మొదటినుంచీ వెనక్కి తగ్గేది లేదంటూ ప్రకటనలు చేసిన ఆయన, ఒక్క చైనా మినహా మిగిలిన దేశాలకు తాత్కాలిక ఊరట కల్పించారు. ఈ నేపథ్యంలో అమెరికా స్టాక్ మార్కెట్లు దూసుకెళ్లాయి. అయితే, సుంకాల మినహాయింపు ప్రకటన కంటే ముందు ట్రంప్ సామాజిక మాధ్యమాల్లో పెట్టిన పోస్టు వివాదానికి కారణమైంది. ఆయన ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడ్డారంటూ డెమొక్రట్లు ఆరోపిస్తున్నారు. వివిధ దేశాలపై సుంకాల వాయిదా ప్రకటనకు ముందు ఉదయం డొనాల్డ్ ట్రంప్ ట్రూత్ సోషల్‌లో అధికారిక హ్యాండిల్ నుంచి కొన్ని పోస్టులు పెట్టారు. బి కూల్: అంతా సక్రమంగా జరుగుతుంది. అమెరికా ఇంతకుముందుతో పోలిస్తే మరింత మెరుగుగ్గా రాణిస్తుంది అని తొలుత ఓ పోస్ట్ పెట్టారు. కాసేపటి తర్వాత కొనుగోలుచేయడానికి ఇదే సరైన సమయం అంటూ మరో పోస్ట్‌పెట్టారు. చివర్లో దీరిగి అని జోడించారు. డొనాల్డ్ ట్రంప్‌మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ కార్పొరేషన్‌ను డీజేటీగా వ్యవ హరిస్తారు. సుంకాలపై ట్రంప్ అనూహ్య నిర్ణయం అక్కడికి కొన్ని గంటల తర్వాత సుంకాలపై డొనాల్డ్ ట్రంప్



తన నిర్ణయం వెలువరించారు. ఈనేపథ్యంలో అమెరికా టెక్ సూచి అయిన నాస్‌డాక్ 12శాతం మేర రాణించింది. ఎస్‌అండ్‌పీ 500సూచి 9.5శాతం, డోజోన్స్ 8శాతం మేర లాభపడ్డాయి. డొనాల్డ్ ట్రంప్‌నకు చెందిన మీడియా కంపెనీ షేర్లు భారీగా పెరిగి 22.67శాతం మేర లాభాల్లో ముగిశాయి. ఈ కంపెనీలో ట్రంప్‌నకు 53శాతం మేర వాటా ఉంది. దీంతో ఆయన వ్యక్తిగత సంపద 415 మిలియన్ డాలర్ల మేరకు పెరిగింది. ఈ మీడియా సంస్థను ట్రంప్ కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ నిర్వహిస్తున్నారు. కొన్ని గంటల తర్వాత టారిఫ్‌లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటిం చడం, ఆపై అమెరికా స్టాక్ మార్కెట్లు రాణించడం గమనార్హం. ఇన్‌సైడర్ ట్రేడింగ్ అంటున్న డెమొక్రట్లు ఈ నాటకీయ పరిణామాలపై డెమొక్రట్ సెనేటర్ ఆడమ్ స్కిఫ్ తొలుత దీనిపై గళమెత్తారు. ట్రంప్ ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడ్డారని లేదా మార్కెట్ అవతవకలకు పాల్పడ్డారంటూ ఆరోపించారు. దీనిపై విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని పేర్కొ న్నారు. తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఇదంతా చేస్తున్నారంటూ వర్జీనియాకు చెందిన మరో సెనేటర్ టిమ్ కైన్ ఆరోపించారు. మరికొందరు డెమొక్రట్లు సైతం ఇదేతరహా అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలో ట్రంప్ పోస్ట్‌ను కామర్స్ సెక్రటరీ హోవర్డ్ లుట్నిక్ సమర్థించారు. అమెరికా గొప్ప దేశం అని చెప్పడం ఆయన ఉద్దేశమని పేర్కొన్నారు.

# ఇంటర్నేషనల్ బ్రాండ్‌గా పతంజలి!

**ముంబై, ఏప్రిల్ 10:** యోగా గురువు స్వామి రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ కృషి కారణంగా పతంజలి ఆయుర్వేదం ఇప్పుడు దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కొత్త వ్యూహాలతో ముందుకు వస్తోంది. పతంజలి ఆయుర్వేదం భారతీయ సాంప్రదాయ వైద్యం ఆయుర్వేదాన్ని ప్రోత్సహించే ప్రపంచ శక్తిగా అవతరించింది. ప్రపంచవ్యాప్తంగా సాంప్రదాయ ఆయుర్వేద జ్ఞానాన్ని వ్యాప్తి చేయాలనే కలను నెరవేర్చడంలో సంస్థ ముఖ్యమైన చర్యలు తీసుకుంటోంది. పతంజలి విదేశాల్లో ప్రజాదరణ పొందటానికి కారణం స్వదేశీ బ్రాండ్‌గా దానికి ఉన్న గుర్తింపు. పతంజలి కంపెనీ కేవలం ఒక వ్యాపారం మాత్రమే కాదని, మొత్తం సమాజం, మానవ సంక్షేమం పట్ల బాధ్యత వహించాలని యోగా గురువు స్వామి రాందేవ్ అన్నారు. ఇప్పుడు అది ఒక ఉద్యమంగా ముందుకు సాగుతోంది. రాందేవ్ మాట్లాడుతూ, పతంజలి ఉత్పత్తులు ప్రజలు సహజ జీవనశైలిని అలవర్చుకునేలా ప్రోత్సహిస్తాయి. విదేశాల్లోని వినియోగదారులు పతంజలి ఉత్పత్తులను ఎంతగానో ఆదరిస్తున్నారు.

అమెరికా, బ్రిటన్‌లో కూడా..

ప్రపంచంలోని అనేక దేశాలలో కోట్లాది మంది పతంజలి ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారు. ఈ ఉత్పత్తులు ఆధునిక, సేంద్రీయ, సాంప్రదాయ ప్రత్యామ్నాయాలకు పర్యాయపదంగా మారాయి. పతంజలి ఆరోగ్యం, విద్య, ఆధ్యాత్మికత, మానవ సంక్షేమానికి సంబంధించిన ఉత్పత్తులను తయారు చేయడంపై దృష్టి పెడుతోంది. పతంజలి సేంద్రీయ ద్రావణాల ప్రయోజనాల గురించి సమాచారాన్ని అందిస్తుంది. పతంజలి అంతర్జాతీయంగా తనను తాను విస్తరించుకుంది. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలలో కూడా తన ఉనికిని పెంచుకోవాలని యోచిస్తోంది. ఇది కాకుండా, దాని ఉత్పత్తులు పతంజలి ఆన్‌లైన్ స్టోర్ నుండి వినియోగదారులకు సులభంగా లభిస్తాయి. పతంజలి ఆయుర్వేద తన ఉత్పత్తుల ద్వారా ఆరోగ్యం, వెల్నెస్‌ను ప్రోత్సహించడానికి చురుకుగా పనిచేస్తోంది. ఇందులో ఆహార పదార్థాలు, మందులు, శరీరసంరక్షణ ఉత్పత్తులు, మూలికావస్తువులు, పుస్తకాలు ఉన్నాయి. మార్కెట్లో లభించే ఇతర రసాయనాలతో కూడిన ఉత్పత్తుల కంటే తమ ఉత్పత్తులన్నీ సహజమైనవి, సేంద్రీయమైనవి, సురక్షితమైనవని కంపెనీ పేర్కొంది.




పతంజలి ఉత్పత్తుల ధర, సులభంగా లభ్యత కారణంగా వినియోగదారులు వాటి వైపు ఆకర్షితులవుతున్నారు. పతంజలి ఇటీవల డిజిటల్ మార్కెటింగ్, సోషల్ మీడియా, ఇకామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రపంచంలోని అనేక దేశాలకు తన పరిధిని విస్తరించింది. పతంజలి బలమైన పంపిణీ నెట్‌వర్క్‌ను నిర్మించుకుంది. వ్యాపార భాగస్వామ్యాల ద్వారా కంపెనీ పెద్ద సంఖ్యలో ఖాతాదారులను అభివృద్ధి చేసుకుంది. ఆయుర్వేదం పట్ల ప్రజల్లో కొత్త విశ్వాసం ఏర్పడింది. దీని కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో పతంజలి ఉత్పత్తుల వినియోగం క్రమంగా పెరుగుతోంది. పతంజలి ఇటీవల మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఫుడ్ అండ్ హెర్బల్ పార్క్‌ను ప్రారంభించింది. రైతుల ఆదాయాన్ని పెంచడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. ఈ ప్రాజెక్టులో కంపెనీ మొదట రూ.700 కోట్లు పెట్టుబడి పెట్టింది. భవిష్యత్తులో రూ.1,500 కోట్ల పెట్టుబడి పెట్టాలని టార్గెట్‌గా పెట్టుకుంది. పతంజలి రైతుల నుండి నేరుగా కొనుగోలు చేయడానికి వీలుగా ఈ పార్కును నిర్మించారు. తద్వారా రైతులకు మెరుగైన మార్కెట్ లభిస్తుంది.

# ఒప్పందంపై తొందరపాటు లేదు.. పియూష్ గోయల్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితులు నెలకొన్నప్పటికీ 2024-25 ఆర్థిక సంవత్సరంలో వస్తు, సేవల ఎగుమతులు 820 బిలియన్ డాలర్లకు చేరినట్లు వాణిజ్య శాఖ వెల్లడించింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 6శాతం పెరిగినట్లు తెలిపింది. 2023-24లో ఎగుమతులు 778 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. వాణిజ్య శాఖ గణాంకాల ప్రకారం, 2024-25 ఏప్రిల్-ఫిబ్రవరి మధ్య కాలంలో ఉత్పత్తుల ఎగుమతులు 395.38 బిలియన్ డాలర్ల నుంచి 395.63 బిలియన్ డాలర్లకు చేరాయి. అలాగే సర్వీసుల ఎగుమతులు 311.05 బిలియన్ డాలర్ల నుంచి 354.90 బిలియన్ డాలర్లకు పెరిగాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను ఎగుమతులు, దిగుమతుల పూర్తి వివరాలను వాణిజ్య శాఖ ఏప్రిల్ 15న విడుదల చేయనుంది.అమెరికా టారాఫ్‌ల విధింపు నేపథ్యంలో ఎగుమతి



ప్రోత్సాహక మండళ్లు, పరిశ్రమ వర్గాలతో వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ సమావేశమయ్యారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం నెలకొన్న సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అందుబాటులో ఉన్న అవకాశాలను వివరించారు. అంతర్జాతీయంగా వ్యాపార పరిస్థితుల్లో ఇటీవల తలెత్తిన సవాళ్లను అధిగమించడంలో ఎగుమతి సంస్థలకు తోడ్పాటు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి భరోసా ఇచ్చినట్లు వాణిజ్య శాఖ తెలిపింది. ఎర్రసముద్రం సంక్షోభం, ఇజ్రాయెల్-హమాస్ ఉద్రిక్తతలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, కొన్ని సంపన్న ఎకానమీల్లో వృద్ధి నమ్మెదించడం తదితర సవాళ్ల నెలకొన్నప్పటికీ ఎగుమతులు వృద్ధి చెందడం సానుకూలాంశమని ఎగుమతి దారులు, పరిశ్రమను మంత్రి అభినందించారు. వివిధ రంగాలకు ప్రాతినిధ్యం వహించే ఎగుమతి ప్రోత్సాహక మండళ్ల ఈ సమావేశంలో తమ అభిప్రాయాలు, అంచనాలను తెలిపాయి. కష్టకాలంలో ఎగుమతి సంస్థలను ఆదుకునేందుకు ప్రభుత్వం క్రియాశీలక చర్యలు తీసుకోవాలని కోరాయి. అమెరికాతో ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం విషయంలో సమతుల్యత సాధించడంపై ప్రభుత్వం కసరత్తు చేస్తోందని మంత్రి చెప్పారు. దేశానికి ప్రయోజనం కలిగే విధంగా సరైన ఫలితాలను రాబట్టేందుకు ప్రభుత్వం వేగంగా పనిచేస్తోందని, అనవసర తొందరపాటు చర్యలు తీసుకోవడం లేదని మంత్రి పేర్కొన్నారు.

# వాణిజ్యం

## హాస్పిటాలిటీ రంగంలో భారీగా పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** భారతదేశంలో భారీగా పెట్టుబడులు రానున్నాయి. 2028 నాటికి హాస్పిటాలిటీ రంగంలో 1బిలియన్ డాలర్ల పెట్టుబడులు అవచ్చే అవకాశాలు ఉన్నాయి. గత సంవత్సరం దశ్రశంలో 340 మిలియన్ల విలువైన హోటల్ లావాదేవీలు జరిగాయి. ఇందులో భాగంగా మరో మూడేళ్లలో భారీగా పెట్టుబడులు రానుండటంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సైతం లభించనున్నాయి. ఫ్రెంచ్ హాస్పిటాలిటీ దిగ్గజం అకార్ హోటల్స్ 2030 నాటికి భారతదేశంలో 300 హోటళ్లను ప్రారంభించాలని యోచిస్తోంది. అకార్ రెండు దశాబ్దాలకు పైగా భారతీయ విమానయాన సంస్థ ఇండిగో మాతృ సంస్థ అయిన ఇంటర్‌గ్లోబ్‌తో భాగస్వామ్యాన్ని కలిగి ఉంది. అలాగే దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న మధ్య మార్కెట్ విభాగాన్ని సద్వినియోగం చేసుకోవడానికి రెండు



కంపెనీలు ఏర్పాటుచేసిన ఉమ్మడి సంస్థ ద్వారా పోర్ట్‌ఫోలియో నిర్వహించబడుతుంది. అకార్ అనేది ఒక ఫ్రెంచ్ బహుళజాతి హాస్పిటాలిటీ కంపెనీ. ఇది హోటళ్ళు, రిసార్ట్‌లు, వెకేషన్ ప్రాపర్టీలను నిర్వహిస్తుంది. అలాగే ఫ్రాంచైజ్ చేస్తుంది. ఇది యూరప్‌లో అతిపెద్ద హాస్పిటాలిటీ కంపెనీ. ప్రపంచవ్యాప్తంగా ఆరవ అతిపెద్ద హాస్పిటాలిటీ కంపెనీ. ప్రస్తుతం, అకార్‌కు భారతదేశంలో 71 హోటళ్లు ఉన్నాయి. మరో 40 హోటళ్లు నిర్మాణంలో ఉన్నాయి. రెండు ప్రధాన కంపెనీలు దేశంలోని తమ ప్రస్తుత యాజమాన్యంలోని ఆస్తులు, అభివృద్ధి, నిర్వహణ వ్యాపారాలను ఒకచోట చేర్చి స్వయం ప్రతిపత్తి కలిగిన, సమగ్ర వేదికను సృష్టిస్తాయని, ఇది దేశంలోనే అతిపెద్ద వాటిలో ఒకటిగా ఉంటుందని ఉన్నత అధికారులు మీడియా సమావేశంలో తెలిపారు. అయితే భారతదేశంలో కొత్తగా 300హోటళ్లు ఏర్పాటు కావడంతో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps